అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సోమవారం 16-10-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 286 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

వచ్చే ఎన్నికల తర్వాత మోడీ ఔట్

- ఇండియా కూటమి ఎన్నికల కూటమి కాదు : స్టాలిన్



చెన్నై : 2024 ఎన్నికల తరువాత కేంద్రంలో నరేంద్ర మోడీ ఉండదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆదివారం తెలిపారు. చెన్నైలోని నందనం వైఎంసిఎ మైదానంలో డిఎంకె ఆధ్వర్యంలో జరిగిన మహిళా హక్కుల సదస్సులో స్టాలిన్ ప్రసంగించారు. 2024 ఎన్నికల తరువాత కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉండదని అన్నారు. ఇండియా కూటమి అనేది కేవలం ఎన్నికల కూటమి కాదని, విధానపరమైన కూటమి అని ...13లో

నువ్వా..నేనా..!

గెలుపే లక్ష్యంగా అధికార, ప్రతిపక్షాల దూకుడు



- 69మందికి బీఆర్ఎస్ బీఫామ్‌లు- 55మందితో కాంగ్రెస్ తొలి జాబితా
- 45 రోజుల ముందే గులాబీ పార్టీ ఎన్నికల ప్రణాళిక
- బస్సు యాత్రకు 'హస్తం' సిద్ధం.. ప్రారంభించనున్న రాహుల్

రాజకీయం వేడెక్కుతోంది. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ వ్యూహ, ప్రతి వ్యూహాలతో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. పదేండ్ల ప్రస్థానంలో తమ ప్రభుత్వం అనేక విజయాలను సాధించిందనీ, బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టటం ఖాయమంటూ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు. ప్రతిగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పందిస్తూ... కాంగ్రెస్ హామీలనే కేసీఆర్ కాపీ కొట్టారంటూ ఎద్దేవా చేశారు.

సెప్టెంబరు 21న మొత్తం 115 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించిన బీఆర్ఎస్, తాజాగా ఆదివారం 69 మందికి బీ-ఫామ్‌లను అందజేసింది. ఎన్నికల ఖర్చు కోసం ఒక్కో అభ్యర్థికి పార్టీ నుంచి రూ.40 లక్షల ఆర్థిక సాయం చేస్తూ సీఎం కేసీఆర్ చెక్కులను పంపిణీ చేశారు. నామినేషన్ల ప్రక్రియ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికల ప్రణాళికను జనంలోకి విస్తృతంగా తీసుకుపోవాలని అభ్యర్థులను, పార్టీ నేతలను ఆదేశించారు.

మరోవైపు తెలంగాణ ఇచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్... పదేండ్లు అధికారానికి దూరంగా ఉండటంతో, ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే కాంక్షతో, కసితో ఉంది. ఇందుకోసం పోటీ చేయాలనుకునే వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ, ఢిల్లీ పెద్దలతో చర్చలు, పలుమార్లు వడబోతల క్రతువులను నిర్వహించి ఆదివారం 55 మందితో హస్తిన నుంచి తొలి జాబితా ప్రకటించింది. ఇక సీఎం కేసీఆర్ తన ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నుంచి ప్రారంభించగా... కాంగ్రెస్ బస్సు యాత్రకు రంగం సిద్ధం చేసింది

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- మహిళలు, రైతులు, పింఛన్‌దారులే లక్ష్యం
- అసైన్డ్ భూములకు హక్కులు
- దశలవారీగా ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు
- పేదలందరికీ రూ.5 లక్షల జీవిత బీమా
- ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షలకు పెంపు
- అర్హులైన పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్
- రైతు బంధు సాయాన్ని దశలవారీగా రూ.16 వేలకు పెంపు
- అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3 వేల భృతి : మ్యానిఫెస్టోను విడుదల చేసిన సీఎం కేసీఆర్ 3లో..
- కొత్త హామీలన్నింటినీ ఆర్నెల్లలో అమలు చేస్తామని వెల్లడి

ఆగం కావద్దు.. ఆలోచించి ఓటేయండీ

- ఓటు తలరాత మార్చే ఆయుధం
- గొప్ప ఎజెండాతో ముందుకు పోతున్నం.. బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి: హుస్నాబాద్ సభలో సీఎం కేసీఆర్ 3లో..



కేసీఆర్ పాలనకు డేట్ ఎక్స్‌పైరీ

- మ్యానిఫెస్టో ఓ చిత్తు కాగితం
- ఓటమిని అంగీకరించారు...
- కాంగ్రెస్ గ్యారెంటీలను కాపీ కొట్టిన బీఆర్ఎస్
- బీఆర్ఎస్‌కు ఆలోచన, ఆచరణ లేదు
- సంక్షేమం అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు
- కేసీఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా...
- చుక్క మందు పోయకుండా, డబ్బులు పంచకుండా ఓట్లు అడగాలి
- రేపు అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేద్దాం...రా : సీఎం కేసీఆర్‌కు రేవంత్ సవాల్

వివరాలు 3లో..

55 మందితో కాంగ్రెస్ తొలి జాబితా

- వెల్లడించిన కేసీ వెణుగోపాల్
- త్వరలో రెండో జాబితా

వివరాలు 3లో..

దళిత ఉద్యమాన్ని విస్తృతం చేయాలి

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో దళితులకు భూపంపిణీ లేదు

- కౌలురైతుల ప్రస్తావనా లేదు...
- బీజేపీ మనువాదంతో ప్రమాదం
- డిసెంబర్ 4న చలో ఢిల్లీ జయప్రదం చేయండి : దళిత సమ్మిట్ రాష్ట్ర సదస్సులో వక్తలు



మాట్లాడుతున్న బి. వెంకట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దళిత ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తృతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, సామాజిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన దళిత సమ్మిట్ రాష్ట్ర సదస్సులో వక్తలు అన్నారు. దీనికోసం అఖిలభారత స్థాయిలో పనిచేస్తున్న సంఘాలన్నింటినీ కలుపుకొని డిసెంబర్ 4న 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీల మ్యానిఫెస్టోల్లో దళిత అజెండాను చేర్చేలా ఒత్తిడి తేవాలని అన్నారు. ఆదివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, సామాజిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దళిత సమ్మిట్ రాష్ట్ర సదస్సు జరిగింది. దళిత్ స్టడీస్ వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి బీ వెంకట్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ నాగయ్య, ఆర్ వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బీ ప్రసాద్, కార్యదర్శులు కొండమడుగు నర్సింహా, నారి ఐలయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టీ స్కైలాబ్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎమ్‌యూ) రాష్ట్ర కార్యదర్శి బాలమల్లేష్, రాష్ట్ర నాయకులు సృజన్‌కుమార్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, ...13లో

భూతలదాడులకు నెతన్యాహు సన్నాహాలు

ఇజ్రాయిల్‌కు నేడు బ్లింకెన్

- కైరోలో అరబ్ నేతలతో చర్చలు



మొరాకోలో...

టెల్ అవీవ్: ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు శనివారం గాజా సరిహద్దును సందర్శించి భూతల దాడులకు జరుగుతున్న సన్నాహాలను పరిశీలించారు. గాజా దక్షిణ భాగాన్ని ఆక్రమించుకునేందుకు ఇజ్రాయెల్ సాగిస్తున్న వైమానిక దాడులు పదవ రోజుకు చేరుకున్నాయి. ఇజ్రాయిల్ దాడుల్లో శనివారం ...2లో

మూడు విడతలుగా బస్సు యాత్ర

- 18,19,20 తేదీల్లో పాల్గొననున్న రాహుల్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో మూడు విడత లుగా విజయభేరి బస్సుయాత్ర ఉంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటి విడుతల్లో మూడు రోజులు బస్సు యాత్ర, దసరా తర్వాత రెండవ దశ బస్సు యాత్ర, నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత మూడవ దశ బస్సు యాత్ర ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నెల 18, 19, 20 తేదీల్లో జరిగే తొలి విడత బస్సు యాత్రలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొంటారు. 18న రామప్ప దేవాలయంలో శివుడికి పూజ చేసి బస్సు యాత్ర ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదే రోజు భూపాలపల్లిలో మహిళలతో సమావేశం,19న రామగుండంలో సింగరేణి కార్మికులతో సమావేశం, పెద్దపల్లిలో ...13లో

నిజామాబాద్ రూరల్ బరిలో మండవ..?

- మండవను కలిసిన రేవంత్‌రెడ్డి
- ఆయన బాటలో ఏనుగు రవీందర్ రెడ్డి



- వరంగల్‌లో రేవూరి ప్రకాశ్‌రెడ్డితో చర్చలు

వివరాలు 2లో


యూఎస్‌లో 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ'

- భారతదేశం వెలుపల అంబేద్కర్ ఎత్తైన విగ్రహం

వివరాలు 2లో

ఢిల్లీలో భూప్రకంపనలు

- రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రత నమోదు



వివరాలు 13లో..

ఖమ్మంలో కారు డ్యామేజ్..!

పొంగులేటి, తుమ్మల ఆకస్మిక ఆపరేషన్

- ఒక్కొక్కరిగా బీఆర్ఎస్‌ను వీడుతున్న నేతలు
- మాజీ ఎమ్మెల్సీ బాలసానితో సహా నలుగురు కార్పొరేటర్లు, ముఖ్య నాయకుల బైబై
- పార్టీ వీడొద్దని ఆఫర్లు ప్రకటించిన కేటీఆర్, పల్లా.. అయినా వినని నేతలు
- రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక..
- మరికొందరు వీడకుండా మంత్రి పువ్వాడ ఆకస్మిక సమావేశం



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/నకిరేకల్

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీఫామ్‌లు ఇచ్చేందుకు అభ్యర్థులతో సమావేశమైన రోజే ఖమ్మంలో 'కారు'కు భారీ డ్యామేజ్ జరిగింది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఆదివారం పొలిటికల్ స్టింగ్ ఆపరేషన్ కొనసాగింది. బీఆర్ఎస్ నేతలు వన్ బై వన్ అన్నట్టుగా కాంగ్రెస్ గూటికి చేరారు. బీఫామ్ తీసుకునేందుకు హైదరాబాద్ వెళ్లిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు ఈ విషయం తెలిసి ఆగమేఘాల మీద బయలుదేరి ఖమ్మం విచ్చేశారు. మరికొందరు ...13లో

ఆటమొదలైందన్న పొంగులేటి, తుమ్మల... అప్రమత్తమైన మంత్రి!

వివరాలు 13లో

ఆ ఐదుగురికి ప్రగతి భవన్‌లో.. మిగతా వారికి తెలంగాణ భవన్‌లో...

మొత్తం 69 మందికి బి-ఫామ్‌లు అందజేసిన కేసీఆర్

- మిగతా వారికి నేడు ఇస్తామన్న సీఎం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికలు తరుముకొస్తున్న వేళ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆదివారం మొత్తం 69 మంది అభ్యర్థులకు బీ-ఫామ్‌లను అందజేశారు. వీరిలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డికి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో వాటిని అందజేశారు. హుస్నాబాద్‌లో బహిరంగ సభ సందర్భంగా అక్కడి అభ్యర్థి సతీశ్ కుమార్‌కు బీ-ఫామ్‌ను అందించారు. వీరుగాక మిగిలిన వారికి సోమవారం వాటిని అందజేస్తామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చేతుల మీదుగా సీఎం కేసీఆర్ బీ-ఫామ్‌ను అందుకున్నారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీ-ఫామ్‌ను సీఎం కేసీఆర్... ఎమ్మెల్సీ కవితకు అందజేశారు. మరోవైపు నామినేషన్‌ను నింపేటప్పుడు, సమర్పించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎం... అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ నాయకులపై గతంలో అనేక కేసులు నమోదైన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. వాటితో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విషయంలో ఇదే జరిగిందని గుర్తు చేశారు. అందువల్ల నామినేషన్ ప్రక్రియలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలనీ, ఏమైనా అనుమానాలు, సందేహాలు ఉంటే న్యాయ బృందాన్ని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల సమయంలో నేతల మధ్య కోపతాపాలు సహజమనీ, అందువల్ల ఓపిక, సహనంతో వ్యవహరించాలంటూ అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు, ప్రచార ఖర్చుకు సంబంధించి లెక్కలు పక్కాగా ఉండాలంటూ ఆయన ఆదేశించారు.

బి-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు...

1. కోనేరు కోనప్ప (సిర్పూర్)
2. దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి)
3. దివాకర్‌రావు (మంచిర్యాల)
4. కోవా లక్ష్మీ (ఆసిఫాబాద్)
5. భూక్య జాన్సన్ నాయక్ (ఖానాపూర్)
6. జోగు రామన్న (ఆదిలాబాద్)
7. అనిల్ జాదవ్ (బోథ్)
8. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్)
9. విఠల్ రెడ్డి (ముథోల్)
10. కె చంద్రశేఖర్‌రావు (గజ్వేల్)
11. మహ్మద్ షకీల్ (బోధన్)
12. హనుమంత్ షిండే (జుక్కల్)
13. పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ)
14. జే సురేందర్ (యల్లారెడ్డి)
15. బి గణేష్ గుప్తా (నిజామాబాద్ అర్బన్)
16. బాజిరెడ్డి గోవర్ధన్ (నిజామాబాద్ రూరల్)
17. వి ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ)
18. పట్నం నరేందర్ రెడ్డి (కొడంగల్)
19. ఎస్ రాజేందర్ రెడ్డి (నారాయణపేట్)
20. డాక్టర్ సి లక్ష్మారెడ్డి (జడ్చర్ల)
21. ఎ వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర)
22. వి శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్ నగర్)
23. సీహెచ్ రాంమోహన్ రెడ్డి (మక్తల్)
24. ఎస్ నిరంజన్ రెడ్డి (వనపర్తి)
25. బి కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల్)
26. మర్రి జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్)
27. గువ్వల బాలరాజు (అచ్చంపేట)
28. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి)
29. అంజయ్య యాదవ్ (షాద్ నగర్)
30. బి హర్షవర్ధన్ రెడ్డి (కల్లాపూర్)
31. పద్మాదేవేందర్ రెడ్డి (మెదక్)
32. ఎం భూపాల్ రెడ్డి (నారాయణఖేడ్)
33. చంటి క్రాంతి కిరణ్ (ఆంధోల్)
34. జి మహిపాల్ రెడ్డి (పటాన్ చెరువు)
35. కె ప్రభాకర్ రెడ్డి (దుబ్బాక)
36. రేగా కాంతారావు (పినపాక)
37. హరిప్రియ నాయక్ (ఇల్లందు)
38. పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం)
39. కె ఉపేందర్‌రెడ్డి (పాలేరు)
40. ఎల్ కమల్‌రాజ్ (మధిర)
41. బానోత్ మదన్ లాల్ (వైరా)
42. వనమా వెంకటేశ్వరరావు (కొత్తగూడెం)
43. సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి)
44. నాగేశ్వరరావు (అశ్వారావుపేట)
45. తెల్లం వెంకట్రావు (భద్రాచలం)
46. పైళ్ల శేఖర్ రెడ్డి (భువనగిరి)
47. కే తారక రామారావు (సిరిసిల్ల)
48. పల్లా రాజేశ్వర్ రెడ్డి (జనగాం)
49. టి హరీష్ రావు (సిద్ధిపేట)
50. ఏజీవన్ రెడ్డి (ఆర్మూర్)
51. బాల్క సుమన్ (చెన్నూరు)
52. సతీష్ కుమార్ (హుస్నాబాద్)
53. గుంటకండ్ల జగదీశ్ రెడ్డి (సూర్యాపేట)
54. రమావత్ రవీందర్ నాయక్ (దేవరకొండ)
55. బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ)
56. కంచర్ల భూపాల్ రెడ్డి (నల్లగొండ)
57. నోముల భగత్ (నాగార్జున సాగర్)
58. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుగోడు)
59. దాసరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి)
60. రసమయి బాలకిషన్ (మానకొండూరు)
61. దాస్యం వినయభాస్కర్ (వరంగల్ పశ్చిమ)
62. నన్నపనేని నరేందర్ (వరంగల్ తూర్పు)
63. పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట)
64. బడే నాగజ్యోతి (ములుగు)
65. అరికె పూడి గాంధీ (శేరిలింగంపల్లి)
66. పైలట్ రోహిత్ రెడ్డి (తాండూరు)
67. పాడి కౌశిక్ రెడ్డి (హుజూరాబాద్)
68. చిరుమర్తి లింగయ్య (నకిరేకల్)
69. గ్యాదరి కిశోర్ కుమార్ (తుంగతుర్తి)

సంక్షోభం దిశగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ..!

ఇజ్రాయిల్ : పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం విస్తరించటం జరిగితే చమురు ధరలు పెరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకుంటుందని బ్లూంబర్గ్ అంచనా వేస్తోంది. జరుగుతున్న యుద్ధానికి మూడు సాధ్యతలు ఉన్నాయని, వాటి ప్రభావం ప్రపంచ ఆర్థిక వృద్ధి మీద, ద్రవ్యోల్బణం మీద వుంటుందని బ్లూంబర్గ్ ఆర్థిక వేత్తలు విశ్లేషిస్తున్నారు. ఆ సాధ్యతలు ఇలా వున్నాయి: మొదటిది, యుద్ధం ఇజ్రాయిల్ పాలస్తీనాలవరకే పరిమితం కావటం, రెండవది, యుద్ధం లెబనాన్, సిరియాలకు విస్తరించటం, మూడవది, ఇజ్రాయిల్ ఇరాన్ తో ప్రత్యక్షంగా తలపడటం. ఈ మూడు సాధ్యతలు కూడా చమురు ధరలను, ద్రవ్యోల్బణాన్ని పెంచటమే కాకుండా ప్రపంచ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తాయి. ఇజ్రాయిల్, ఇరాన్ ల మధ్య యుద్ధం అంటూ జరిగితే అది అన్నింటికంటే వినాశకారిగా ఉంటుంది. యుద్ధం విస్తృతి పెరిగితే దాని ప్రభావం ప్రాంతీయంగా కాకుండా యావత్ ప్రపంచపైన పడుతుంది. మధ్య ప్రాచ్యం చమురు సరఫరాకు ప్రధాన కేంద్రంగానే కాకుండా అది ప్రముఖ నౌకాయాన మార్గంగా కూడా ఉంది. అక్కడ గనుక యుద్ధం జరిగితే అది ప్రపంచాన్నే కుదుపుతుందని బ్లూబ్ బర్గ్ పేర్కొంది. అదే జరిగితే చమురు ధర బ్యారల్ 150 డాలర్లదాకా పెరుగుతుంది. అంతర్జాతీయ ద్రవ్య సంస్థ అంచనా ప్రకారం 2024లో 5.8శాతంగా ఉంటుందనుకున్న ద్రవ్యోల్బణం 6.7శాతానికి పెరుగుతుంది. 1.7శాతం పెరగవలసిన ప్రపంచ ఆర్థికాభివృద్ధి 1శాతం కుంగిపోతుంది. ఇది ఒక ట్రిల్లియన్ డాలర్లకు సమానం(80 లక్షల కోట్ల రూపాయలకు మించి). 1982 తరువాత ఆర్థిక పరిస్థితి ఇంత ప్రతికూలంగా మరెన్నడూ లేదు. ఒకవేళ ఇరాన్ గనుక హెర్మూజ్ జలసంధిని మూసివేస్తే సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చమురు ఉత్పత్తిని పెంచినా ఉపయోగం ఉండదు. ఈ జలసంధి గుండా ప్రపంచ చమురులో 5వ వంతు రవాణా అవుతోంది. ఇది ఫైనాన్షియల్ మార్కెట్ ను కూడా అతలాకుతలం చేస్తుంది.ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధ ప్రభావం చాలా వేగంగా పడుతుంది. ఇప్పటికే ఉక్రెయిన్ లో యుద్ధం కారణంగా పశ్చిమ దేశాలు రష్యాపైన విధించిన ఆంక్షల ప్రభావంతో ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలో పెనుమార్పులు సంభవించాయి. ఇంధన ఉత్పత్తి జరుగుతున్న ప్రాంతంలో మరో యుద్ధమే గనుక జరిగితే అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెడుతుందని బ్లూమ్ బర్గ్ అంచనావేస్తోంది. గాజాను నియంత్రించే పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమస్, ఇజ్రాయిలీ రక్షణ దళాల మధ్య చేలరేగిన ఘర్షణ పర్యవసానంగా ప్రపంచ చమురు ధరలు పెరిగాయి. ఒక వారం ముందు బ్యారెల్ కు 84డాలర్లువున్న బ్రెంట్ క్రూడ్ ధర శుక్రవారంనాడు 90.8డాలర్లకు పెరిగింది.

'భూకంపం పుట్టిస్తాం'

- ఇజ్రాయిల్ కు ఇరాన్ హెచ్చరిక

గాజాపైన విమాన దాడులను ఆపాలని ఇజ్రాయిల్ ను ఇరాన్ విదేశాంగ మంత్రి హుసైన్ అమీర్-అబ్దొల్లాహియాన్ కోరాడు. ఒకవేళ ఇజ్రాయిల్ గనుక గాజాలోకి సైనిక దళాలను పంపితే యుద్ధం విస్తరిస్తుంది. లెబనీస్ మిలిటెంట్ సంస్థ హెజ్ బొల్లా యద్ధంలోకి ప్రవేశిస్తుంది. అది ఇజ్రాయిల్ కి పెను భూకంపమే అవుతుందని ఆయన అన్నాడు. ఇజ్రాయిల్ తన సైనిక దళాలను గాజాలోకి ప్రవేశాలని ఆదేశిస్తే ఇరాన్ అనివార్యంగా స్పందిస్తుంది. ఇంకా యుద్ధం విస్తరించకుండా ఉండటానికి రాజకీయంగా అవకాశం ఉంది. కేవలం గంటల సమయమే అందుబాటులో ఉంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అమీర్-అబ్దొల్లాహియాన్ ఇరాక్, సిరియా, లెబనాన్ దేశాలను గత వారంలో సందర్శించాడు. ఆయన లెబనాన్ లో హెజ్ బొల్లా నాయకుడు సయ్యద్ హస్సన్ నస్రల్లాతో పాటు ఇతర లెబనీస్ అధికారులను కలిసి యుద్ధం సందర్భంగా తీసుకోవలసిన నిర్ణయాలను గురించి చర్చించాడు. ఇజ్రాయిల్ గాజా ప్రజల మీద యుద్ధ నేరాలకు పాల్పడుతోందని, అవి ఆపకపోతే ఏదైనా జరగవచ్చని లెబనీస్ విదేశాంగ మంత్రి అబ్దల్లా బౌ హబీబ్ తో ఇరాన్ విదేశాంగ మంత్రి అమీర్-అబ్దొల్లాహియాన్ సమవేశమైనప్పుడు చెప్పాడు. తాము యుద్ధాన్ని కోరటంలేదని, ఘర్షణ మరింతగా పెరిగితే ఈ ప్రాంతంలో శాంతి, భద్రతలు ప్రమాదంలో పడతాయని అబ్దల్లా బౌ హబీబ్ అన్నాడు. తాము తమ పాలస్తీనా సోదరులకు సంఘీభావం తెలుపుతున్నామని, గాజాను దిగ్బంధం చెర నుంచి విముక్తిచేసి సహాయాన్ని అందించటానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నామని ఆయన అన్నాడు. లెబనాన్ సరిహద్దుల్లో హెజ్ బొల్లా యోధులు సర్వసన్నద్ధంగా ఉన్నారు. అప్పుడప్పుడు ఇజ్రాయిల్ సైన్యంపైన కాల్పులు జరుపుతున్నారు. ఇరాన్ మద్దతుగల హెజ్ బొల్లాకు ఇజ్రాయిల్ తో తలపడే శక్తియుక్తులు ఉన్నాయి. ఈ సంస్థ వద్ద 1.5లక్షల క్షిపణులు ఉన్నాయి. అవి ఇజ్రాయిల్ లో ఏ ప్రాంతాన్నైనా చేరుకోగలవు. అంతేకాకుండా హెజ్ బొల్లా దగ్గర అనేక రకాల డ్రోన్లు ఉన్నాయి. దాదాపు లక్షమంది సుశిక్షుతులైన సైనికులున్నారు.

కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు : జాజుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ లాగే కాంగ్రెస్ పార్టీ కూడా బీసీలకు టికెట్లు ఇవ్వకుండా మోసం చేసిందనీ, ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ నేతలు ఉదరగొట్టి, తీరా టికెట్లు కేటాయించే సమయంలో దగా చేసిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అఖిల భారత స్థాయిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో ప్రతి పార్లమెంట్ పరిధిలో బీసీలకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామని తీర్మానం చేశారనీ, దాన్ని కూడా అమలు చేయకపోతే ఆ పార్టీని బీసీలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. 55 మంది అభ్యర్థుల్లో ఐదు శాతం ఉన్న రెడ్లకు 17 టికెట్లు, ఆర శాతం ఉన్న వెలుమలకు ఏడు సీట్లు, మొత్తం అగ్రకులాలకు 26 సీట్లు కేటాయించి, బీసీలకు మాత్రం 12 సీట్లు కేటాయించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

నిజామాబాద్ రూరల్ బరిలో మండవ..?

- మండవను కలిసిన రేవంత్‌రెడ్డి
- ఆయన బాటలో ఏనుగు రవీందర్ రెడ్డి
- వరంగల్‌లో రేవూరి ప్రకాశ్‌రెడ్డితో చర్చలు



నవతెలంగాణ-నిజామాబాద్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ నుంచి బరిలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు నిలబడనున్నట్లు సంకేతాలు కనబడుతున్నాయి. ఆదివారం పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డితో మండవ చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ఇదే నిజమైతే రూరల్‌లో రాబోయే ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఇందులో భాగంగానే వారం రోజుల క్రితం మాజీ మంత్రి మండవ నియోజకవర్గంలోని పాత నాయకత్వంతో చర్చించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. అలాగే, దర్పల్లి మండలంలోని ముగ్గురు నాయకులతో పాటు నాటి టీడీపీ నాయకులూ ఆయనతో వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ మంత్రి తుమ్మల పట్టుబట్టి మండవను కాంగ్రెస్ వైపు లాగినట్టు తెలిసింది. ఇప్పటికే రూరల్‌లో టికెట్టు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్సీ డా॥ భూపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి ఉన్నారు. అలాగే, ఎల్లారెడ్డికి చెందిన ఏనుగు రవీందర్ రెడ్డి సైతం వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్టు తెలుస్తుంది. కాగా, రేవంత్ రెడ్డితో కలిసిన మండవ ఫోటో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో బీజేపీ నాయకులు రేవూరి ప్రకాశ్‌రెడ్డితోనూ చర్చలు జరుపునట్టు తెలుస్తుంది.



విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలెన్నో

- నల్సార్‌లా విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ కృష్ణదేవరావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలెన్నో ఉన్నాయనీ, వాటిని నెమరువేసుకునేందుకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అవకాశం కల్పించిందని నల్సార్ లా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కృష్ణదేవరావు అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. 48 ఏండ్ల తర్వాత వారంతా ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాము ఉన్నతంగా ఎదగడానికి కారకులైన ఆనాటి ప్రధానోపాధ్యాయులు వరదారెడ్డి, ఉపాధ్యాయులు రాధాకిషన్, శాస్త్రి, కుమారస్వామి, సింగారెడ్డి, తదితర గురువులను పూలదండలు, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసి నేటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తీర్మానం చేశారు. పూర్వ విద్యార్థులంతా తమ వయస్సుని సైతం లెక్కచేయకుండా వినోద కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కృష్ణదేవరావుతో పాటు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ప్రముఖ వ్యాపారవేత్త సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

శివపురిలో కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు

- జ్యోతిరాదిత్యపై పోటీకి పిచోర్ ఎమ్మెల్యే ఎంపిక
- మధ్యప్రదేశ్‌లో వేడెక్కిన రాజకీయం

శివపురి : మధ్యప్రదేశ్‌లో ఎన్నికల వేడి రాజుకుంటోంది. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే 144 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఆదివారం ప్రకటించింది. శివపురి జిల్లాలోని మొత్తం ఐదు స్థానాలకూ ఆ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. శివపురి స్థానంలో పోటీ చేసేందుకు పిచోర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేపీ సింగ్‌కు టిక్కెట్ కేటాయించి అందరినీ ఆశ్చర్యపరచింది. శివపురి నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు రాష్ట్ర క్రీడా మంత్రి యశోధర రాజె సింధియా నిరాకరించారు. ఆరోగ్య కారణాలతో ఎన్నికలకు దూరంగా ఉంటున్నానని ఆమె ప్రకటించారు. దీంతో ఈ స్థానం నుండి బీజేపీ అభ్యర్థిగా జ్యోతిరాదిత్య సింధియా పోటీ చేస్తారని వార్తలు వస్తున్నాయి. దీంతో ఆయనకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా సీనియర్ నేత కేపీ సింగ్‌ను బరిలో దింపుతోంది.

కాంగ్రెస్‌కు చెందిన ఇతర నేతలతో పోలిస్తే జ్యోతిరాదిత్యకు సింగ్ గట్టి పోటీ ఇస్తారని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఆయన ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న పిచోర్ స్థానానికి శివపురి పొరుగు ప్రాంతం. సింగ్ మద్దతుదారుల్లో చాలా మంది శివపురి ప్రాంతంలోనూ నివసిస్తున్నారు. పిచోర్ నుండి సింగ్ వరుసగా ఆరుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. బీజేపీ కనుక జ్యోతిరాదిత్యను శివపురి నుండి పోటీకి దింపితే ఇరువురి మధ్య హోరాహోరీ పోరు సాగే అవకాశం ఉంది. కాగా సింగ్ పేరు జాబితాలో చూసి కాంగ్రెస్ టిక్కెట్ ఆశిస్తున్న ఇతర నేతలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎందుకంటే సింగ్ పేరు ఆ స్థానానికి అసలు పరిశీలనకే రాలేదు. అయితే ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ పిచోర్‌లో పరిస్థితులు ప్రస్తుతం సింగ్‌కు అంత అనుకూలంగా లేవని, అందుకే ఆయన్ని శివపురిలో పోటీ చేయిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

నిర్వీర్యం దశలో ప్రభుత్వ రంగ సంస్థలు

- రక్షణ కోసం సమరశీల పోరాటాలు చేయాలి : పాలడుగు భాస్కర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం వేగతరమైందనీ, అదే సమయంలో కార్పొరేట్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు వర్కు ఆర్డర్లు కూడా సరిగా ఇవ్వడం లేదని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లి పోస్టల్ యూనియన్ ఆఫీసులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ..ఆయా సంస్థల్లో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానాన్ని విచ్చలవిడిగా అమలు చేస్తున్నారని తెలిపారు. కనీస వేతనాల అమలు విషయంలో వ్యత్యాసాలున్నాయని చెప్పారు. రెన్యూవల్ విధానం ఆరునెలలకోసారి పెట్టి సర్వీస్ బ్రేక్ ఇవ్వడం అన్యాయమన్నారు. వేతనాల పెంపు, చట్టబద్ధ సౌకర్యాల కల్పన కోసం సమశీలంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టారు. ఈ సదస్సులో బీడీఎల్, బీఈఎల్, మిథాని, బీపీసీఎల్, ఐఓసీఎల్, సింగరేణి నాలుగు యూనిట్లు, తదితర ప్రభుత్వ రంగ సంస్థల నాయకులు టి.సత్తయ్య, శ్రావణ్, సోమన్న, రాజయ్య, గణేశ్, కిషన్, రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్

యూఎస్‌లో 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ'

న్యూఢిల్లీ : భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎత్తైన విగ్రహం యూఎస్‌లో ఆవిష్కృతమైంది. ఇక్కడ యూఎస్ రాజధానిలోని మేరీల్యాండ్ శివారులో అధికారికంగా ప్రారంభించబడింది. ఈ విగ్రహం ఎత్తు 19 అడుగులు. భారత్ వెలుపల ఇదే ఎత్తయిన విగ్రహం కావటం గమనార్హం. ఈ కార్యక్రమానికి యూఎస్‌లోని వివిధ ప్రాంతాల నుంచి 500 మందికి పైగా భారత అమెరికన్లు, ఇతర దేశాల నుంచి వచ్చిన ప్రజలు హాజరయ్యారు. జై భీమ్ నినాదాల మధ్య ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. స్టాచ్యు ఆఫ్ యూనిటీగా పిలవబడే సర్దార్ పటేల్ విగ్రహాన్ని నిర్మించి, గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ డ్యామ్‌కు మీటర్ల దిగువన నర్మదాలోని ఒక ద్వీపంలో ప్రతిష్టించిన ప్రముఖ కళాకారుడు, శిల్పి రామ్ సుతార్ ఈ విగ్రహాన్ని తయారు చేశారు. "మేము దీనిని సమానత్వం విగ్రహం అని పిలుస్తున్నాం. ఇది (అసమానత) సమస్య భారతదేశంలో మాత్రమే కాదు.. ప్రతిచోటా (ఇది) వివిధ రూపాల్లో ఉన్నది" అని ఇంటర్నేషనల్ సెంటర్(ఏఐసీ) అధ్యక్షుడు రామ్ కుమార్ చెప్పారు.

భూతలదాడులకు నెతన్యాహు సన్నాహాలు

టెల్ అవీవ్: ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు శనివారం గాజా సరిహద్దును సందర్శించి భూతల దాడులకు జరుగుతున్న సన్నాహాలను పరిశీలించారు. గాజా దక్షిణ భాగాన్ని ఆక్రమించుకునేందుకు ఇజ్రాయెల్ సాగిస్తున్న వైమానిక దాడులు పదవ రోజుకు చేరుకున్నాయి. ఇజ్రాయిల్ దాడుల్లో శనివారం ఒక్క రోజే 320 మంది పాలస్తీనియన్లు మరణించారు. దీంతో ఈ వారం రోజుల్లో ఇజ్రాయిల్ దాష్టీకానికి బలైన పాలస్తీనియన్ల సంఖ్య 2,215కి చేరింది. కాగా హమాస్ ఇజ్రాయిల్‌పై జరిపిన ప్రతిఘటన దాడుల్లో 1300 మంది చనిపోయినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ తెలిపింది. గాజాపై భూతల దాడులకు ఇజ్రాయిల్‌ను ఎగదోస్తున్న అమెరికా, ఇందుకు అడ్డుతగలొద్దని అరబ్ నేతలపై ఒత్తిడి తెస్తున్నది. అమెరికా విదేశాంగ మంత్రి అంటోని బ్లింకెన్ ఈ ఎజెండాతోనే అరబ్ దేశాల పర్యటనకు వచ్చారు. ఆదివారం ఈజిప్టు రాజధాని కైరోలో అరబ్ నేతలతో చర్చలు జరిపారు. సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుతో టెల్ అవీవ్‌లో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఇజ్రాయిల్ అనుసరించాల్సిన తదుపరి వ్యూహం గురించి నెతన్యాహుకు ఆయన డైరెక్షన్ ఇవ్వనున్నారని సమాచారం. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసితో కైరోను కలుసుకున్నారు. అంతకుముందు యునైటెడ్ ఎమిరేట్స్, బహ్రెయిన్, ఖతార్, జోర్డాన్ నేతలతో ఆయన చర్చలు జరిపారు. గాజాపై ఇజ్రాయిల్ భూతల దాడులకు మద్దతుగా నిలవాలని అరబ్ దేశాల నేతలపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. గత వారం చైనా పై కూడా ఇదే విధమైన ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నించింది. అయితే, చైనా అందుకు ససేమిరా అన్నది. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు, శాంతియుత చర్చలకే తాము కట్టుబడి ఉన్నామని అమెరికాకు అది తేల్చి చెప్పింది. గాజాపై ఇజ్రాయిల్ దాడికి మద్దతుగా అమెరికా తన భారీ యుద్ధ నౌకలను ఇప్పటికే మధ్యధరా సముద్ర తూర్పు తీరానికి పంపింది. ఇటువంటి చర్యలు పరిస్థితిని మరింత దిగజార్చుతాయని అరబ్ నేతలు హెచ్చరించినట్లు తెలిసింది. అమెరికానే ఈ కథంతా నడిపిస్తోందని ఇరాన్, సిరియా, లెబనాన్ మండిపడుతున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపకపోతే అంతకు రెట్టించిన పరిహారాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది.దాడులను ఆపి, చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని ఇరాన్ కోరింది. పాలస్తీనీయుల స్వతంత్ర దేశం ఏర్పాటు ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమని ప్రపంచ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఘర్షణలను మరింత రెచ్చగొట్టే చర్యలను ఆపాలని, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలను గౌరవించాలని బ్లింకెన్‌కు సౌదీ అరేబియా రాజు తేల్చి చెప్పారు.

సామూహిక వలసలపై బాంబు దాడి 70 మంది మృతి

ఆదివారం మధ్యాహ్నానికల్లా గాజాను ఖాళీ చేయాలని, లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఒక వైపు హుకుం జారీ చేస్తూ, మరో వైపు సామూహిక వలసలుపోతున్న గాజా వాసులపై ఇజ్రాయిల్ వైమానిక దాడులకు దిగింది.వాహనాల్లో దక్షిణ ప్రాంతానికి వెళ్తున్న వారిపై ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడిలో మహిళలు, పిల్లలతో సహా 70 మంది చనిపోయి నట్లు ఎపి వార్తా సంస్థ తెలిపింది. దక్షిణ గాజాపై వైమానిక దాడులతో, ఇళ్లు ఖాళీ చేసి ఈజిప్టుకు వలసపోతున్నవారు రఫా సరిహద్దులో విశ్రాంతి తీసుకుంటుంటే వారిపైనా దాడులు జరిగాయి.

గాజాకు సాయం అందజేసేందుకు ముందుకొచ్చిన చైనా

గాజాకు అత్యవసర సాయం అందజేస్తామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు. అత్యవసర మానవతా సాయాన్ని ఐక్యరాజ్య సమితి ద్వారా గాజాకు అందిస్తామని వాంగ్ యీ తెలిపారు. పాలస్తీనా సమస్య శాంతి, న్యాయం, అంతర్జాతీయ చట్టం, మనస్సాక్షితో ముడిపడి ఉందని ఆయన అన్నారు. సమస్య పరిష్కారానికి ఐక్యరాజ్యసమితి ముందుకు రావాలని ఆయన కోరారు. రెస్క్యూ కమిటీ అత్యవసర సంప్రదింపులలో వాంగ్ యీ చురుకుగా పాల్గొంటున్నారు. ఇదిలావుండగా ఇజ్రాయిల్, హమాస్ మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తామని రష్యా ప్రకటించింది.పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ ఊచకోత కోసే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సిస్కా అల్బనీస్ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు.

హమాస్‌ను తుడిచిపెట్టేస్తా

గాజాను నుంచి హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తానని యూదు దురహంకారి, బెంజిమిన్ నెతన్యాహు హూంకరించారు. ఆదివారం టెల్ అవీవ్‌లో మంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని ఆయన నిర్వహించారు. గాజాలో హమాస్‌ను తుడిచిపెట్టేస్తామని ఆయన అన్నారు. భద్రత విషయంలో దేశమంతా ఒక్కటిగా ఉందనే సందేశాన్ని దేశీయంగా, వెలుపలా చాటాల్సిన అవసరం ఉందని ఇజ్రాయిలీయులను కోరారు. గాజా వాసులు తమ నివాసాలను ఖాళీ చేసి వెళ్లిపోవడానికి అదనంగా ఇచ్చిన మూడు గంటల గడువు ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటతో ముగిసింది.

55 మందితో కాంగ్రెస్ తొలి జాబితా

- వెల్లడించిన కేసీ వేణుగోపాల్
- త్వరలో రెండో జాబితా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో


తెలంగాణలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ విడుదల చేశారు. మొత్తం 55 మందితో కూడిన ఈ జాబితాను ఆదివారం విడుదల చేశారు. మిగతా స్థానాలపై చర్చించి రెండు, మూడు రోజుల్లో రెండో జాబితాను విడుదల చేయనున్నారు.

త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో 230 అసెంబ్లీ స్థానాలకు గాను 144 స్థానాలకు, 90 స్థానాలున్న ఛత్తీస్‌గఢ్‌లో 30 స్థానాలకు, 119 స్థానాలు ఉన్న తెలంగాణలో 55 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.. మొదటి జాబితా ప్రకారం మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ చింద్వారా నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ సోదరుడు లక్ష్మణ్ సింగ్ చచౌరా నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. రఘోగఢ్ స్థానం నుంచి మాజీ సీఎం కుమారుడు జైవర్ధన్ సింగ్ బరిలోకి దిగారు. మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్న బుధ్ని నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా విక్రమ్ మస్తాల్‌ను పోటీకి దింపింది. చుర్హాట్ నుంచి అజయ్ సింగ్ రాహుల్, రౌ నుంచి జితు పట్వారీ, అతేర్ నుంచి హేమంత్ కటారే, ఝబువా నుంచి విక్రాంత్ భూరియాలను కాంగ్రెస్ పోటీకి దింపింది. తొలి జాబితాలో 30 ఎస్టీ కమ్యూనిటీ నియోజకవర్గాలకు, 22 ఎస్సీ సామాజికవర్గాలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది.

ఛత్తీస్‌గఢ్‌లో డిప్యూటీ సీఎం టీఎస్ సింగ్ డియో తన కంచుకోట అయిన అంబికాపూర్ నుంచి బరిలో నిలిచారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పటాన్ నుంచి పోటీ చేయనున్నారు. సీఎం బఘెల్ 2003 నుంచి పటాన్ నియోకవర్గం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014 నుంచి 2019 వరకు ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ చీఫ్‌గా పనిచేశారు. ఆయన పటాన్ నియోజకవర్గంలో తన మేనల్లుడు, బీజేపీ నేత విజయ్ బాగెల్‌తో తలపడనున్నారు. అమర్జీత్ భగత్ మరోసారి సీతాపూర్ నుంచి పోటీ చేయనున్నారు. కాగా సీతాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అమర్జీత్ భగత్ నాలుగుసార్లు గెలిచారు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించిన 30 మంది అభ్యర్థుల్లో 14 మంది ఎస్టీ వర్గానికి చెందిన వారున్నారు. అంతేకాకుండా ఈ మొదటి జాబితాలో ముగ్గురు మహిళలకు కూడా టికెట్లు ఇచ్చారు. అయితే తొలి జాబితాలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ తొలగించింది.

జాబితా ఇదే....

1. బెల్లంపల్లి (ఎస్సీ) - గడ్డం వినోద్
2. మంచిర్యాల - కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
3. నిర్మల్ - కుచడి శ్రీనివాస రావు
4. ఆర్మూర్ - ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి
5. బోధన్ - పి సుదర్శన్ రెడ్డి
6. బాల్కొండ - సునీల్ కుమార్ ముత్యాల
7. జగిత్యాల - టీ.జీవన్ రెడ్డి
8. ధర్మపురి (ఎస్సీ) - అడ్లూరి లక్ష్మణ్ కుమార్
9. రామగుండం - ఎంఎస్ రాజ్ ఠాకూర్
10. మంథని - శ్రీధర్ బాబు
11. పెద్దపల్లి - చింతకుంట విజయ రమణారావు
12. వేములవాడ - ఆది శ్రీనివాస్
13. మానకొండూర్(ఎస్సీ) - డా.కవ్వంపల్లి సత్యనారాయణ
14. మెదక్ - మైనంపల్లి రోహిత్ రావు
15. ఆందోల్ (ఎస్సీ) - సీ. దమోదర్ రాజనర్సింహా
16. జహీరాబాద్ (ఎస్సీ) - అగం చంద్రశేఖర్
17. సంగారెడ్డి - తూరుపు జగ్గారెడ్డి
18. గజ్వేల్ - తూముకుంట నర్సారెడ్డి
19. మేడ్చల్ - తోటకూర వర్జేస్ యాదవ్
20. మల్కాజ్‌గిరి - మైనంపల్లి హన్మంతరావు
21. కుత్బుల్లాపూర్- కోలన్ హన్మంత్ రెడ్డి
22. ఉప్పల్ - ఎం. పరమేశ్వర్ రెడ్డి
23. చేవెళ్ల (ఎస్సీ) - పమేన భీమ్‌భారత్
24. పరిగి - టీ. రామ్ మోహన్ రెడ్డి
25. వికారాబాద్ (ఎస్సీ) - గడ్డం ప్రసాద్ కుమార్
26. ముషీరాబాద్ - అంజన్ కుమార్ యాదవ్
27. మలక్‌పేట్ - షేక్ అక్బర్
28. సనత్‌నగర్ - డా.కోట నీలిమ
29. నాంపల్లి - మహ్మద్ ఫిరోజ్ ఖాన్
30. కార్వాన్ - ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హజ్రి
31. గోషామహల్ - మొగిలి సునీత
32. చంద్రాయణగుట్ట - బోయ నగేష్ (నరేష్)
33. యాకత్‌పురా - కే. రవి రాజు
34. బహదూర్‌పుర - రాజేష్ కుమార్ పులిపాటి
35. సికింద్రాబాద్ - ఆడమ్ సంతోష్ కుమార్
36. కొడంగల్ - ఎనుముల రేవంత్ రెడ్డి
37. గద్వాల్ - సరిత తిరుపతయ్య
38. అలంపూర్ (ఎస్సీ)- డా.ఎస్ఏ సంపత్ కుమార్
39. నాగర్‌కర్నూల్ - డా.కూచకుళ్ల రాజేష్ రెడ్డి
40. అచ్చంపేట (ఎస్సీ) - డా.చిక్కుడు వంశీకృష్ణ
41. కల్వకుర్తి - కసిరెడ్డి నారాయణ రెడ్డి
42. షాద్‌నగర్ - కే.శంకరయ్య
43. కొల్లపూర్ - .జూపల్లి కృష్ణారావు
44. నాగార్జునా సాగర్ - జయవీర్ కుందూరు
45. హుజూర్‌నగర్ - నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
46. కోదాడ - నలమాద పద్మావతి రెడ్డి
47. నల్లగొండ - కోమటిరెడ్డి వెంకటరెడ్డి
48. నకిరేకల్ (ఎస్సీ) - వేముల వీరేశం
49. ఆలేరు - బీర్ల ఐలయ్య
50. స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) - సింగాపురం ఇందిర
51. నర్సంపేట - దొంతి మాధవ్ రెడ్డి
52. భూపాలపల్లి - గండ్ర సత్యనారాయణ రావు
53. ములుగు (ఎస్‌టీ) - ధనసరి అనసూయ (సీతక్క)
54. మధిర (ఎస్సీ) - భట్టి విక్రమార్క
55. భద్రాచలం (ఎస్‌టీ) - పోదెం వీరయ్య





బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

మహిళలు, రైతులు, పింఛన్‌దారులే లక్ష్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ 'సంక్షేమ' తాయిలాలను జనం మీదికి వదిలారు. ముఖ్యంగా ఓట్లు అత్యధికంగా ఉన్న మహిళలు, రైతులు, పింఛన్‌దారులే లక్ష్యంగా మేనిఫెస్టోను ప్రకటించారు. తమ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త హామీలను ఆరు నెలల్లోనే అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర సంపదను పెంచడం.. దాన్ని పేదలకు పంచడమనే విధానంతోనే తాము ముందుకు సాగుతున్నామని చెప్పారు. గత ఎన్నికల ప్రణాళికల్లో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్... మంత్రులతో కలిసి ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులను నేటి పరిస్థితులతో పోల్చి చెప్పారు. తమ ప్రభుత్వం సాధించిన విజయాలను, ఆ క్రమంలో ఎదురైన సవాళ్లను ఆయన ఈ సందర్భంగా ఏకరువు పెట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ 'బెస్ట్ పాలసీ'లను అమలు చేస్తోందని చెప్పారు. జయప్రదంగా అమలవుతున్న ఈ విధానాలను యథావిధిగా కొనసాగిస్తూనే, కాలానుగుణంగా వివిధ రంగాలకు ఉద్దీపనలిస్తామని వెల్లడించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్-2023 ఎన్నికల ప్రణాళికలో కొత్త హామీలను ప్రకటిస్తున్నామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ మీద ఒకేసారి భారం పడకుండా ఉండేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి వీటిని దశల వారీగా అమలు చేస్తామని తెలిపారు.

మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు...

- 'కేసీఆర్ బీమా- ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగున్న ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎల్ఐసీ ద్వారా రూ.5లక్షల జీవిత బీమా. దీని ద్వారా దాదాపు 93 లక్షల కుటుంబాలకు లబ్ధి.
- ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు. ప్రస్తుతం రూ.2,016 ఇస్తుండగా, ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో దాన్ని రూ.3,016కు పెంచుతారు. ఆ తర్వాత ఏటా రూ.500ల చొప్పున పెంచుతూ ఐదేండ్లలో రూ.5,016 ఇస్తారు.
- వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంపు. ప్రస్తుతం రూ.4,016 ఇస్తుండగా... దాన్ని తొలి ఏడాది రూ.5 వేలకు పెంచుతారు. ఐదేండ్లలో రూ.6,016కు పెంచుతారు.
- ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షలకు పెంపు
- సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.3 వేల చొప్పున భృతి చెల్లింపు
- అర్హులైన పేదలతోపాటు అక్రిడిటేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టుకు రూ.400కే గ్యాస్ సిలిండర్. ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కేసీఆర్ ఆరోగ్య రక్ష పేరుతో రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా
- రైతు బంధు కింద ఇచ్చే సాయం మొత్తాన్ని రూ.16 వేలకు దశల వారీగా పెంపు. తొలి ఏడాది ఈ సాయాన్ని రూ.12వేల వరకు పెంచుతారు
- 'తెలంగాణ అన్నపూర్ణ' పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ
- దళిత బంధు, రైతు బీమా కొనసాగింపు
- గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసాగింపు. వారితోపాటు గిరిజనేతరులకు కూడా పట్టాల పంపిణీ. భవిష్యత్తులో గిరిజనులకు మరిన్ని పథకాలు
- అగ్రవర్ణాల కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు
- మహిళా సంఘాలకు స్వశక్తి భవనాలు.
- రాష్ట్రంలో అనాథల కోసం తీసుకొచ్చిన ప్రత్యేక విధానాన్ని పక్కాగా అమలు చేయటం
- ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ (పాత పెన్షన్ విధానం) కోసం కమిటీ ఏర్పాటు. నివేదిక ఆధారంగా నిర్ణయం
- అసైన్డ్ భూములకు హక్కుల కల్పించటం
- మైనారిటీ సంక్షేమానికి నిధులు పెంపు





కేసీఆర్ పాలనకు డేట్ ఎక్స్‌పైరీ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం విలేకర్లతో మాట్లాడిన మాటలు రాబోయే ఎన్నికల్లో ఓటమిని అంగీకరించినట్టు ఉన్నాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. కాడి కిందపడేసిననట్టు కనిపించారని ఎద్దేవా చేశారు. 'మీ పాలనకు డేట్ ఎక్స్‌పైరీ అయింది. ఇక మీరు విశ్రాంతి తీసుకోండి' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను చూసి కేసీఆర్‌కు చలి జ్వరం వచ్చిందన్నారు. వందకు వంద శాతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనీ, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను కేసీఆర్ కాపీ కొట్టి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటించారని ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీ నేతలతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. మేము ఆరు గ్యారంటీలు ఇస్తామంటే బీఆర్ఎస్ నేతలు అదెలా సాధ్యమన్నారు. కానీ ఇప్పుడు మా గ్యారంటీలనే సీఎం కేసీఆర్ కాపీ కొట్టారని విమర్శించారు. కేసీఆర్ ఆలోచన శక్తి కోల్పోయారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు ఆలోచన, ఆచరణ, సంక్షేమం అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. నిజంగా రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీయకపోతే...ఉద్యోగులకు, ఆసరా పెన్షనర్లకు ప్రతినెల మొదటి తారీఖు వారి ఖాతాల్లో డబ్బు జమ చేయాలని సవాల్ విసిరారు. అప్పుడే మీరు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని హామీలను నమ్ముతామన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై చర్చ అనవసరం

సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఓ చిత్తు కాగితమనీ, దానిపై చర్చ అనవసరమన్నారు. 'మహాలక్ష్మి పథకం కింద కాంగ్రెస్ రూ.2,500 అంటే కేసీఆర్ రూ.3 వేలు అన్నారు. ఆడబిడ్డలకు మేం రూ.500లకు గ్యాస్ సిలిండర్ అంటే ఆయన రూ.400 అన్నారు. పెన్షన్ల విషయంలో మేం రూ.4 వేలు అంటే ఆయన రూ.5 వేలు అన్నాడు.మేం ఇందిరమ్మ భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రూ.15 వేలు ఇస్తామంటే...ఆయన ఇప్పుడు రూ.16 వేలు ఇస్తామంటున్నాడు. ఒకటోసారి, రెండోసారి, మూడోసారి అంటూ గతంలో సారా పాటలు నిర్వహించేవారు. సీఎం తీరు కూడా అలాగే ఉందని' అని చెప్పారు. బ్లాక్ అండ్ వైట్ సినిమాను కలర్‌లో చూపించినట్లు బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళిక ఉందన్నారు. గత రెండేండ్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాగితంపై రాసుకుని ఆదివారం ప్రకటించారని ఎద్దేవా చేశారు. మేము రూ.4వేల పెన్షన్, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటే... అదెలా సాధ్యమవుతుంది? అంటూ ఇన్నాళ్లు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. కేసీఆర్‌లా మేము ఉత్తుత్తి హామీలు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయగలమనే నమ్మకంతోనే వాటిని ప్రకటించామని తెలిపారు.

అభ్యర్థులకు అభినందనలు

కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు పొందిన అభ్యర్థులకు రేవంత్ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించగానే...బీఆర్ఎస్ అభ్యర్థులకు కేసీఆర్ బీఫారాలు పంచారని ఎద్దేవా చేశారు. అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ కంటే ముందు ఉందన్నారు. మేము 55 మంది అభ్యర్థులను ప్రకటిస్తే, కేసీఆర్ 51 మందికే బీఫారాలు ఇచ్చారనీ, మిగతా వారికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 'కేసీఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా..ఈ ఎన్నికల్లో చుక్క మందు పోయకుండా, డబ్బులు పంచకుండా ఓట్లు అడగాలి. మంగళవారం 12 గంటలకు అమరవీరుల స్థూపం వద్దకు నేను వస్తా...కేసీఆర్ నువ్వు అక్కడికి రా... ప్రమాణం చేద్దాం' అని సవాల్ విసిరారు.

ఆగం కావద్దు.. ఆలోచించి ఓటేయండి

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"ఎన్నికలు రాగానే ఆగం కావద్దు.. చుట్టపోడు, పక్కింటోడు చెప్పిండని ఓటెయ్యద్దు.. ఓటు అనేది తలరాతను మార్చే ఆయుధం. స్పష్టమైన అవగాహనతో ఆలోచించి ఓటేయాలి.. గొప్ప ఎజెండాతో ముందుకు పోతున్న బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి గెలిపించండి" అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన తొలి ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై మాట్లాడారు. 2018లో హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి 88 సీట్లు గెలిచామని గుర్తుచేశారు. ఈసారి కూడా హుస్నాబాద్ నుంచే ఆచారాన్ని మొదలుపెట్టినందున 100 సీట్లు గెలిచి తీరుతామని తెలిపారు. తొమ్మిదిన్నర ఏండ్ల కిందట నీళ్లు లేవు, నిధులులేవు, కరువు కాటకాలు, వలసలు, కరెంట్ లేదు, ఆకలి ఆత్మహత్యలతో బాధపడ్డామని పాత రోజులను గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక బాధ్యతగా ఆర్థిక నిపుణులతో మేధోమదనం చేసి పనిచేయడంతో ఇప్పుడు దేశ తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉన్నదన్నారు. అంతేకాదు.. తలసరి విద్యుత్ వినియోగంలో, మంచినీళ్ల సరఫరాలో, పచ్చదనం, పారిశుధ్య పరిరక్షణలో, పెట్టుబడులు రాబట్టి 25 లక్షల ఉద్యోగాల కల్పనలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా ప్రతి పక్షాలు కేసులు వేసి ఆటంకాలు సృష్టించినా అన్నింటినీ అధిగమించి ముందడుగు వెస్తున్నామన్నారు.

పదిసార్లు అధికారమిస్తే ఏం చేశారు..?

కొన్ని పార్టీలు ఒక్క ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నాయని.. ఒక్కటేమిటి.. పదిసార్లు అధికారమిస్తే ప్రజలకు ఏం చేశారని నిలదీశారు. 75 ఏండ్లు గడిచినా దళితులు ఇంకా పేదలుగానే ఉన్నారంటే కాంగ్రెస్ కారణం కాదా.. అని ప్రశ్నించారు. దళిత బంధు అప్పుడే ఇచ్చి ఉంటే దళితులు ఎప్పుడో బాగుపడేవారన్నారు. పింఛన్లు అనేవి విధి వంచితులు, ఒంటరి మహిళలు, అసరాలేని వృద్ధులకు భరోసా ఇవ్వడమని, అది మాకు సామాజిక బాధ్యత అని తెలిపారు. అందుకే ఈ రోజు పింఛన్‌ను రూ.5 వేలు ఇస్తామని ప్రకటించామన్నారు. నాణ్యమైన కరెంట్‌తో రైతు కంటినిండా నిద్రపోతున్నాడని తెలిపారు. నీళ్లు, కరెంటు ఇవ్వడం వల్ల ఎంత కొలిచినా వడవని వడ్లు పండుతున్నాయన్నారు.

కరువుతో అల్లాడిన హుస్నాబాద్ నియోజకవర్గం ఇప్పుడు పచ్చటి పంటలతో కళకళలాడున్నదని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్ట్‌ను ఎన్నికలైన మూడు నెలల్లో పూర్తి చేసి నీళ్లిచ్చే బాధ్యత నేను తీసుకుంటానని తెలిపారు. హుస్నాబాద్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్‌కు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కేశవరావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, పాతూరి సుధాకర్, శ్రీనివాస్, సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు కొంచెం పెంచి..కొత్త పేర్లు పెట్టి...

పాత విషయాలనే కొత్తగా చెప్పిన కేసీఆర్

- మ్యానిఫెస్టోలో దీర్ఘకాలిక అంశాల జాడేది...?
- దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి అటకెక్కినట్టేనా..?
- ఎన్నికల ప్రణాళికపై సర్వత్రా పెదవి విరుపు

బి.వి.యన్.పద్మరాజు





తెలంగాణ వచ్చిన తొలినాళ్లలో నిర్వహించిన ఎన్నికల్లో 61 సీట్లతో జయభేరీ.. ఆ తర్వాత 2018 ముందస్తు ఎలక్షన్లలో 88 స్థానాలతో విజయ భేరీ...అలా రెండు సార్లూ దూసుకుపోయిన 'కారు' జోరు ఈసారి ఎందుకో కాసింత తగ్గినట్టు కనబడుతున్నది. ఆ తగ్గుదల, జంకుడు ఆదివారం ఆ పార్టీ విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలో స్పష్టంగా గోచరిస్తోంది. మొదటి ఎన్నికల్లో 'తెలంగాణ సాధించిన పార్టీ' అనే నినాదం, రెండోసారి 'కొత్త పథకాలు, కొత్త కార్యక్రమాల' స్లోగన్లతో అధికారాన్ని కైవసం చేసుకున్న గులాబీ దళానికి... ఇప్పుడు ముచ్చటగా మూడోసారి చెప్పుకోవటానికి ఏమీ లేదా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. తాను గతంలో రూపొందించిన పథకాలు, కార్యక్రమాలకే కాస్త నిధులు పెంచి, కొంగొత్త పేర్లు పెట్టటమే చేశారని మ్యానిఫెస్టోలో స్పష్టంగా కనబడుతున్నది. కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన 'ఆరు గ్యారెంటీ'ల ప్రభావం కూడా గులాబీ పార్టీపై బాగానే ఉంది. అందుకే హస్తం పార్టీ పేర్కొన్న హామీలు, ఆ పార్టీ ఇస్తామన్న ఆర్థిక సాయాలకే అదనంగా కొంత మొత్తాన్ని చేర్చి, కేసీఆర్ మ్యానిఫెస్టోను తయారు చేశారనే చర్చ కొనసాగుతున్నది.

ఈ విధంగా చూస్తే బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికను 'కొత్త సీసాలో పాత సారా...' అనలేం కానీ, అందులో గట్టిదనం, కొత్తదనం లేదనే మాట మాత్రం వాస్తవం. ముఖ్యంగా ఒక రాష్ట్రం, అక్కడి ప్రజలు బాగుపడాలంటే భూమి, ఉపాధి, ఉద్యోగాలు, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన కీలకమనేవి మనందరికీ తెలిసిందే. ఇందులో అధికార పార్టీ దృష్టిలో విద్య అంటే కేవలం గురుకులాలే అన్నమాట. యూనివర్సిటీల్లో మెస్ ఛార్జీలు విడుదల కాకపోవటం, ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్ నిధుల్లేక వెలవెలబోవటం సరేసరి. ఇక ప్రతీ జిల్లాకో వైద్య కళాశాలను ఏర్పాటు చేశామంటూ చెప్పుకునే బీఆర్ఎస్... గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ కునారిల్లుతోందనే వాస్తవాన్ని మాత్రం అంగీకరించపోవటం విస్మయకరం. భూమి విషయానికొస్తే... దళితులకు మూడెకరాల భూ పంపిణీ అనేది ఒక ప్రహసనంగా మారింది. 2014 ఆగస్టు 15న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా రాష్ట్రవ్యాప్తంగా 5,607 మందికి 14,282 ఎకరాలను మాత్రమే పంపిణీ చేశారు. వీరు పోగా మిగతా భూమిలేని నిరుపేద దళితుల సంగతేమిటో..? గత ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ అటకెక్కింది. దాని గురించి ఈసారి అసలు ఊసే లేకపోవటం గమనార్హం. ఉద్యోగాలు, ఉపాధి సంగతి గురించి చెప్పనక్కర్లేదు. ఉద్యోగ నోటిఫికేషన్లు వేయటం, వాటిని రద్దు చేయటం లేదంటే వాయిదా వేయటం ప్రతీయేటా ఆనవాయితీగా మారింది. దీంతో నిరుద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్న తీరును మనం చూస్తున్నాం. ఈ క్రమంలో ప్రజలకు దీర్ఘకాలంలో ఉపయోగపడే అంశాలపై బీఆర్ఎస్ దృష్టి సారించలేదనే విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో...గులాబీ పార్టీ మ్యానిఫెస్టోను పోలుస్తూ పలువురు నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతుండటం గమనార్హం. హస్తం పార్టీ ఇచ్చిన గ్యారెంటీలకు కొంత డబ్బును పెంచి, వేరే పేర్లతో వాటిని బీఆర్ఎస్ ప్రకటించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సీఎం నామినేషన్‌కు పింఛనుదార్ల 'ఆసరా'

ముఖరా (కె) గ్రామ పింఛన్ దారుల సాయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తమ జీవితాల్లో వెలుగులు నింపి, ఆర్థిక భరోసా, ఆత్మగౌరవాన్ని పెంచిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కె.చంద్రశేఖరరావు పట్ల ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలానికి చెందిన ముఖరా (కే) గ్రామ పింఛనుదారులు కృతజ్ఞత చాటుకున్నారు. తమకు నెలనెలా టంచన్ అందుతున్న ఆసరా పింఛను లోంచి పొదుపు చేసుకున్న వెయ్యి రూపాయల చొప్పున పోగేసి లక్ష రూపాయలను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నామినేషన్ ఖర్చులకు 'ఆసరా' నిలవాలని నిర్ణయించుకున్నారు. ముఖరా (కే) గ్రామం పలు రంగాల్లో ప్రతిభను చాటుకుంటూ దేశవ్యాప్త గుర్తింపుతో జాతీయ స్థాయి అవార్డులు అందుకుంటూ ఇప్పటికే ఆదర్శగ్రామంగా నిలిచింది. ఆసరా పింఛనుదారుల నిర్ణయంతో మరోసారి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. ఈ గ్రామంలో వందమంది పింఛను పొందుతున్నారు. వారిలో వృద్ధులు,వంటరి మహిళలు వికలాంగులు వితంతు మహిళలు తదితరులున్నారు. వారందరూ తమ సర్పంచ్ గాడ్గె మీనాక్షిని కలిసి తలా వేయి రూపాయల చొప్పున లక్ష రూపాయల నగదును తెచ్చి సర్పంచ్ చేతిలో పెట్టారు. సీఎం కేసీఆర్‌కు తమ పేరు మీద నామినేషన్ ఖర్చుల కోసం లక్ష రూపాయలు ఇచ్చిరావాలని సర్పంచిని కోరారు. ఈమేరకు శనివారం ఎంపీ సంతోష్ కుమార్ సహకారంతో, ప్రగతి భవన్‌లో సర్పంచ్ గాడ్గె మీనాక్షి తదితరులు సీఎంకు లక్ష రూపాయలు అందించారు.

ముఖరా (కే) గ్రామం ప్రపంచానికే ఆదర్శం : సీఎం కేసీఆర్

ప్రభుత్వాలు నేతల నుంచి ఆసరా పొందే ప్రజలున్న పల్లెలను చూసాంగానీ, స్వయంగా గ్రామస్తులే తిరిగి సమాజానికి తిరిగి పంచుతున్న గొప్ప సందర్భాన్ని తెలంగాణలో మాత్రమే చూస్తున్నామని సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ముఖరా (కే) పింఛన్‌దారులు తనకు నామినేషన్ ఖర్చులకు సాయాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం లక్ష రూపాయలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, ముఖరా కే ఎంపీటీసి గాడ్గె సుభాష్, దీపక్ తదితరులున్నారు.



బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికను ఎవరూ నమ్మరు

- వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికను ఎవరూ నమ్మరని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలనే నెరవేర్చలేదని పేర్కొన్నారు. బతుకు మీద ఇవ్వాల్సిన ధీమా పక్కన పెట్టి, పోయాక భీమా ఇస్తాననటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. సున్నా వడ్డీకే రుణాలు అని మోసం చేసి, ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు ఇస్తామనడం మోసం చేయటం కాక ఇంకేమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కొత్త హామీలని పేర్కొన్నారు.

ఒక విధ్వంసం తరువాత



ఒక విధ్వంసం తరువాత
ఇంకా ఏవో మానవతా ఆనవాళ్లు
అగుపిస్తున్నాయనేమో!
తవ్వకాలు మొదలుపెట్టారు
లౌకిక హృదయాలన్నీ
మట్టి పెళ్లల్లా విరిగిపడాలనే
ఆకాంక్షతో కాబోలు
మతతత్వపు గడ్డపారలతో
సుదీర్ఘమైన లోతుల్లో పెకిలిస్తున్నారు
అజ్ఞానపు తిమిరంలో
కన్నుమిన్నుకానక
జ్ఞానవంతుల మనస్సులు కలవరపడేలా
జ్ఞానవాపిని బద్దలు కొడుతున్నారు
రెచ్చగొట్టడానికి ఏవో మూలాలు దొరుకుతాయని
దురాశా హృదయాలు వెతుకుతూనే వుంటాయి
శిథిలాలలో బయల్పడిన
నాగరికతా చిహ్నాలను లిఖించిన
చరిత్రకారులకిదో వింతగా అనిపించవచ్చు
మరుగునపడిన మహానగరాలనెన్నిటినో
ప్రపంచానికందించిన
పరిశోధకుల మేధస్సులను
మ్యూజియానికే పరిమితం చేయనెంచి
మహామేధావులంమేమంటూ
బయల్దేరారిప్పుడు మత ఛాందసవాదులు
న్యాయదేవత పట్టుకున్న త్రాసు
తమవైపే మొగ్గుచూపుతుందన్న
పట్టుదలతో మరీ ముందుకురుకుతున్నారు
మరో విధ్వంసం సృష్టించటానికి
తవ్వండి.. ఇంకా తవ్వండి!
కఠిన శిలలను తొలుచుకొని
మత మౌఢ్యపు ఛాయలు
కనిపించక పోతాయేమోనని
ఆగండి! మతోన్మాద గడ్డపైన
శాంతిబీజాలు నాటగలిగే
ప్రగతిశీల యోధులు ముందుకొస్తారు
అవి మహావృక్షాలుగా ఎదిగి
మతసహనపు సమాజానికి
దిక్సూచి కాగలవు

– పొత్తూరి సుబ్బారావు, 9490751681



సినారె 'దృక్పథం'...

మనిషి కొండగుహల నుండి మణికాంతుల మహలుకు వచ్చిన శ్రమజీవి. సంఘజీవి. జ్ఞానాన్వేషణలో ఎన్నో అవసరమైన వస్తువుల్ని అద్భుతమైన విషయాల్ని కనుగొని పరిణితి చెందాడు. అనేక విధాలుగా ఆనందానుభూతిని అనుభవించాడు. మనిషి ఆలోచన మోదంగాను, సమూహ ఆమోదంగాను, ఒక్కోసారి ప్రతికూలంగాను ఉండవచ్చు. కానీ మనిషి మనిషిగా మనగల్గాలంటే మాత్రం 'సానుకూల దృక్పథం' అనివార్యం. ఎంతో శక్తివంతమైన మానవుడి మేధస్సు ఈ 'దృక్పథం' ఇరుసుపైనే తిరుగుతుందనటంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అసలు దృక్పథమంటే "ఒక నిర్దిష్ట పరిస్థితిని లేదా వస్తువుని విశ్లేషించడం అని అర్థం.

డా.సి.నా.రె 29 జూలై1994 తన జన్మదినం సందర్భంగా ఆవిష్కరించిన ఈ కవితా సంపుటి పేరు 'దృక్పథం'. శీర్షికకు తగ్గట్టు సినారె తన అపార అనుభవంతో 48 కవితల్ని అందంగా మలిచి అందించారు మనకు. ఈ కవితలన్నింటిని చదివితే ఈ సంపుటికి 'దృక్పథం' అనే శీర్షిక పూర్తిగా సమంజసమని మన మనసుకు అర్థమవుతుంది.

కవితాసంపుటి నిండా వస్తు, శైలిల దృష్ట్యా విలక్షణతతో బాటు నవ్యత్వం కనిపిస్తుంది. భాష సరళంగాను, భావం లోతుగాను, అందంగా వ్యక్తమవుతుంది. వెరసి కవితాపాత్రం మనిషికి జీవితంపట్ల నూతన ప్రేరణను, ఉత్సాహాన్ని, కొత్త చూపుని, సరికొత్త దృక్పథాన్ని అందిస్తాయి.

కదిలితేనే ... కవితలో

"నిలిచిపో ఈ గట్టు మీదనే/ నీలో సముద్రాలు ఇంకిపోయే వరకు/ ఒంటి పై ఊరిపోతున్న ఆ ఉప్పు/ సత్యాగ్రహంలా ఉరిమి నిప్పులూదేవరకొ"ంటూ ఎంతో గంభీర స్వరంగా పలుకుతాడు సినారె. నిలకడంటే స్తబ్దతా కాదు వేళ్లగునపాలతో రాళ్ల బొచ్చులు ఛేదించుకు వచ్చే నిటారుగా నిలిచిన వృక్షకాండమని అంటాడు.

"పక్షి చిన్నదైతే మాత్రం ఏమి/ విశ్వంభరం ఉరం మీద

ధరణి మూల్గులు మబ్బులు దాకా మోసుకెళ్తుందని"

పక్షిని, అనంత విశ్వంభరను, ఆకాశాన్ని తను చూచిన చూపును మనకందించాడు సినారె. "కదిలితేనే కదా జగతికి అస్తిత్వం/ కరిగితేనే కవికి వ్యక్తిత్వం" అంటూ కవిత ముగింపుతో మనల్ని పతాకస్థాయికి తీసుకెళ్తాడు.

భావంలో గాఢత, పదాల సరళతకు ఈ కవితే ఒకఉదాహరణ. కదలికనే ముఖ్యం పక్షికైనా, మబ్బుకైనా, మనిషికైనా అని మనల్ని కదిలిస్తాడు కవి. నీ ముందర, చుట్టూ, నీలోపల కలిగే బాధలకు కరగడమే కవి లక్షణమని లోతైన భావాన్ని ఈ కవితలో స్పృశించాడు. కవిత్వం రాయడమంటే మన చుట్టూ ఉండేబాధలు, మనలో కలిగే గాయాలకు అక్షరరూపం కదా.

వీరి శిష్యులు డా॥నందినీ సిధారెడ్డి గారన్నట్లు కవిత్వం వేడుక కాదు, గాయాల గొంతుక అనేది యదార్థం.

దృక్పథం కవితలో .....

"ముళ్లకంపలో ఇరుక్కుపోయిన చూపు/ ఒళ్లంతా గీరుకుపోయినా రక్తం రాలదు/ పదును మొనల ఆలోచనలు" రాలుతుంటాయంటాడు.

"మట్టి శిశువు మొలకనోరు విప్పితే/ చెట్టంత ఎదిగిన మనిషి భాష వింటుంది చూపు/ సమస్త చైతన్య సారథ్య హేతువు చూపు/ సృష్టికి పథ ప్రతిష్ఠ చేసే ప్రాణధాతువు చూపు". కవి మట్టిని శిశువుగా, అందులోంచి ఆవిర్భవించిన లేమొలకను నోరుగా ఉపమానం చేయడం గొప్పవిషయం.




రమేశ్ నల్లగొండ
8309452179

చెట్టంత ఎదిగిన మనిషిభాష చూపు వింటుందనడం ఇంకా గొప్ప ఊహ. చైతన్యానికి ప్రధాన కారణం చూపని, ఈ సమస్త సృష్టికి దారిదీపం, ప్రాణధాతువు చూపని ఈకవిత 'చూపు' యొక్క విశ్వరూపంగా భావించగలం.

పక్షుల బొమ్మలు...

"అచ్చు పుస్తకంలోంచి పక్షుల బొమ్మలు/ అలా ఎగిరిపోతాయనుకోలేదు/ అవి బొమ్మలయితే కదా!" అని కవితీకరించడం సినారె పాకతమైన మనసుకు, ప్రేమకు నిదర్శనం. ఇదే కవితలో పక్షులు ఎంతోసేపు పడుకోవు అక్షరాల్లాగే అనడం కవిత్వం కువకువలై ధ్వనిస్తుంది.

> **"మట్టి శిశువు మొలకనోరు విప్పితే/ చెట్టంత ఎదిగిన మనిషి భాష వింటుంది చూపు/ సమస్త చైతన్య సారథ్య హేతువు చూపు/ సృష్టికి పథ ప్రతిష్ఠ చేసే ప్రాణధాతువు చూపు". కవి మట్టిని శిశువుగా, అందులోంచి ఆవిర్భవించిన లేమొలకను నోరుగా ఉపమానం చేయడం గొప్పవిషయం.**
>
> **చెట్టంత ఎదిగిన మనిషిభాష చూపు వింటుందనడం ఇంకా గొప్ప ఊహ. చైతన్యానికి ప్రధాన కారణం చూపని, ఈ సమస్త సృష్టికి దారిదీపం, ప్రాణధాతువు చూపని ఈకవిత 'చూపు' యొక్క విశ్వరూపంగా భావించగలం.**



"పక్షులు సెలయేళ్లకు గళదానం చేయందే నిలవలేవు/ విడాకుల ముఖంపెట్టిన ఉభయసంధ్యల మధ్య/ కొడిగట్టిన దూరాలను తుడిచేయందే వాటికి/ గూళ్లు గుర్తు రావు" అంటూ ఎంతో హృద్యంగా కవి కట్టాడు. ముక్తాయింపుగా కాసేపు పక్షులు బొమ్మలుగా మారితేనే ఈ కృత్రిమ జీవిత కలుషిత శ్వాసలకు ఎంత శుభ్రత అనడం.. కవి లోలోపల ఎంతో ఆవేదనకు గురైతే తప్ప ఈ పంక్తులు కాగితం పై దొర్లవు.

మాతక కవితలో.....

"శవం చావదు/ మట్టై బతుకుతుంది

మొదటి వాక్యం సాధారణం. కానీ రెండో వాక్యం కవిలోని మార్మిక అనుభవాన్ని అక్షరాల పేర్చి చదువరిని చలింప చేస్తుంది. సినారె భావగాఢతను పాఠకుని మనసులో ముద్ర వేస్తుంది.

"మనిషి అంటని చోటికి....

కాంక్రీటు సుఖాల్లో పాతుకుపోయిన హృదయం/ పొడిమట్టి తాకిడిలో పువ్వై విరబూసింది"

అదే కవితలో

"ఇక్కడి నేలవేరు/ ఇక్కడ పెరిగే బతుకు చెట్టుకు/ స్వచ్ఛమైన శీలం తల్లి వేరని..." మనిషి ఆకాశం ఎత్తుకు ఎదిగినా శీలాన్ని వీడరాదని కవి మనకు ఉద్బోధిస్తాడు.

దప్పుడొక్కలో....కవితలో

"తారుబాంబులు విసిరితే సూరీడు నల్లబడడు/ ముడుచుకుపోయే తూర్పు బల్లెం మొనమీద పడమరనిలబడదు.

దూర్త వేషాల అట్టహాసాల దుష్ప్రదర్శనల మధ్య/ ఉచ్చిలి దౌర్జన్యం గెలిచినట్టు ఒంద్ర పెట్టినా/ తుదిగెలుపు లేగదూడలది/ మూగవాడలది/ మోగే డప్పులది/ మూల్గే నిప్పులది"

ప్రపంచంలో,

దేశంలో పెచ్రేగుతున్న విద్వేషాలు, వింతపోకడలు ఇంకెంతకాలం? ఎంతకాలమో అవి మనజాలవు. సాదుగుణం, ప్రేమమయ మనసులదే తుదిగెలుపని కవి ఎలుగెత్తి ఆనాడే మనకు చాటాడు.

రోడ్డు అనే అద్భుత కవితలో

"మైలురాళ్ల రుమాళ్లతో మధ్యమధ్య ముఖం తుడుచుకుంటూ పరిగెత్తుతుంది రోడ్డు" అనడంలో కవిత్వం తళుక్కుమని మెరిసిపోతుంది.

అపుడపుడు ఓ ఊరు ఎదురైతే చేతులూపుతుందంటాడు.

"చిమ్మచీకటైనా/ నక్షత్రాల టార్చిలైట్లు పట్టుకుని నడుస్తుంద"నడం కవితా చమత్కారం వ్యక్తమవుతుంది.

"విమానాలకు కూడా అసూయ/ ఎంతబాగుండేది/ తాము అలా నేల మీద గీతలా సాగిపోతే" అని.

ఎత్తు మీద ఉన్నవాళ్లకే కదా నిత్య ఆందోళనలని శిఖరాయమానంగా సాగే వస్తువులు, వాహనాలు, వ్యక్తుల గురించి వివరం అందిస్తూనే రోడ్డు పడిపోదు, ముందుకు పడిపోవడం తప్పు అనడం సినారె గారికే చెల్లుతుంది. ఈ కవిత ఆద్యంతం చదివినంతసేపు మనల్ని ఆనంద పారవశ్యానికి గురిచేస్తుంది తప్పకుండా.

మట్టి సంతకం... కవితలో

"మట్టి కూడా మాట్లాడుతుంది/ చెట్టే దాని భాష/ పూలు/ నిశ్శబ్దంగా నినదించే పరిమళ స్వరకోశాలు". ఈ వాక్యాలు సామాన్యుడిని సైతం వహ్వా అనిపిస్తుంది.

ఈనాటి సమాజానికి, మనుషుల నైజాలకు ప్రతిబింబం మరో కవిత 'వాతావరణం'.

"ఒకరి పలకరింపు మరొకరికి జలదరింపు/ ఒకరి కరచాలనం మరొకరికి ఖడ్గఖేలనం".

"పూసుకున్న చిరునవ్వు జరీపూత/ పూర్తిగా పెదవికి అంటుకోదు/ గుండెపెట్టే గావుకేక" గొంతుదాటి రాదనడం నేటి సంఘానికి అన్వయమైన నూటికి నూరుపాళ్లు వాస్తవభావమే. "కృత్రిమ శ్వాసలతో దొర్లుతున్న వ్యవస్థా శరీరంలో/ సహజ స్వచ్ఛవాయువు సంచారమెపుడో" అని సినారె ఆవేదన అక్షరాల సత్యం. ఈ కృతకవేషభాషల ముసుగుల్ని తొలగించుకుని ముందుకెళ్లడం ఇప్పుడెంతో అవసరం కూడాను.

చిత్రణ శీర్షిక కవితలో...

"ఉన్మాదం సీసాలో దింపి బిరడాబిగించిన
మూడుతలల భూతం కాదు జీవితం.
అగాధస్వప్నంసాచే లోయలబాహువుల్లో
అర్థరహితంగా మూల్గే ఆలాపన కాదు జీవితం"

అంటూ నూరేళ్ల జీవితాన్ని ఇలా అభివ్యక్తం చేస్తాడు.

"రెండు తీరాలనూ నీటికౌగిట్లో పొదుగుకుని
దివారాత్రాలు సాగించే ప్రయాణం జీవితం.
చలికోస్తున్నప్పుడు అలల దుప్పట్లు కప్పుకుని
ఎండకాస్తున్నప్పుడు నురుగులగొడగులు పట్టుకుని
లయలా పయనించే ప్రవాహాన్ని చిత్రించు
అదే జీవితం అయిపోతుంది అక్షరాలా".

మనిషి ఈ లోకంలో ఎలా మసలుకోవాలో, జీవితంలో ఎదురయ్యే అటుపోట్లను ఎదుర్కొని ఏవిధంగా మనుగడ సాగించాలో గురువులా ఉపదేశించడం ఆనందదాయకం, అభినందనీయం. శ్రీశ్రీ మానవుడే నా సందేశం. మనుష్యుడే నా సంగీతమంటే సినారె ప్రగతిశీల మానవత్వం అన్నాడు.

నిజానికిది పరిణతి సాధించిన మానవుడి దృక్పథం.

మనిషిని ప్రేమించి దీవించాలని ఉవ్విళ్లూరిన మహానుభావుడు సినారె దృక్పథం. ఇది మనమంతా చదువ వలసిన సినారె సమున్నత కావ్యం.

బతుకమ్మ

తొమ్మిదిరోజుల బతుకమ్మా పై
అమ్మను కొలిచే బతుకమ్మా
అమ్మా అత్తా అక్కా చెల్లీ
ఆడుతుపాడే బతుకమ్మా

తంగెడు పూవుల బతుకమ్మా
అంగడి పూవుల బతుకమ్మా
బంగరు బంతులు చేమంతులతో
సింగిడి రంగుల బతుకమ్మా

గుమ్మడి పువ్వుల బతుకమ్మా
గునుగు గుత్తులా బతుకమ్మా
పళ్లెం నిండా పువ్వులు పేర్చే
ప్రకృతి పండుగ బతుకమ్మా

పువ్వుల పండుగ బతుకమ్మా
నవ్వుల పండుగ బతుకమ్మా
దివ్వెల వెలుగుల మువ్వపు పాటల
తొవ్వల రవ్వల బతుకమ్మా

సుద్దులు పాడే బతుకమ్మా
ముద్దుగుమ్మలా బతుకమ్మా
సద్దులు పంచీ బతుకమ్మలనూ
చెరువున చేర్చే బతుకమ్మా

పట్టు చీరెల బతుకమ్మా
సొమ్ముల సోకుల బతుకమ్మా
కొప్పులనిండా మల్లెల ఘుమఘుమ
పల్లే పట్నం బతుకమ్మా

– తుమ్మూరి, 9701522234

సమస్యలను స్పర్శించే 'పల్లవి'



మారుతున్న కాలాల్లో సమస్యలను స్పర్శిస్తూ రాసిన కథలు 'పల్లవి' మరికొన్ని కథలు. కథలు, కథానికల ద్వారా సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతల పట్ల ద్వేషాన్ని కలిగించడం సాహిత్య సృజనకారుల ముందున్న కర్తవ్యం. చూసిన సంఘటనలకు మరికొంత ఊహాశక్తిని జోడించి సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా కథలు రాయడం మామూలు విషయం కాదు. కానీ అలాంటి ప్రయత్నం చేసి మంచి రచయిత్రిగా పేరు తెచ్చుకున్నారు డా॥అమరవాది నీరజ. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తెలుగు పూర్తి చేసి ఉపాధ్యాయురాలుగా పనిచేసిన అనుభవం ఉంది. బాలసాహిత్యంతో పాటు పత్రికలలో రచనలు చేస్తున్నారు. వీరు ప్రచురించిన పుస్తకాలకు మంచి ఆదరణ లభించింది. అలాంటి మరో కథల సంపుటి పెద్దలు చదవాల్సిన పుస్తకం 'పల్లవి' మరి కొన్ని కథలు.



యాడవరం
చంద్రకాంత్ గౌడ్
9441762105

'ముఖ్యఅతిథి' కథలో సమాజానికి సేవ చేసేలాంటివారు ఏ పదవి లేకుండా, కష్టసుఖాల్లో పాలు పంచుకొని మనిషిగా ఎదగడమే. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ వారి మనసుల్లో స్థానం సంపాదించాలని, అదే నిజమైన ఆనందమని, ముఖ్యంగా మహిళ సాధికారత గురించి 'ముఖ్య అతిథి' కథలో రచయిత్రి చక్కటి సందేశాన్ని ఇచ్చారు. మరో కథ 'మదర్స్ డే' లో పిల్లలపెంపకంలో కెరీర్ అభివద్ధి కావడం లేదని మానసిక సంఘర్షణకు గురవుతున్న తల్లులను, తమ సంతానం అర్థం చేసుకుని, వారికి అండగా నిలవాలి అనే విషయాన్ని కథలో పాఠకులు తెలుసుకుంటారు. ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన విషయం.

నేటి కాలంలో బంధాలు, అనుబంధాలన్నీ డబ్బుతో కూడుకున్నవే. దీనికి ఎవరూ మినహాయింపు కాదు. పిల్లల్ని కనాలా? వద్దా? ఎప్పుడు కనాలి? ఒక మహిళగా తీసుకున్న నిర్ణయం స్త్రీ హక్కుల సాధనలో కొత్త ఆలోచనలు 'పల్లవి' కథలో ఉదయిస్తుంది. తన భర్త మరణానంతరం తనకు తోడుగా కొడుకుగా భావించి ఒక వ్యక్తి ఆసరా తీసుకుంది. ఇది అపార్థంగా భావించిన కొడుకులు తట్టుకోలేక పోతారు. చివరికి కన్నతల్లి మరణానంతరం అసలు విషయం తెలుసుకుని బాధపడడం.. నీరజ చక్కటి ముగింపు ఇచ్చారు. ఇది ప్రతి ఒక్కరు ఆలోచించ దగ్గ విషయంగా కానవస్తుంది.

కొడుకులను పెంచే విధానంలో తేడాలు, పితృస్వామ్య దుర్మార్గాలను చెప్పే ప్రయత్నం 'పరిశోధన' కథలో కనిపిస్తుంది. పుట్టుకతో వైకల్యం ఉన్న పిల్లల పట్ల తల్లికి ప్రేమ ఎక్కువ. అలాంటి సృష్టించుకున్న తన ప్రపంచాన్ని పెద్ద కొడుకు దూరం చేయడంతో ఆ మాతృమూర్తి ఆవేదనతో తల్లడిల్లుతుంది. ఈ కథ చదివితే వైకల్యం ఎవరిలో ఉందో రచయిత్రి చక్కగా ఆవిష్కరించారు.

సంస్కృతి సాంప్రదాయాలు, మానవత్వపు విలువల పట్ల అవగాహన కల్పించి, ఉన్నతమైన వ్యక్తిత్వం నిర్మాణానికి పునాదులు వేసే కథ 'శ్రీకారం'లో కానవస్తుంది. పదవి విరమణ పొందిన బ్యాంక్ ఆఫీసర్ నాగేంద్ర తన ఇంట్లోనే పిల్లలకు కావాల్సిన బొమ్మలు, పుస్తకాలు, చిన్న చిన్న కుర్చీలతో ఏర్పాటు చేయడం, చుట్టుపక్కల పిల్లలకు ఆటపాటలను నేర్పించడం అందరికి మార్గదర్శకత్వాన్ని చూపెడుతుంది.

ఈ కథల సంపుటిలో మొత్తం 20 కథలు ఉన్నాయి. ప్రతి కథ ఒక ఆణిముత్యముగా ఉంది. తప్పనిసరిగా పెద్దలు ఒకటికి, రెండు సార్లు ఈ కథలను చదవాలనిపిస్తుంది. అంతటి ఆసక్తిని రేకెత్తించారు రచయిత. ప్రతి కథ మనకు తెలిసినట్లే, మన చుట్టుపక్కల జరుగుతున్న సంఘటనల మాదిరిగా అనిపిస్తుంది. వాస్తవికతను జోడించి తన అనుభవాన్ని అంతా జోడించి చక్కటి కథలను అందించడం అభినందనీయమే. ఈ కథలలో సానుకూల దృక్పథం కనిపిస్తుంది. పాఠకులు ఈ కథలను చదివాక, తర్వాత తప్పనిసరిగా తమ ఆలోచన విధానాల్లో ఎంతో మార్పు వస్తుంది. ఇలాంటి కథలను మరెన్నో రచయిత్రి గారు అందించాలని కోరుకుంటూ వారికి అభినందనలు.

పల్లవి, రచన : డా॥అమరవాది నీరజ, పేజీలు : 126, ధర : 150/-
పుస్తక ప్రతులకు: శ్రీమతి ఏ.హైమావతి, 1బి1 బి191/303 సిరి లక్ష్మి ఆర్కేడ్ లా కాలేజీ రోడ్, చిక్కడపల్లి, హైదరాబాద్ 500020

నిర్దయావ్యాపనం



ఆమె
బాలిక కాదు
భారత మాత!
రక్షించండి! రక్షించండి

పాపం!
అమ్మాయి నెత్తుటిసెలైనై స్రవిస్తూ
మీ వాకిలిలో దు:ఖమవుతోంది
మీ తలుపు శబ్దమవుతోంది
మీ గోడ పట్టుకు వేలాడ్తోంది

దారితప్పించ బడ్డ
ఆ భారతమాత
నీ బిడ్డనో నా బిడ్డనో
పాపమంటోళ్ళే లేరే!

తల్లులారా! తండ్రులారా!
ఆ బడిపిల్లా
బిచ్చ మెత్తుకోడానికి రాలే!

కంటి నిండా
అక్షరాలు బుక్కుదామని బయలుదేరింది
నోటి నిండా
పదాలు పుక్కిట పట్టామని బయలుదేరింది

బడికీ బాటసారితనానికీ
మధ్య
మానభక్షకులుంటారని తెలియనితనం!

చిన్నపిల్ల!
అభం శుభం తెలియని భారతమాత!
ఎవడో చెదరగొట్టిన శరీర వస్త్రాల్ని చూసి
అలా బెదురగొట్టకండి
గెదుమకండి
అయ్యో!
ఎక్కడి కెల్తుంది ?
ఎందాక పరుగెడుతుంది?

మనుషులం కదా!
ఇంకెవరు గుండెల్లో దాచుకుంటారు?

ఆ ఒంటి మీద చేయి వేసి
భరోసా ఇవ్వకుంటెమాయె
చేరదీసి
నాలుగు మాటలు చెప్పి
కుదుట పరచకుంటె మాయె
ఇన్ని నీళ్ళిచ్చో
ఇంత బువ్వబెట్టో
ఆ చిన్నారి పొట్టమీది నెత్తుటిరేఖల్ని
తడుముకుంటె మాయె

ఎందుకు తర్మతున్నారు?
అమ్మా నాన్నే కనబడితే
మిమ్మల్ని అమ్మా! అయ్యా! అంటుందా?

చీకిపోయి చీలికలైపోయిన
ఇంటి మీద ఎగుర్తున్న జాతీయజండాలా
చీలికలు పేలికలైన ఒంటి మీది గుడ్డల
భారతమాత!?
మిమ్మల్నేమడుగుతోంది?
ఆమె ఒళ్ళుకప్పుకోడానికే !
ఆ రెండు కాళ్ళ మధ్య నెత్తుటి గంగను
ఆపడానికే!

రెండు గుడ్డలియ్యలేని కరత్వమా?
మనిషితనానికి ఎంత కరువొచ్చింది?
ఇంత దయలేనితనమా!
ఇంత అమానవీయమా!

ఓహో!
స్త్రీలంటే దేవతలని కొలిచే
రాముని వారసత్వపాలనలో కదా!
మనమున్నది.

– వడ్డెబోయిన శ్రీనివాస్

కొడికట్టిన అర్థంలో....


మౌన కెరటమొకటి
ముఖాన్ని ఢీ కొట్టి
మాట రుచి ఎటో కొట్టుకు పోయింది.

గీతలు పడ్డ గొంతులో
కోతపడ్డ శబ్దములో
కొడికట్టిన అర్థంలో

చల్లపడ్డ స్పర్శ
నులివెచ్చని ఊహలో
తలచుకునే తేమలో

తడిసిన కల
వేకువ ఒడ్డుకు కొట్టుకొచ్చి
రాతి ముద్దగా మారింది..

– శ్రీ సాహితి, 9704437247



సాహితీ వార్తలు

అన్నవరం దేవేందర్ 'సంచారం' ఆవిష్కరణ

ఈ నెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు అన్నవరం దేవేందర్ కొత్త రచన ' సంచారం' యాత్రా వ్యాసాల గ్రంథం విడుదలవుతుంది. కరీంనగర్ లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ లో నగునూరి శేఖర్ అధ్యక్షతన సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జీవి శ్యాంప్రసాద్ లాల్, బి .ఎస్ రాములు, స్వర్ణ కిలారి, గులాబీల మల్లారెడ్డి, గాజోజు నాగభూషణం, నంది శ్రీనివాస్, పొన్నం రవిచంద్ర, అంజయ్య, బూర్ల వెంకటేశ్వర్లు, కుమార్ అతిథులుగా పాల్గొంటారు.

– కూకట్ల తిరుపతి, 99492 47591

ఏ భాష నీది ఏమి వేషమురా
ఈ భాష ఈ వేషమెవరి కోసమురా
ఆంగ్లమందున మాటలనగానే
ఇంత కుల్కెదవెందుకురా
తెలుగువాడివై తెలుగు రాదనుచు
సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా
అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు
సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా!

– కాళోజీ

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@ gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

నేడు జనగామకు రానున్న సీఎం కేసీఆర్

- గులాబీ కండువా కప్పుకోనున్న పొన్నాల



నవతెలంగాణ-జనగామ

నేడు జనగామ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ రానున్నారు. రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో బీఆర్ఎస్ పార్టీ ప్రచార పర్వానికి శంఖారావం పూరించారు. అందులో భాగంగానే జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణమవుతున్న గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఈ సభలో మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకోనున్నట్టు సమాచారం. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సీనియర్ నాయకులు జల్లి సిద్ధయ్య దగ్గరుండి చూస్తున్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని మంత్రులు, నాయకులు కోరుతున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..

- రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ దేవ్‌సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకన్న
- మంత్రి కేటీఆర్ సమక్షంలో ..



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా బీఆర్ఎస్‌లో బలమైన నాయకులు చేరుతుండటంతో పార్టీ బలం పెంచే పనిలో నేతలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా రెండేండ్లుగా స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించుకొని నిత్యం ప్రజల్లో తిరుగుతూ విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యోపకరణాలు పంపిణీ చేసిన రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్ సింగ్ ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు ఈర్ల వెంకన్న అలియాస్ కోళ్ల వెంకన్న సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, రెడ్కో ఛైర్మెన్ ఏరువా సతీష్‌రెడ్డి, రోడ్లు భవనాల కార్పొరేషన్ సంస్థ ఛైర్మెన్ మెట్టు శ్రీనివాస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్.. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ములుగు జిల్లా ప్రజలపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అత్యధిక ప్రేమ ఉందని, అందుకే 2018లో అభ్యర్థి ఓడినా ములుగును జిల్లాగా చేసి అభివృద్ధి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపునకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : రిటైర్డ్ కమిషనర్ దేవ్ సింగ్, కోళ్ల వెంకన్న

బీఆర్ఎస్ నేతృత్వంలోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్‌లో చేరిన రిటైర్డ్ కమిషనర్ దేవ్ సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు కోళ్ల వెంకన్న తెలిపారు. గతంలో మంత్రి చందూలాల్ హయాంలో జరిగిన అభివృద్ధి తరువాత మళ్లీ కేసీఆర్ చొరవతోనే జిల్లాగా ఏర్పడి ఇక్కడి ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో తెలుస్తోందన్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతోనే బీఆర్ఎస్‌లో చేరినట్టు ప్రకటించారు. అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని, అందుకు సర్వశక్తులా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ తనయుడు ధరమ్ సింగ్, సీనియర్ నాయకులు పోమా నాయక్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు, ఓడీసీఎంఎస్ వైస్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో తండ్రి, కొడుకు మృతి

- ఓ శునకం మృత్యువాత
- గజ్వేల్ మండలం జాలిగామాలో ఘటన

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



(ఫైల్)

పొలం వద్ద కరెంట్ షాక్ తగిలి మూడు ప్రాణాలు విగత జీవులుగా మారాయి. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామాలో ఆదివారం ఉదయం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుమ్మరి కనకయ్య (50) రోజు మాదిరిగానే ఆదివారం ఉదయాన్నే పొలం పనుల నిమిత్తం తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లాడు. పొలం వద్ద తెగిపడి ఉన్న కరెంట్ తీగలను గమనించకుండా పొలంలో దిగాడు. తెగి పడిన కరెంట్ తీగలను గమనించకపోవడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పొలం పనులు కోసం వెళ్లిన తండ్రి ఇంటికి రాకపోవడంతో ఆయన పెద్దకుమారుడు భాస్కర్, చిన్నకుమారుడు కరుణాకర్ పొలం వద్దకు వెళ్లి కేకలేశారు. ఎక్కడా కనిపించకపోవడంతో భాస్కర్ తనతో ఉన్న శునకంతో సహా పొలం వైపు వెతికేందుకు వెళ్లారు. కాగా, పక్క పొలంలోకి వెళ్లి వెతుకుతున్న కరుణాకర్‌కు పెద్దగా అరుపు వినపడటంతో పొలం వైపు చూడగా.. ప్రమాదవశాత్తు అన్న భాస్కర్ (28), శునకం కరెంట్ షాక్‌కు గురి కావడం గమనించాడు. కరుణాకర్ వెంటనే వేరే వారికి సమాచారం ఇచ్చి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపేయించారు. అప్పుడు వెళ్లి చూడగా తండ్రి కనకయ్య, కొడుకు భాస్కర్, వారితో వచ్చిన శునకం అక్కడికక్కడే మృతి చెందారు. ఒకే ప్రమాదంలో తండ్రి, కుమారుడు మృతి చెందడం పలువురిని కంటతడి పెట్టించింది. కాగా విషయం తెలుసుకున్న గజ్వేల్ విద్యుత్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వృత్తిదారుల సమస్యలు చేర్చాలి

- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



వృత్తిదారుల సమస్యలు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి రాజు నరేష్,పైళ్ల ఆశయ్య నాయకులు కె వెంకటేశ్,మిర్యాల గోపాల్ ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక కమిటీ ఛైర్మెన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. రజకవృత్తిదారులకు సామాజిక భద్రత కోసం రక్షణ చట్టం, రజక ఫెడరేషన్‌కు ప్రతిఏటా రూ.500 కోట్లు, పాలకవర్గం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 50 ఏండ్లు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పెన్షన్ ,మోడ్రన్ దోబీఘాట్లకు స్థలాలు, సోలార్ పవర్ ఏర్పాటు, లాండ్రీ వర్కర్లకు మోపెడ్ వాహనాలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన జీ.వో అమలు చేయాలని కోరారు. స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లలో వర్గీకరణ చేయాలనీ, తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

వెబినార్‌లో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్

- నిధుల కోత..పడిపోతున్న పనిదినాలు
- సామాజిక తరగతుల్లో పెరుగుతున్న కొనుగోలు శక్తి
- తట్టుకోలేని ఆధిపత్య భావాజాలకులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గతంలో ఎన్నడూ లేని విధంగా నిధుల కొరతను ఎదుర్కుంటున్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎస్వీకే మేనేజింగ్ ట్రస్ట్ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయంతో 'గ్రామీణ ఉపాధికి నిధుల కోత-పర్యవసానాలు' అంశంపై వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి క్రమంగా నిధుల కోత విధిస్తున్నదని వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎవరికి ఇష్టమొచ్చిన రీతిలో వారు మార్చటానికి వీలు లేదని చెప్పారు. కానీ..మోడీ సర్కార్ జీవోలతో చట్ట విరుద్ధ నిర్ణయాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇది ఒక చట్టమనీ, పథకం కాదని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే వారు ఎవరైనా పని అడిగితే కల్పించాలని చట్టం చెబుతున్నదన్నారు. ఈ విషయంలో బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. ఈ చట్టం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతులకు చెందిన వారికి ఉపయోగపడుతున్నదనీ, దీంతో వారిలో ఎంతో కొంత ఆర్థిక వెసులుబాటు వచ్చిందని అన్నారు. తద్వారా కొనుగోలు శక్తి పెరిగిందనీ, బేరసారాలు చేయటమేగాక, ఆత్మగౌరవంతో బతుకుతున్నారని చెప్పారు. పెత్తందార్లకు ఇది గిట్టటం లేదన్నారు. అగ్రకుల, ఆధిపత్య భావాజాలకులకు కొమ్ముకాయటమే ఆర్ఎస్ఎస్, బీజేపీ లక్ష్యమన్నారు. అందుకే పేదలు ఆత్మగౌరవంతో బతకటాన్ని జీర్ణించుకోలేక పోతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు చట్ట విరుద్ధమైన నిబంధనలు పెడుతున్నాయన్నారు. రెండు సార్లు సంతకాలు పెట్టాలనీ, అధార్‌తో లింక్ చేయాలనీ, రోజు కూలీ అనీ, కులాల వారిగా గ్రూపులు ఏర్పాటు చేయటంలాంటి పద్ధతులను కేంద్రం ప్రవేశ పెడుతున్నదని చెప్పారు. మరో పక్క నిధుల కేటాయింపులో కోత విధిస్తున్నదన్నారు. రూ. 43లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.1.60కోట్లు కేటాయించాల్సి ఉండగా..రూ. 60వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నదని చెప్పారు. దీంతో క్రమంగా పనిదినాలు తగ్గిపోతున్నాయన్నారు. సుమారు 100 కోట్ల పనిదినాలు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పనిదినాలను 200రోజులకు పెంచాలన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ. 600 వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఈ చట్టాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. 50రోజులు అదనంగా పనికల్పించాలనీ, రూ.100 అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని ఉల్లంఘనపై న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలని కోరారు.

శాంతి కోసం ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి

పాలస్తీనా- ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు చర్యలు తీసుకోవాలి

- మోడీ తీరు అలీన విధానానికి విరుద్ధం : అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘం.



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇజ్రాయిల్-పాలస్తీనా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని నివారించాలనీ, శాంతిస్థాపనకు ఐక్యరాజ్య సమితి క్రియాశీలక పాత్ర పోషించాలని పలువురు నాయకులు కోరారు. ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ (ఐప్సో) ఆధ్వర్యంలో ప్రేంపావని అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో సమావేశం నిర్వహించారు. ఐప్సో జాతీయ నేత కె.యాదవరెడ్డి, జాతీయ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్, రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.నాగేశ్వర రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ సమత, అనూష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇజ్రాయిల్‌లోని సాధారణ పౌరులపై హమాస్ దాడి చేయడాన్ని ఖండించారు. పాలస్తీనా స్వతంత్రదేశంగా బతికే హక్కును కాలరాస్తున్న ఇజ్రాయిల్ తీరును తప్పుపట్టారు. అమెరికా యుద్ధకాంక్ష, ఆయుధాల అమ్మకం కోసం చేస్తున్న కుట్ర, అమెరికా ఆర్థిక వ్యవస్థను యూదుల కనుసన్నల్లో ఇజ్రాయిల్‌కు వత్తాసు పలుకుతున్నదని విమర్శించారు. మొదట్నుంచి భారతదేశం అలీన విధానానికి కట్టుబడి ఉందనీ, దాన్ని కాదనీ 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటించిన తొలి ప్రధాని మోడీ అని తెలిపారు. మోడీ ప్రకటన మన దేశ ప్రజల మనోభావాలను కూడా గాయపరిచిందని తెలిపారు. గతంలో అదే పార్టీకే చెందిన అగ్రనేత వాజ్‌పేయ్ పాలస్తీనా హక్కులు కాపాడబడాలని మద్దతు ప్రకటించారని తెలిపారు. కేవలం ముస్లీంల పట్ల ఉన్న ద్వేషంతోనే మోడీ ఇజ్రాయిల్‌కు మద్దతు తెలిపారని తప్పుపట్టారు. ఇస్లామిక్ దేశాల్లోని ఆయిల్ నిల్వల కోసమే అమెరికా తాపత్రయమని చెప్పారు. ఇజ్రాయిల్ నిఘా వ్యవస్థ బలమైనదనీ, దాని కన్నుగప్పి ఐదు వేల రాకెట్ లాంఛర్లు గాజా స్ట్రిప్ వంటి చిన్న ప్రాంతంలోకి ఎలా వచ్చాయనే సందేహాలు నెలకొన్నాయని తెలిపారు. యుద్ధం ప్రారంభమైన తీరు కేవలం హమాస్‌కు మాత్రమే పరిమితమైనట్టుగా లేదనీ, దీని వెనుక అంతర్జాతీయ కుట్ర ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. పాలస్తీనీయులకు వారి దేశాన్ని అప్పగించాల్సిన అవసరముందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ సైతం పాలస్తీనా దేశాన్ని పాలస్తీనియులకు చెందాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్టు గుర్తుచేశారు. అమెరికా ఏది శాసిస్తే అదే చేస్తామన్నట్టుగా ఐక్యరాజ్య సమితి వ్యవహరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

కొంత మంది ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్‌లు స్వతంత్రంగా వ్యవహరించేందుకు ప్రయత్నించారని గుర్తుచేశారు. అన్ని రకాల సమస్యలకు యుద్ధమే కారణమనీ, తక్షణం యుద్ధనివారణ చర్యలు కొనసాగాలని కోరారు. ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యలను తట్టుకోలేక పీఎల్ఓ నుంచి విడిపోయి హమాస్ తీవ్రంగా తయారైందన్నారు. యుద్ధాన్ని ప్రోత్సహించే సంస్థలు పూర్తిగా తొలగిపోవాలని ఆకాంక్షించారు.

గాజాస్ట్రిప్‌లో కనీస అవసరాలైన విద్యుత్, నీరు దొరకకుండా చేయడం దారుణమని ఖండించారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ప్రాతినిథ్యం వహిస్తున్న లికుడ్ పార్టీ అంత దుర్మార్గమైన పార్టీ మరొకటి లేదన్నారు. సామాన్య యూదులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

రాజ్యలక్ష్మి మృతికి సీపీఐ(ఎం) నివాళి

- మాజీ ఎంపీ వాసుదేవ ఆచార్యకు పరామర్శ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ ఎంపీ వాసుదేవ ఆచార్య సతీమణి రాజ్యలక్ష్మి ఆచార్య మృతికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు కె.నాగలక్ష్మి, సీఐటీయూ నాయకులు దేవిరెడ్డి, అశోక్, ప్రసాద్ తదితరులు వాసుదేవ ఆచార్య, ఇతర కుటుంబ సభ్యులను ఆదివారం హైదరాబాద్‌లోని యాప్రాల్‌లో పరామర్శించారు. రాజ్యలక్ష్మి ఆచార్యతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఆమె పార్టీ కార్యకర్తలతో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని గుర్తుచేశారు. ఆమె ఈ నెల 13వ తేదీన మరణించిన విషయం విదితమే. కార్మిక వర్గ పోరాటంలో కీలక భూమిక పోషించి పశ్చిమ బెంగాల్‌లో బంకురా నియోజకవర్గం నుంచి వాసుదేవ ఆచార్య 9 సార్లు సీపీఐ(ఎం) నుంచి ఎంపీగా గెలుపొందారు. ఆయన సతీమణే రాజ్యలక్ష్మి. ఆమె హైదరాబాద్‌లో 30 ఏండ్ల నుంచి ఉంటూ డీఏవీ స్కూల్‌లో చాలా కాలం పాటు టీచర్‌గా పనిచేశారు. దీంతో పలు స్కూళ్లలోనూ సేవలందించారు. తదనంతరం యాప్రాల్‌లో వారి కుమారుడు, ఇద్దరు కుమార్తెలతో ఉన్నారు. అక్కడే ఉంటూ ఈ నెల 13న అనారోగ్యంతో పరిస్థితి విషమించి మరణించారు.

ప్రశ్నలని సంధించేది దివాకరాచారి కవిత్వం

మనుషులమై బ్రతకాలి పుస్తకావిష్కరణలో ప్రముఖ కవి కె.శివారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలకు ఉపయోగపడేది, జీవితం నుంచి గ్రహించిన విషయాలతో పాటు ప్రశ్నలని సంధించే కవిత్వం దివాకరాచారిదని ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కె.శివారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన సభలో కె.దివాకరాచారి కవితా సంపుటి 'మనుషులమై బ్రతుకాలి' ని శివారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనుషులమై మనం బ్రతకాలి అని కవులు స్పష్టం చేస్తున్నారన్నానీ, దివాకరాచారి ఆ బాధ్యత భుజాన వేసుకుని నడుస్తున్నారని అభినందించారు. అధ్యక్షత వహించిన ఆనందాచారి మాట్లాడుతూ మానవ సంబంధాలు ఎంత రంధి పడుతున్నాయో తెలియజేసే పుస్తకమే మనుషులమై బ్రతకాలి అని అన్నారు. ప్రముఖ రచయిత, పాలపిట్ట సంపాదకులు గుడిపాటి మాట్లాడుతూ వృత్తిరీత్యా జంతుశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసిన దివాకరాచారి నిత్య చైతన్యశీలి అయిన సామాజిక విశ్లేషకుడు అని కొనియాడారు. ప్రముఖ విమర్శకురాలు పి.జ్యోతి మాట్లాడుతూ ఆయన కవిత్వంలో వస్తువైవిధ్యం అపారమన్నారు. మహిళల మీద గౌరవంతో, ప్రేమతో రాసిన కవితలు ఈ కవితా సంపుటిలో చాలా ఉన్నాయనీ, అమ్మ - భార్య - కూతురు- మనవరాలు మీద సృజించిన కవితలలో సున్నితత్వం ఉందని ప్రశంసించారు. నాలుగు తరాల మహిళల పట్ల కరుణ రసాత్మక హృదయంతో స్పందించారని తెలిపారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తంగిరాల చక్రవర్తి మాట్లాడుతూ దివాకరాచారి కవిత్వంలో సమాజంపై, రైతులపై ఉన్న ప్రేమ తోపాటు, ప్రశ్నించేతత్వం కన బడుతుతున్నదన్నారు. సాహితి రాష్ట్ర నాయకులు అనంతోజు మోహన్ కృష్ణ మాట్లాడుతూ కరోనా కాలంలో విస్తృతంగా కవిత్వం రాయడం ద్వారా దివాకరాచారి తమకు పరిచయమయ్యారని తెలిపారు. ఆయన కవిత్వంలో ఉన్న అభ్యుదయ కోణం అందర్నీ ఆకట్టుకుందనీ, ఆలోచింపజేసేలా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ కవులు డివి సుబ్బారావు, అబ్దుల్ రాజా హుసేన్, దాసరి మోహన్, కె.వంశీధర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి బోర్డుకు కృషి చేయాలి

- కాంగ్రెస్ మ్యాని ఫెస్టో ఛైర్మెన్‌కు గిరిజన సంఘాల వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తండాల అభివృద్ధి బోర్డుకు కృషి చేయాలనీ, గిరిజన డిక్లరేషన్‌లోని 26అంశాలను పరిగణలోకి తీసుకుని తమ సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేర్చాలని ఆ కమిటీ ఛైర్మెన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సంఘం నాయకులు రామ్‌కుమార్‌లతో కూడిన ప్రతినిధి బృందం ఆయనకు గిరిజన డిక్లరేషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గిరిజన తెగలకు సంబంధించిన డిమాండ్లను ప్రతిబింబించే విధంగా ఈ గిరిజన డిక్లరేషన్ ఉన్నదనీ,వీటిని కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి మ్యానిఫెస్టోలో చేర్చే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇంటి స్థలాలు చేర్చాలి

- డీజేహెచ్ఎస్ ప్రతినిధులకు రేవంత్ హామీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జర్నలిస్టుల ఇంటి స్థలాల అంశాన్ని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టే అంశాన్ని పరిశీలిస్తామనీ, ఈ విషయాన్ని శ్రీధర్‌బాబు నేతృత్వంలోని మ్యానిఫెస్టో కమిటీకి నివేదిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు డెక్కన్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) అధ్యక్షులు బొల్లోజు రవి, ఉపాధ్యక్షులు మరిపాల శ్రీనివాస్, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు జి.ప్రతాప్‌రెడ్డి, దండ రామకృష్ణ, సభ్యులు క్రాంతి తదితరులు ఆదివారం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని చేర్చాలని ఆయన్ను కోరారు. ఈ సందర్భంగా డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు 300 గజాల ఇంటి స్థలం కేటాయించాలనీ, జర్నలిస్టులు ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వమే రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందిన జర్నలిస్టులకు నెలకు రూ. 10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించేలా ఉత్తర్వులు జారీ చేయాలనీ, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి హెల్త్ స్కీం అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు పట్ల కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపినట్టు సొసైటీ ప్రతినిధులు వెల్లడించారు.

ప్రజల చెవుల్లో గులాబీ పువ్వులు :జి. కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గత ఎన్నికల హామీలను విస్మరించిన సీఎం కేసీఆర్, ప్రస్తుతం కొత్త మ్యానిఫెస్టోతో ప్రజల చెవుల్లో గులాబీ పువ్వులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల సంపద పెంచుతామని అధికారంలో వచ్చిన కేసీఆర్ రాష్ట్రంలో అవినీతిని పెంచి పోషించారని ఆరోపించారు. బెస్ట్ చీటింగ్ పాలసీ, బెస్ట్ డ్రింకింగ్ పాలసీ అమలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తుంటే కేసీఆర్ అంతకు మించి అబద్ధపు హామీలతో అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య హైదరాబాద్ చుట్టూ నాలుగు కార్పొరేట్ తరహా ఆస్పత్రులు, దళితులకు మూడెకరాల భూమి, ఇలా ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని కేసీఆర్‌ను ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇస్తానన్న ఇండ్ల స్థలాలు ఏమయ్యాయని నిలదీశారు. మూసీ నది ప్రక్షాళన ఏమైందని నిలదీశారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. నమ్మించడం, వంచించడం కేసీఆర్‌కు అలవాటేనని విమర్శించారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి కనీసం 300 మందికి కూడా గృహలక్ష్మి ఇవ్వలేని అసమర్థత ప్రభుత్వం ఉందన్నారు. దళితబంధు రెండో విడతలో లక్షా 30 వేల మందికి ఇస్తామని చెప్పి 162 మందికి కూడా ఇవ్వలేదని విమర్శించారు. 2014,2018 ఎన్నికల మ్యానిఫెస్టోలు చెల్లని రూపాయలుగా మిగిలిపోయాయనీ, కేసీఆర్ బూటకపు హామీలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు ఇప్పుడు లేరని చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు వ్యతిరేకమా?

- మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదు
- సమస్యలపై పోరాటం కొనసాగుతుంది :- టీడబ్ల్యూజేఎఫ్.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు విడుదల చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.అధికార బీఆర్ఎస్ పార్టీ జర్నలిస్టులకు పూర్తి వ్యతిరేకం అన్న విషయం ఈ మ్యానిఫెస్టోతో స్పష్టమైందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఎలాంటి హామీ ఇవ్వకుండా కేవలం అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులకు సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ ఇస్తామనడం, ఆరోగ్య రక్ష కింద వైద్య సదుపాయం కల్పిస్తామని చెప్పడం సిగ్గు చేటనీ, ఇది జర్నలిస్టులను మరింత అవమానించినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పదేండ్లుగా పోరాటం చేస్తుంటే పట్టించుకోవడం లేదనీ, ఇండ్ల స్థలాలిచ్చే ఉద్దేశం సీఎం కేసీఆర్‌కు లేదన్న విషయం స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ జర్నలిస్టులకు చేసిందేమీ లేకపోగా అవమానాలు, ఛీత్కారాలు మిగిలాయని వాపోయారు. తొమ్మిదేండ్లుగా జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. గత ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలను మ్యానిఫెస్టోలో చేర్చి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ బుట్టదాఖలైందని తెలిపారు. ప్రభుత్వం పట్ల తెలంగాణ జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు.



సమాచార హక్కు చట్టాన్ని అమోదించిన రాష్ట్రపతి

డాక్టర్ అలీ సార్,
9494228002
భారత రాజ్యాంగ నిపుణులు



1. ప్రపంచంలో మొదటిసారిగా సమాచార హక్కును ప్రవేశపెట్టిన దేశం ఏది?
   1. ఫ్రాన్స్ 2. కెనడా 3. స్వీడన్ 4. ఐర్లాండ్
2. సమాచార హక్కు చట్టం ఎప్పటి నుండి అమల్లోకి వచ్చింది?
   1. 15.06.2005 2. 15.06.2004
   3. 15.08.2005 4. 12.10.2005
3. మన దేశంలో సమాచార హక్కు చట్టం రూపొం దించిన తొలి రాష్ట్రం తమిళనాడు కాగా రెండవ రాష్ట్రం ఏది?
   1. గోవా 2. కేరళ
   3. గుజరాత్ 4. ఉత్తరప్రదేశ్
4. కేంద్ర సమాచార కమీషన్‌లో ప్రధాన కమీషనర్ ను, ఇతర కమీషనర్‌లను నియమించువారు ఎవరు?
   1. ప్రధానమంత్రి 2. ఎలక్షన్ కమీషన్
   3. పార్లమెంట్ 4. రాష్ట్రపతి
5. కేంద్రసమాచార కమీషన్‌లోని ప్రధాన కమీషన్, ఇతర కమీషనర్‌ల గురించి క్రింది వాటలో సరైనవి ఏవి?
   ఎ. వీరి జీతభత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది.
   బి. వీరి రాజీనామాలను రాష్ట్రపతికి సమర్పిస్తారు
   సి. వీరి పదవీకాలం కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తుంది
   1. ఎ మాత్రమే 2. బి, సి
   3. ఎ, బి, సి 4. ఎ, బి
6. క్రింది వాటిలో సమాచార హక్కు చట్టం పరిధిలోకి రాని అంశాలు ఏవి?
   1. విదేశాలతో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందాలు
   2. దేశ రక్షణకు సంబంధించిన అంశాలు
   3. కేంద్రప్రభుత్వం రాష్ట్రపతికి ఇచ్చే సలహాలు
   4. పైవన్నీ
7. సమాచారం కోరే వ్యక్తి / దరఖాస్తుదారునికి కమీ షన్ ఎన్ని రోజుల లోపు సమాచారం ఇవ్వాలి.
   1. 40 రోజులు 2. 30 రోజులు
   3. 10 రోజులు 4. 14 రోజులు
8. 1966 లో సమాచార హక్కును ఏ దేశం ప్రవేశపెట్టింది?
   1. కెనడా 2. భారత్ 3. అమెరికా 4. రష్యా
9. మనదేశంలో సమాచార స్వేచ్ఛా చట్టాన్ని ఏ ప్రధాన మంత్రి కాలంలో రూపొందించారు?
   1. పి.వి. నరసింహారావు 2. అటల్ బిహారి వాజ్‌పేయ్
   3. మన్మోహన్ సింగ్ 4. దేవేగౌడ
10. సమాచార హక్కు చట్టంపై ఆమోద ముద్ర వేసిన రాష్ట్రపతి ఎవరు?
    1. కె.ఆర్. నారాయణ్ 2. అబ్దుల్ కలాం
    3. ప్రతిభాపాటిల్ 4. ప్రణబ్ ముఖర్జీ
11. కేంద్ర సమాచార కమీషన్ లోని కమీషనర్ & ప్రధాన కమీషనర్‌లను స్క్రీనింగ్ కమిటి సూచ నల మేరకు నియమిస్తారు. కాగా ఈ కమిటీ లోని సభ్యులను క్రింది వారిలో గుర్తించండి.
    ఎ.ప్రధానమంత్రి బి. క్యాబినెట్ మంత్రి
    సి. స్పీకర్ డి. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు
    1. ఎ, సి మాత్రమే 3. ఎ, బి, సి
    3. ఎ, బి, డి 4. ఎ, బి, సి, డి
12. సమాచారం కోరే వ్యక్తి జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించినది అయితే ఆ దరఖాస్తు దారునికి ఎంత సమయంలోపు సమాచారం ఇవ్వాలి.
    1. 3రోజులు 2. 24 గంటలు
    3. 48 గంటలు 4. 10 రోజులు
13. క్రింది ఏయే సందర్భాల్లో సమాచార అధికారికి శిక్ష విధించబడుతుంది.
    1. సమాచారం ఇవ్వడంలో జాప్యం చేసినపుడు
    2. దరఖాస్తు తీసుకోవడానికి తిరస్కరించినపుడు
    3. కోరిన సమాచారాన్ని పూర్తిగా తొలగించినపుడు
    4. పైవన్నీ
14. సమాచారం కోరే వ్యక్తి దరఖాస్తును పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ తిరస్కరించినట్లయితే ఆ అధికారిపై ఎన్నిరోజుల లోపు పై అధికారికి ఫిర్యాదు ఇవ్వాలి.
    1. 30 రోజులు 2. 60 రోజులు
    3. 14 రోజులు 4. 90 రోజులు
15. మనదేశంలో బ్రిటీష్ పరిపాలనా కాలంలో అధికార రహస్యాల చట్టాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
    1. 1909 2. 1923 3. 1919 4. 1947
16. క్రింది వాటిలో సరైన అంశం/ అంశాలు గుర్తించండి.
    1. కేంద్రసమాచార కమీషన్ లో ఎంపి మరియు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను నియమించరాదు
    2. స్క్రీనింగ్ కమిటీలోని క్యాబినెట్ మంత్రిని ప్రధాని నిర్ణయిస్తారు.
    3. 1, 2 4. ఏదీకాదు
17. కేంద్ర సమాచార కమీషన్‌లోని ప్రధాన & ఇతర కమీషనర్ల పదవీకాలం
    1. 5 సంవత్సరాలు లేదా 62 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
    2. 6 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
    3. 6 సంవత్సరాలు లేదా 62 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
    4. 5 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
18. ప్రభుత్వాలు తమ పనితీరుకు సంబంధించిన సమాచారాన్ని తప్పనిసరిగా ప్రజలకు అందిం చాలని ప్రాథమిక హక్కులలో అది అంతర్గతంగా ఉంటుందని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు నిచ్చింది
    1. కామన్ కాజ్ Vs UOI
    2. రాజ్‌నారాయన్ Vs ఇందిరాగాంధీ
    3. XL వియర్స్ Vs UOI
    4. కృష్ణ కుమార్ Vs బీహార్
19. 2010 లో సిజెఐ కార్యాలయం కూడా ఆర్‌టిఐ పరిధిలోకి వస్తుందని ఏ హైకోర్టు తీర్పునిచ్చింది.
    1. ఢిల్లీ హైకోర్టు 2. అలహాబాద్ హైకోర్టు
    3. కోల్‌కతా హైకోర్టు 4. ముంబయి హైకోర్టు
20. రాష్ట్ర సమాచార కమీషన్ లోని ప్రధాన, ఇతర కమీషనర్‌లను తొలగించునది ఎవరు?
    1. రాష్ట్రపతి 2. గవర్నర్
    3. ప్రధానమంత్రి 4. సుప్రీంకోర్టు
21. ఆంధ్రప్రదేశ్ తొలి ప్రధాన సమాచార కమీషనర్ ఎవరు?
    1. రాజాసదారాయ్ 2.జీన్నత్ హుస్సేన్
    3. మహబూబ్ బాషా 4. చరణ్‌దాస్ అర్హ
22. తెలంగాణ సమాచార కమీషన్ ఏ సంవత్సరంలో ఏర్పాటయ్యింది?
    1. 2017 2. 2015 3. 2005 4. 2004
23. మొదటి కేంద్ర ప్రధాన సమాచార కమీషనర్ ఎవరు?
    1. వైకే సిన్హా 2. వజహత్ హబీబుల్లా
    3. జన్నత్ హుస్సేన్ 4. చరణ్‌దాస్ అర్హ
24. రాష్ట్ర సమాచార కమీషన్‌లోని ప్రధాన , ఇతర కమీషనర్ల పదవీకాలాన్ని నిర్ణయించేది?
    1. కేంద్రప్రభుత్వం 2. రాష్ట్రప్రభుత్వం
    3.రాష్ట్రపతి 4. గవర్నర్
25. ప్రస్తుత కేంద్ర ప్రధాన సమాచార కమీషనర్ ఎవరు?
    1. దీపక్‌సాధు 2. సురేష్ చంద్ర
    3. వైకె సిన్హా 4. రేఖాశర్మ
26. అంబుడ్స్‌మన్ అనే పేరుతో లోక్‌పాల్‌ను పోలిన నిఘా సంస్థను ఏర్పాటు చేసిన మొట్టమొదటి దేశం ఏది?
    1. ఫిన్‌లాండ్ 2. స్వీడన్
    3. నార్వే 4. డెన్మార్క్
27. లోక్‌పాల్ చైర్మన్, సభ్యులను నియమించునది ఎవరు?
    1. ప్రధానమంత్రి 2. రాష్ట్రపతి
    3. పార్లమెంట్ 4. సుప్రీంకోర్టు
28. లోక్‌పాల్ తమ నివేదికను ఎవరికి సమర్పిస్తారు?
    1. పార్లమెంట్ 2. రాష్ట్రపతి
    3. ప్రధానమంత్రి 4. న్యాయశాఖమంత్రి
29. లోక్‌పాల్, లోకాయుక్త ఎప్పటి నుండి అమల్లోకి వచ్చినవి.
    1. 17-12-2013 2. 16-01-2013
    3. 16-01-2014 4. 17-12-2014
30. మొదటిసారి ఎన్నవ లోక్‌సభలో లోక్‌పాల్ బిల్లు ప్రవేశపెట్టారు?
    1. నాలుగవ 2. ఐదవ 3. ఆరవ 4. ఏడవ
31. లోక్‌పాల్ చైర్మన్ లేదా సభ్యులుగా నియమించ బడే వ్యక్తికి ఉండాల్సిన అర్హతలు ఏవి?
    ఎ. 45 సంవత్సరాలు ఉండాలి
    బి. సుప్రీంకోర్టు న్యాయమూర్తి
    1. ఎ మాత్రమే 2. ఎ, బి
    3. బి మాత్రమే 4. ఏదీకాదు
32. లోక్‌పాల్ చైర్మన్, ఇతర సభ్యులను నియమించే ఎంపిక కమిటీలో ఎంతమంది సభ్యులుంటారు?
    1. 8 2. 9 3.5 4.4
33. లోక్‌పాల్ చైర్మన్ ఎవరు? పదవీకాలమెంత?
    1. 5 సంవత్సరాలు లేదా 70 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది.
    2. 6 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
    3. 5 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
    4. 6 సంవత్సరాలు లేదా 70 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
34. లోక్‌పాల్ తన దర్యాప్తును ఎన్నిరోజుల్లో పూర్తి చేయాలి?
    1. 10 రోజులు 2. 45 రోజులు
    3. 90 రోజులు 4. 60 రోజులు
35. క్రింది వాటిలో సరైనవి గుర్తించండి.
    ఎ. లోక్‌పాల్‌కు సివిల్ కోర్టు హోదా ఉంటుంది
    బి. లోక్‌పాల్ చైర్మన్‌కు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమానంగా జీతభత్యాలు ఉంటాయి
    1. బి మాత్రమే 2. ఎ మాత్రమే
    3. ఎ, బి 4. ఏదీకాదు
36. లోక్‌పాల్, లోకాయుక్త బిల్లుపై ఆమోద ముద్ర వేసిన రాష్ట్రపతి
    1. అబ్దుల్ కలాం 2. ప్రణబ్ ముఖర్జీ
    3. ప్రతిభాపాటిల్ 4. రామ్‌నాథ్ కోవింద్
37. క్రింది వాటిలో లోక్‌పాల్ పరిధిలోకి రాని అంశాలను గుర్తించండి.
    ఎ. ప్రధానమంత్రి విదేశాలతో కుదుర్చుకున్న ఒప్పందాలు
    బి. జాతీయ భద్రత, ప్రజాభద్రతకు సంబంధించిన ప్రధాని తీసుకున్న నిర్ణయాలు
    సి. విచారణ సంస్థలు
    1. ఎ, బి, సి 2. ఎ, బి 3. బి, సి 4. ఏదీకాదు
38. మొట్టమొదటి లోక్‌పాల్ చైర్మన్ ఎవరు?
    1. ఆర్‌కె జైన్ 2. పినకి చంద్రఘోష్
    3. అభిలాష కుమారి 4. ప్రదీప్ కుమార్ మహంతి
39. లోక్‌పాల్ అనేది ఏ భాషా పదం?
    1. సంస్కృతం 2. లాటిన్
    3. ఫ్రెంచ్ 4. గ్రీకు
40. కేంద్రస్థాయిలో లోక్‌పాల్, రాష్ట్ర స్థాయిలో లోకాయుక్తకు ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ ఏదీ?
    1. వర్మ కమిటి 2. సర్కారియా కమిటీ
    3. రాజ్ మన్నార్ కమిటి 4. సంతానం కమిటి
41. లోక్‌పాల్ బిల్లును రెండవ సారి ఏ లోక్‌సభ కాలంలో ప్రవేశపెట్టారు?
    1. 7వ లోక్‌సభ 2. 4వ లోక్‌సభ
    3. 5వ లోక్‌సభ 4. 8వ లోక్‌సభ
42. క్రింది వాటిలో లోకాయుక్త పరిధిలోకి వచ్చే అంశాలు.
    ఎ. సహకార సంఘం అధ్యక్షులు బి. ముఖ్యమంత్రి
    సి. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు
    డి. శాసన సభ్యులు
    1. ఎ, బి, డి 2. బి, సి, డి
    3. ఎ, సి, డి 4. ఎ, బి, సి, డి
43. రాష్ట్రస్థాయిలో అవినీతి నిర్మూలన కోసం లోకాయుక్తను ఏర్పాటు చేయాలని పరిపాలన సంఘం ఏ సంవత్సరంలో సిఫార్సు చేసింది?
    1. 1971 2. 1962 3. 1985 4. 1966
44. లోకాయుక్త చట్టం చేసిన మొదటి రాష్ట్రం ఏది?
    1. మహారాష్ట్ర 2. గోవా


సమాధానాలు

1.3	2.4	3.1	4.4	5.2
6.4	7.2	8.3	9.2	10.2
11.3	12.3	13.4	14.1	15.2
16.3	17.4	18.2	19.1	20.2
21.4	22.1	23.2	24.1	25.3
26.2	27.2	28.2	29.3	30.1
31.2	32.3	33.1	34.4	35.2
36.2	37.2	38.2	39.1	40.4
41.3	42.3	43.4	44.4	

కరెంట్ అఫైర్స్

రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి

మౌంగి జి.బావెండి, లూయిస్ ఇబ్రూస్, అలెక్సీ ఐ.ఎకిమోవ్ లకు "క్వాంటమ్ చుక్కలు ఆవిష్కరణ మరియు సంశ్లేషణ కోసం" రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి 2023 లభించింది.



క్వాంటమ్ డాట్స్ నానో పార్టికల్స్ ఆవిష్క రణకు లభించింది. వీరి పరిశోధన ఎల్ఇడి దీపాల నుంచి తమ కాంతిని వ్యాప్తి చేయడానికి, కణితి కణజాలాన్ని తొలగించడానికి శస్త్ర చికిత్సలో మార్గ నిర్దేశం చేస్తాయి.

డచ్ స్పినోజా ప్రైజ్ - జోయితా గుప్తా



ఆమ్‌స్టర్ డ్యామ్ విశ్వవిద్యాలయం లో భారతీయ సంతతికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జోయితా గుప్తా వాతావరణ మార్పులు రంగంలో ఆమె చేసిన కృషికి ప్రతిష్టాత్మకమైన డచ్ స్పినోజా బహు మతిని పొందింది. డా.గుప్తా ఈ పరి శోధన, విజ్ఞాన వినియోగాన్ని మరింతగా పెంచడానికి కేటాయించాలని తన ఉద్దేశాన్ని వ్యక్తం చేసింది. డా.జోయితా గుప్తా ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న ఆమ్‌స్టర్‌డ్యామ్ విశ్వవిద్యాలయానికి చెందిన 12వ పరిశోధకురాలు.

దివ్యాంగుల కోసం హైటెక్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్

మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి పేరు



మీద దివ్యాంగుల కోసం దేశంలోనే మొట్టమొదటి హైటెక్ క్రీడా శిక్షణా కేంద్రాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. దివ్యాంగ్ స్పోర్ట్స్ కోసం అటల్ బిహారీ ట్రైనింగ్ సెంటర్‌లో దేశం నలుమూలల నుంచి దివ్యాంగజనులు ప్రాక్టీస్ చేయవచ్చు, శిక్షణ పొందవచ్చును. దీనిని అక్టోబర్ 2న ప్రారంభించారు. దీనికోసం కేంద్రం ఏర్పాటు చేసిన 34 ఎకరాల విస్తీర్ణంలో 151.16 కోట్ల బడ్జెట్‌ను మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545



రిలయన్స్ జియోమార్ట్ బ్రాండ్ అంబాసిడర్ దోని

రిలయన్స్ రిటైల్‌కు చెందిన జియోమార్ట్ భారతదేశపు అత్యంత దిగ్గజ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీని తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకొంది. రిలయన్స్ అక్టోబర్ 08న జియో ఉత్సవ్‌ను ప్రచారం చేయబోతుంది. దీని ద్వారా భారతదేశ శక్తివంతమైన సంస్కృతి దాని ప్రజలు దేశ క్యాలెండర్‌ను సూచించే వివిధ పండుగలతో రూపొందించడం జరిగింది. ఈ పండుగలలో షాపింగ్ అనేది అంతర్భాగం అని షాపింగ్ అవసరాలు జియోమార్ట్‌ను వేదికగా పేర్కొంది.



ఆశలు నెరవేర్చని ప్రభుత్వం-ఉద్యమబాటలో కార్మికవర్గం

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఐదేండ్లుగా ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న కార్మికవర్గం ఆశలు అడియాశలు కావడంతో ఉద్యమబాట పట్టారు. ఏ రంగంలో చూసినా వేలాది మంది తీవ్ర అసంతృప్తితో రగిలిపోతూ సమ్మె పోరాటాలు చేస్తున్నారు. పాలకపార్టీ సంఘాల వెనకాల ఉన్న కార్మికులు, ఉద్యోగులు సైతం పోరాటాలకు వస్తుండటం నూతన పరిణామం. రాష్ట్ర ప్రభుత్వం పట్ల పూర్తిగా భ్రమలు తొలగిపోతున్నాయి. రానున్న కాలంలో ఇది రాజకీయంగా బీఆర్‌ఎస్‌కు తీవ్ర నష్టం కలిగించే పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పటికైనా కండ్లు తెరచి సమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తు న్నారు. కానీ ప్రభుత్వ చర్యలు అందుకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి.

రాష్ట్రంలో 28 వేల మంది ఆశా వర్కర్లు సమ్మె చేశారు. సెప్టెంబర్ 28న ప్రారంభమైన వారి సమ్మె పట్ల ప్రభుత్వం దిగి రాక తప్పలేదు. ఆశాల సమస్యలపై అధ్యయనానికి కమిటీ వేయడంతో అక్టోబర్ 9న సమ్మె విరమించారు. ఇంకా వేలాది మంది మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్నారు. 52 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు, వేలాది మంది మున్సిపల్ వర్కర్లు, 104, ఆరోగ్యమిత్రలు, ఏఎన్‌ఎం తదితరులు నేటికీ పోరాట పథంలో ఉన్నారు. 70వేలమంది అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మెను విరమించారు. ప్రభుత్వం ఎన్ని చెప్పినా, ఎంత నిర్బంధం ప్రయోగించినా ధిక్కరించి పోరాటానికి సిద్ధపడుతుండటం గమనించవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా మరింత అసంతృప్తికి గురి చేస్తున్నది. రాష్ట్రంలోని లక్షలాది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పిఆర్‌సిపై ఎట్టకేలకు కమిటీ వేసింది. కానీ ఐదు శాతం ఐఆర్ ప్రకటించడంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో జీర్ణించుకోలేకపోతున్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఇంత తక్కువ ఐఆర్ లేదు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 1.30 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, జీతభత్యాల పెంపుదల కోసం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. శాఖల వారీగా ఉద్యమబాట పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మే నెలలో సుమారు ఐదు వేల మందిని మాత్రమే పర్మినెంట్ చేసి చేతులు దులుపుకున్నది. ఇందులో విద్య, ఆరోగ్య రంగాలవారే ఎక్కువగా ఉన్నారు. యూనివర్సిటీల టైమ్ స్కేల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయలేదు. వేలాది మంది సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు పోరాటాలు చేశారు. స్కూల్ స్వీపర్స్, అన్ని రకాల ఆశ్రమ హాస్టల్ వర్కర్స్ వేతనాలు పెంచలేదు. డైలీవేజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్ వర్కర్స్‌కు కనీసం నెలనెలా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. తాత్కాలిక ఉద్యోగులకు పిఆర్‌సి, ఐఆర్ ప్రకటనలో ప్రస్తావన చేయలేదు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నది. కానీ ఈ ఉద్యోగుల పెండింగ్ సమస్యలైన పిఆర్‌సిలు, డిఏలు, ప్రభుత్వం వాడుకున్న సిసిఎస్ నిధులు, పిఎఫ్ నిధులు, బకాయి చెల్లింపుల గురించి మాట్లాడడం లేదు. సింగరేణిలో గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. 40వేలమంది పర్మినెంట్ కార్మికులకు సొంతఇంటి కల నెరవేరలేదు. డిపెండెట్ల సమస్య పరిష్కారం కాలేదు. 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు జెబిసిసిఐ నిర్ణయించిన వేతనాలు చెల్లించడం లేదు. వారిని పర్మినెంట్ చేయడం లేదు. కనీసం ఆర్‌ఎల్‌సి వద్ద చేసుకున్న 12/3 ఒప్పందాన్ని కూడా అమలు చేయడం లేదు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న అన్‌మెన్ కార్మికులకు కనీస వేతనాలు లేవు. 23 వేల మంది ఆర్టిజన్‌లను పర్మినెంట్ చేయడం లేదు. విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సిలో అన్యాయం జరిగింది. వైద్య రంగంలో 142 జీఓ తెచ్చి రేషనలైజేషన్ చేస్తామన్నారు. ఉద్యోగ సంఘాలు స్ట్రగుల్ కమిటీ ఏర్పాటు చేసుకొని పోరాడుతున్నారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సుమారు 20 రోజుల పాటు సమ్మె చేశారు. ప్రభుత్వం కమిటీ వేసి చేతులు దులుపుకున్నది. దీంతో వారు మళ్ళీ ఉద్యమబాట పట్టారు. 104ఉద్యోగుల పర్మినెంట్ కోసం సమ్మె నోటీస్ ఇచ్చి పోరాడుతున్నారు. 108 ఉద్యోగుల సర్వీసుల నిర్వహణను మళ్ళీ జీవికె సంస్థకు కట్టబెట్టడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు వారం రోజుల పాటు సమ్మె చేశారు. ఆయుష్, హాస్పిటల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించలేదు. ఆరోగ్యశ్రీలో పని చేస్తున్న 900మంది ఉద్యోగులు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీసును ముట్టడిస్తున్నారు. స్థానిక సంస్థల కార్మికులైన మున్సిపల్ వర్కర్స్, గ్రామ పంచాయతీ కార్మికుల పర్మినెంట్ వేతనాల పెంపుదల చేయలేదు. మున్సిపల్ కార్మికులకు ఎపిలో రూ. 21,వేలు ఇస్తున్నట్లు మన రాష్ట్రంలో కూడా ఇవ్వాలనే డిమాండ్ ఉంది. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి. కనీస వేతనాలివ్వాలి. వీటికోసం మళ్ళీ ఉద్యమ బాట పట్టబోతున్నారు.



భూపాల్
990099034

రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలో స్కీమ్ వర్కర్స్ ఉన్నారు. పర్మినెంట్, వేతనాల పెంపుదల కోసం అంగన్‌వాడీలు 70 వేల మంది సమ్మె చేశారు. ఈ సమ్మె పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించింది. నిర్బంధాన్ని ప్రయోగించింది. సెంటర్ తాళాలు పగలగొట్టి కేసులు పెట్టింది. అయినా వెరవకుండా పోరాటం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దిగి రాక తప్పలేదు. వారి ప్రధాన డిమాండ్లు నెరవేర్చుతామని ఇద్దరు మంత్రులు స్వయంగా హామీనివ్వాల్సి పరిస్థితి ఏర్ప డింది. ఇది అంగన్‌వాడీల విజయమే కాకుండా ఈ కాలంలో మొత్తం కార్మికవర్గ విజయంగా చూడాలి. 28 వేల మంది ఆశాలు సమ్మెలో ఉన్నారు. ఫిక్స్‌డ్ వేతనం కోసం పోరాడు తున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచి ప్రకటన చేసినా నేటికీ చెల్లించలేదు. వారు సమ్మెలో ఉన్నారు. పశుమిత్రలకు జీతభత్యాలు లేకుండా వెట్టిచాకిరి చేయిస్తు న్నారు. 17 వేల మంది ఐకెపి విఓఏలు పోరాడి వేతనాలు పెంచుకున్నా ఇంకా అతి తక్కువ వేతనాలే పొందుతున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు పెంచలేదు. విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ల పే-స్కేల్, ప్రమోషన్ ఇస్తూ డిపార్ట్‌మెంట్‌లో సర్దుబాటు చేశారు. కోర్టులో కేసులు ఉన్నాయి. పంచాయతీరాజ్ కార్యదర్శులు సమ్మె చేశారు. ప్రొబేషన్ పిరియడ్‌ను రద్దు చేసి క్రమబద్ధీకరించాల్సి ఉంది. మిషన్ భగీరథ కార్మికులు కనీస వేతనాలు, కార్మిక చట్టాల కోసం సమ్మెలు చేస్తున్నారు.



రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలను ముందకు వస్తున్న సందర్భంలో ఎదురు దాడి చేస్తున్నది. ఉద్యోగుల, పెన్షనర్ల జీతభత్యానికే ప్రతినెలా రూ.3 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామంటూ, ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయలేక పోతున్నట్లుగా ప్రచారం చేస్తున్నది. ఉద్యోగుల జీతభత్యాలకు, ప్రజల సంక్షేమ పథకాలకు ముడిపెడుతున్నది. మరోపక్క ప్రభుత్వమే దేశంలోనే ధనిక రాష్ట్రమంటూ ఊదరగొడుతున్నది. కావున ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురై పతనం కాక తప్పని స్థితి ఏర్పడుతుంది.

రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ ఉన్నాయి. వీటి పరిధిలోనే కోటి మంది కార్మికులు న్నారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వేతనాలు పెంచలేదు. ప్రయివేట్ యాజమాన్యాల ప్రయోజనాల కోసం ఈ కార్మికులను అన్యాయం చేస్తున్నది. 2021 జూన్‌లో ఐదు రంగాలకు ఫైనల్ జీఓలు రూ.18వేల కనీస వేతనంతో ఇచ్చారు. ప్రయివేటు యాజమాన్యాల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయకుండా కార్మికులకు అన్యాయం చేశారు. వేల కోట్ల రూపాయలు కనీస వేతనాల రూపంలో పారి శ్రామిక వేత్తలకు ప్రయోజనం కల్గింది. ప్రయివేట్ సెక్యూరిటీ గార్డులు జీతాల పెంపుదల కోసం పోరాడుతున్నారు. లక్ష మంది భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్స్ ఇస్తామని ఇవ్వలేదు. చివరకు కార్మిక శాఖామంత్రి ఇంటిని ముట్టడిం చినా స్పందన లేదు. ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్‌కు, హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడం లేదు. అసం ఘటితరంగ కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు. రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికుల కనీస వేతనాల జీఓ సవరించలేదు. బీడీ ప్యాకర్లకు గంపాచాటన్ బట్టి అందరికీ ఆంక్షలు లేని జీవనభృతిని ఇవ్వాలి. సిరిసిల్ల పవర్ లూమ్ వర్కర్స్‌కు వర్క్ టు ఓనర్ పథకం అమలు చేయడం లేదు. దీన్ని రాష్ట్రంలో ఉన్న అందరికీ అమలు చేయాలి. వరం గల్ మెగా టెక్స్‌టైల్ పార్కు, గుండ్ల పోచంపల్లి టెక్స్‌టైల్ పార్కు, సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్కులు పూర్తి చేయలేదు. చేనేత కార్మికులకు పని, కనీస వేతనాలు, కార్మిక చట్టాల అమలు చేయడం లేదు.

ఆ అసంతృప్తులతో వస్తున్న సమ్మె పోరాటాల వల్ల ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికంగా, చట్ట వ్యతిరేకంగా ఉంది. సమ్మెలో ఉంటే కార్మికులతో చర్చలు జరపం, సమస్యలు పరిష్కరించం అనే వైఖరి అవలంబిస్తున్నది. అయినా కార్మికవర్గం ప్రతిఘటిస్తున్నది. కొన్ని సందర్భాల్లో దిగి రాక తప్పని పరిస్థితి ఏర్పడింది. మారిన రాజకీయ పరిస్థితులు కావచ్చు, పోరాటాలు ఉధృతి కావచ్చు, కొన్ని పోరాటాలు ప్రభుత్వ వైఖరిని మార్చగలిగాయి. అంగన్‌వాడీ, 2వ ఏఎన్‌ఎం, గ్రామ పంచాయతీ, ఐకెపి విఓఏ ఉద్యోగ, కార్మికులు సమ్మెల్లో ఉండగానే ఆ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాల్సిన స్థితి వచ్చింది. అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా రాజకీయంగా నష్టం జరుగుతుందని ప్రభుత్వమే దిగివచ్చి చర్చించడం చూస్తే తన వైఖరిని తనే మార్చుకునే పరిస్థితి కనబడుతుంది. సమ్మెలు చేస్తే చర్చించం - పరిష్కరించమనే అప్రజాస్వామిక వైఖరిని అంగన్‌వాడీల సమ్మె మార్చగలిగింది. ఈ పరిణామాన్ని కార్మిక వర్గం పైచేయి సాధించడంగానే పరిగణించాలి. అంతిమంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమౌతాయనే విశ్వాసం కార్మిక వర్గంలో పెరిగింది. ఆర్‌టిసి, అంగన్‌వాడీ, ఏఎన్‌ఎం, ఐకెపి విఓఏ, గ్రామ పంచాయతీ సమ్మెలను ఎంతగా అణచివేసే ప్రయత్నం చేసినా మరింత పట్టుదలతో సాగాయి.

రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలను ముందకు వస్తున్న సందర్భంలో ఎదురుదాడి చేస్తున్నది. ఉద్యోగుల, పెన్షనర్ల జీతభత్యానికే ప్రతినెలా రూ.3 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామంటూ, ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయలేక పోతున్నట్లుగా ప్రచారం చేస్తున్నది. ఉద్యోగుల జీతభత్యాలకు, ప్రజల సంక్షేమ పథకాలకు ముడిపెడుతున్నది. మరోపక్క ప్రభుత్వమే దేశంలోనే ధనిక రాష్ట్రమంటూ ఊదరగొడుతున్నది. కావున ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురై పతనం కాక తప్పని స్థితి ఏర్పడుతుంది.

వేదిక

జీవో 142 : వైద్య ఆరోగ్య శాఖకు శాపమా, శరగోపమా?


ప్రపంచమంతా కరోనాతో విలవిలలాడుతుంటే ప్రజలంతా ఇండ్లలో ఉంటున్నప్పుడు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు మాత్రమే బయట ప్రపంచంలోకి వెళ్లి కరోనాకు ఎదురొడ్డి పోరాడి ప్రాణాల సైతం లెక్కచేయకుండా తన విధి నిర్వహిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం హడావుడిగా 142 జీవోను తీసుకొచ్చి వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. వైద్య ఆరోగ్యశాఖలో అత్యున్నత ఫలితాలు రావాలంటే అందులో పనిచేస్తున్న ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా పరిపుష్టంగా కలిగి ఉండాలి ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉద్యోగులు విధులు నిర్వహిస్తేనే అనుకున్న ఫలితాలు వస్తాయి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పెను ప్రకంపనలను సృష్టిస్తున్న హడావుడిగా తయారుచేసిన జీవో 142 వలన వైద్య ఆరోగ్యశాఖలో సుమారు నాలుగువేల ఉద్యోగాలు శాశ్వతంగా కోల్పోవలసి వస్తుంది. నాలుగువేల ఉద్యోగాలు శాశ్వతంగా కోల్పోతే జి.ఓ.77 వలన 33 ఉద్యోగాలను కొత్తగా సృష్టించారు. అవి కూడా డిప్యూటీ డైరెక్టర్, అసి స్టెంట్ డైరెక్టర్, సూపరిండెంటెంట్, సీనియర్ అసిస్టెంట్ లాంటి మినిస్టీరియల్ ఉద్యోగాలు మాత్రమే కొత్తగా తీసుకొచ్చారు. ఇది ఎంతవరకు సబబు? రోజురోజుకు జనాభా పెరుగుతుంది కాబట్టి జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలను ఇంకా కల్పించాల్సిందే తప్ప ఉన్న ఉద్యోగాలను తీసివేసి తక్కువ ఉద్యోగులతో పని ఎక్కువగా చేయించడం అనేది సరైందేనా? దాని వలన ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురై మానసి కంగా వేదన పడాల్సి వస్తుంది. వైద్య ఆరోగ్యశాఖ భారతదేశంలో తెలంగాణ ప్రభుత్వ ప్రసవాలలో మొట్టమొదటి స్థానాన్ని పొందింది అంటే వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితనమే అందుకు నిదర్శనం.



శంకర్
9440747614

గత ప్రభుత్వాలు వైద్య ఆరోగ్యశాఖలో పరిపాలనా సౌలభ్యం నిమిత్తం పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా మొదట సెక్టార్ స్థాయిలో (ఎస్‌పిహెచ్‌ఓ) అనే ఆఫీసర్‌ని సృష్టించి అక్కడ ఒక కార్యాలయాన్ని ఉంచి జిల్లా స్థాయి లో డివిజన్‌ను బట్టి క్లస్టర్ తయారు చేయడం జరిగింది. ఈ క్లస్టర్ కార్యాలయాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేసే పనులన్నీ ఇక్కడే పూర్తి చేయాలనే సదుద్దేశంతో నెల కొల్పబడ్డాయి ఆ తర్వాత మళ్లీ మరింత సౌలభ్యం కోసం డిప్యూటీ డిఎంహెచ్‌ఓ కార్యాలయాలను ప్రారంభించి అవి కూడా డివిజన్‌కు ఒక్క అధికారి నియమించి ప్రత్యేక కార్యాలయం అందులో సిబ్బందిని అనగా ఒక (సిహెచ్‌ఓ) కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఒక (హెచ్ ఈఓ) హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, ఒక (సూపర్వైజర్) పర్యవేక్షకుడు/ పర్యవేక్షకురాలు, సీనియర్ అసిస్టెంట్ ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, సబార్డినేట్ స్టాఫ్ ఉండే వారు. ఇప్పుడు ఈ 142 జీవో ప్రకారం రాష్ట్రంలో ఉన్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయాలు అన్నింటిని తీసి వేయడం జరిగింది. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అధికారులంద రినీ వివిధ కార్యక్రమాలకు ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా లేదా ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమించాలని 142 జీవో ప్రకారం తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ఉన్న 26పిపి యూనిట్‌లను తొలగించారు. పిపి యూనిట్ అనగా ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం కాగానే జాతీయ టీకాల కార్యక్ర మాన్ని నిర్వహించే సిబ్బందిని పిపి యూనిట్ అంటారు. ఒక్కో పిపి యూనిట్‌లో పది మంది సిబ్బంది ఉంటుంది. అనగా బిడ్డ పుట్టగానే బీసీజీ టీకా పోలియోచుక్కలు వేయవలసిన అవసరం ఉంది.

ఈ అత్యంత ముఖ్యమైనటువంటి పరినిర్వహించే పిపి యూనిట్లను ఎత్తివేయడంతో శిశువులకు ప్రాణాంతకం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా 120 ఎంపీహెచ్‌ఏ.(ఎఫ్) సిబ్బంది, 30 ఎంపీహెచ్‌ఎస్(ఎఫ్) పోస్టులు శాశ్వతంగా ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుంది. ఇవేకాకుండా రాష్ట్రంలో ఉన్న మలేరియా సబ్ యూనిట్ ఆఫీసులన్నింటినీ తీసివేయడం జరిగింది. జిల్లా ట్రైనింగ్ కార్యాలయం (మగ), జిల్లా స్థాయిలో టీబీ కార్యాలయము కుష్టు కార్యాలయంలో పనిచేస్తున్న పోస్టులు కూడా శాశ్వతంగా తొలగించారు. ఇలా123 కార్యాలయాలు రద్దు కావడంతో అందులో 1732 ఉద్యోగాలు శాశ్వతంగా కోల్పోవలసి వస్తుంది. అందులో ఆఫీస్ సబార్డినెట్ 702, ఎంఎస్‌ఓలు 227,ఎఫ్.ఎన్.ఓ 56, ఎంపీహెచ్‌ఏ(ఎం) 447, ఏపీఎంఓలు 298, డీపీఎంఓలు 69, డ్రైవర్‌లు 198, నాలుగో తరగతి ఉద్యోగులైన స్వీపర్ అటెండర్ కమిటీ నైట్ వాచ్మెన్ ఉద్యోగాలన్నీ కోల్పోవలసి వస్తుంది. 12 గంటలు పని చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 9 పోస్టులు మాత్రమే ఉంచడం జరిగింది. అంటే అందులో ఒక వైద్యాధికారి ఒక స్టాఫ్ నర్స్ ఒక ఫార్మసిస్ట్ ఒక లాబ్ టెక్నీషియన్ ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆరోగ్య విస్తరణ అధికారి లేదా ఆరోగ్య బోధకులు, పురుష పర్యవేక్షకుడు, స్త్రీ పర్యవేక్షకురాలు, ఒక పురుష ఆరోగ్య కార్యకర్త, ఒక స్త్రీ ఆరోగ్య కార్యకర్త మాత్రమే ఉంటారు. ఇక్కడ ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగమే లేదు. 24 గంటలు పని చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 పోస్టులనిచ్చారు. అందులో ఇద్దరు వైద్యాధికారులు, ఫార్మసిస్ట్, స్టాఫ్‌నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లేదా పబ్లిక్ హెల్త్ నర్స్, ఆరోగ్య విస్తరణ అధికారి లేదా ఆరోగ్య బోధకులు, పురుష పర్యవేక్షకులు, స్త్రీ పర్యవేక్షకులు, పురుష ఆరోగ్య కార్యకర్త, స్త్రీ ఆరోగ్య కార్యకర్త, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉంటారు.ఈ 24 గంటలు పనిచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా ఒక నైట్ వాచ్మెన్ గాని ఒక అటెండర్ కానీ లేకపోవడం శోచనీయం.



ఎందుకంటే 24 గంటలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్థానికంగా జరిగే సాధారణ ప్రసవాలు మహిళా సిబ్బంది, మహిళలు ఉంటారు. వారికి భద్రతగా నైట్ వాచ్మెన్ ఉద్యోగం కచ్చితంగా అవసరం. ఇలాంటి నైట్ వాచ్మెన్ ఉద్యోగం లేకుండా విధులు నిర్వహించడం చాలా కష్టం అవుతుంది. సాధారణంగా గ్రామీణ స్థాయిలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలన్నీ ఊరి చివర నిర్మించడం జరిగింది. అందువల్ల వారికి భద్రత చాలా అవసరం. లోపభూయిష్టమైన 142 జీవోను రద్దు చేయాలని ఉద్యోగులందరూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్నారు అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. జిల్లా స్థాయిలో ప్రభుత్వ వైద్యులు, స్టాఫ్‌నర్సులు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య విస్త రణ అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు (స్త్రీ, పురుషులు) సబార్డినేట్ సిబ్బంది, డ్రైవర్లు అందరూ ఈ పోరాటంలో పాల్గొంటున్నారు. ఇదే విధంగా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో నిరవధిక ధర్నా నిర్వహిస్తామని జీవో 142 రద్దు పోరాట కమిటీ హెచ్చరిస్తోంది. జిల్లా స్థాయి క్షేత్రస్థాయి అధికారులను సంప్రదించకుండానే నాలుగు గోడల మధ్య జీవో 142ని తయారు చేసి బలవంతంగా ఉద్యోగులపై రుద్దడం సరైనది కాదు. ఈ ప్రయత్నాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విరమించుకుని అందరి సలహాల మేరకు అత్యుత్తమైన నూతన జీవో విడుదల చేసి పేద ప్రజలకు అందరికీ, ఉద్యోగులకు అనుగుణంగా ఉండే విధంగా జీవో తయారు చేసి విడుదల చేయాలని పోరాట కమిటీ కోరుతుంది.

నవతెలంగాణ
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | అక్టోబర్ 16, 2023 | www.navatelangana.com

60 గజాల ఇండ్ల స్థలం పంపిణీ



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న సి.పుష్పలత భర్త రవికి ఆదివారం 60గజాల ఇంటి నివాస స్థలాన్ని కొత్త మనోహర్ రెడ్డి తన సొంత పట్టా భూమి నుండి ఉచితంగా పంపిణీ చేశారు. తర్వాత దసరా పండుగ సందర్భంగా ఆడపడుచులకు చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేఖ, సుగుణమ్మ, జ్యోతి, సత్యదేవ, పావని, అమీద, అనిత, రియన భేగమ్, కృష్ణవేణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

'మద్యం, డబ్బులకు అమ్ముడు పోవద్దు'



నవతెలంగాణ - హయత్ నగర్

రాబోయే ఎలక్షన్‌లో మద్యం, డబ్బులకు అమ్ముడు పోకుండా.. సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ కోరారు. హయత్ నగర్ డివిజన్ హనుమగల్ బస్తీ, పాత నేషనల్ హైవే రోడ్ నెంబర్ వన్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం 45వ జ్ఞాన మాల వేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు బోడ నరసింహ, ప్రధాన కార్యదర్శి జాయ ఈశ్వర్, బూరం బాబురావు, జెనిగెయాదయ్య, చాగంటి మనోహర్ పాల్గొన్నారు.

బీజేపీని పార్టీని బొంద పెట్టాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి



నవతెలంగాణ -నాగోల్

ప్రజలను కులాలు, మతాల వారీగా విభజించి లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీని బొంద పెట్టకపోతే లౌకిక ప్రజాస్వామ్యం మంటగలిసే ప్రమాదం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి హెచ్చరించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎల్బీనగర్‌లో గెలుపోటములను నిర్దేశించే శక్తి సీపీఐ పార్టీకి ఉందన్నారు. ఈ దేశంలో మధ్యతరగతి బ్రతుకులు చితికిపోవడానికి కారణం బీజేపీ పార్టీనే అని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలనను కూడా అంతమొందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడ్డుపల్లి క్రిష్ణ, మన్సూరాబాదు డివిజన్ బాధ్యులు సుధాకర్, ఎల్బీనగర్ నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, సురేష్ సక్రునాయక్, శ్రీదేవి, సుభద్ర, సరిత, అరుణ, కళ్యాణి, నాగేష్, వినోదం, సురేందర్, జాని, రాములు, స్వామి, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలామ్ ఆదర్శప్రాయులు : శ్రీనివాస గుప్త



నవతెలంగాణ - చైతన్యపురి/ నాగోలు

దేశ అంతరిక్ష ప్రయోగాలు, దేశ రక్షణలకు అబ్దుల్ కలామ్ ఎంతగానో కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త కొనియాడారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్.ఆర్.ఆర్.చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చిత్రాలేఅవుట్‌లోని మహాత్మ గాంధీ లా కాలేజ్ నందు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అబ్దుల్ కలామ్ ఏరోనాటికల్ ఇంజనీరుగా రక్షణ శాఖకు చెందిన డి.ఆర్.డి.ఓ.లో చేరారాన్నరు. 1962లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ-ఇస్రోలో చేరి ఎంతో ఘనత సాధించారని, ఆయన సేవల్ని కొనియాడారు. తర్వాత ఉత్పల అరుణ జ్యోతి (హైదరాబాద్), డాక్టర్ నల్లదీగ శ్రీనివాసా చార్యులు(హైదరాబాద్), డాక్టర్ డి.చక్రధర్ (హైదరాబాద్), లావు నరేంద్ర సాయి (పచ్చల తాడిపర్రు)లకు ఏపీజే అబ్దుల్ కలామ్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ లయన్ ఎస్.రామచంద్ర రావు ద్వారా పేద కళాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో చిత్రలేఔట్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కళాశాల కరెస్పాండెంట్ గంగుల గోవర్దన్ రెడ్డి, ఆకుతోట రాములు, మార్గం రాజేష్, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, ఎస్.రామచంద్ర రావు, గోదా కృష్ణా రెడ్డి, అలహరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'కష్టపడితే ఉద్యోగాలు సాధించవచ్చు'



నవతెలంగాణ - చైతన్యపురి

కష్టపడితే ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్త అన్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల్లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ద్వారా పోలీస్ కానిస్టేబుల్ 1500 నిరుద్యోగ యువతకు ట్రైనింగ్ ఇవ్వగా అందులో 500లకు పైగా పోలీస్ ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. నిరుద్యోగులు సమయం వృథా చేసుకోకుండా లక్ష సాధన వైపు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ జడ్పీటీసీ నర్సింహ, సర్పంచ్ హనుమా నాయక్, ఎస్ఐ నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



దేవీ నవరాత్రుల వేడుకల సందర్భంగా శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై జరుగుతున్న నృత్య ప్రదర్శనలో చూడ ముచ్చటగా సీత రామ కళ్యాణాన్ని నర్తించారు.



పలు చోట్ల ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఆర్కేపురంలోని హరిపురి కాలనీ రోడ్ నెంబర్-1లో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వాసవి, నవనీత, రమ్య, శ్రావణి, సునీత, రేణుక, సంతోషి, శైలజ, లక్ష్మీ, ఉమా పాల్గొన్నారు.
నవతెలంగాణ -చైతన్యపురి



నారాయణ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమంబర్, ఆర్‌ఐ రవిప్రసాద్, శివరంజనీ, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి ముంతాజ్, కోఆర్డినేటర్స్, పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.
నవతెలంగాణ- సంతోష్ నగర్



చైతన్యపురిలో..

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని నల్ల, ఎర్ర పోచమ్మల ఆలయంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.
నవతెలంగాణ- సంతోష్ నగర్





చంపాపేట్ డివిజన్ దుర్గాభవాని నగర్ కాలనీలో దుర్గామాత ఆలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కాలనీ అధ్యక్షులు లట్టుపల్లి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట వెం కట్, రామ్ రెడ్డి, బద్రి రెడ్డి, ఎల్.ఎన్.రెడ్డి, రాజేందర్ గౌడ్, చైర్మన్ మురళీధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అనిల్, డాక్టర్ రంగారెడ్డి, ప్రభాకర్ గౌడ్, శంకర్, ప్రధానార్చకులు భారత్ శర్మ, రత్నమాచారి తిరుమలేష్ పాల్గొన్నారు.
నవతెలంగాణ - సంతోష్ నగర్



కొత్తపేట్‌లోని శ్రీలక్ష్మి వైట్ హౌస్ టెక్స్ టైల్స్ హ్యాండ్లూమ్స్, జ్యువెలరీ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆదివారం ప్రముఖ సినీ తార కృతి శెట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బొమ్మ రఘురాం నేత, చిక్క శ్రీనివాస్, పెద్ది జగదీష్, తడక రమేష్, వెంకటేశం, కస్తూరి సుదర్శన్, తడక యాదగిరి, గుజ్జ సత్యం తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ - చైతన్యపురి

తిరుమల నగర్ ఫేస్-1 అధ్యక్షులుగా వెంకటేష్



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ పరిధిలోని తిరుమల్ నగర్ కాలనీలో ఆదివారం కాలనీ వాసులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా అంబేకార్ వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా గూడూరు మల్లికార్జున్ రెడ్డి పాండు నాయక్, ప్రధాన కార్యదర్శిగా చెన్నారం రవీంద్ర చారి, కోశాధికారిగా ప్రభాకర్ గౌడ్, ఆడిట్ అధ్యక్షులుగా దాచేపల్లి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దొంతం వెంకట్ రెడ్డి, నరసింహా చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వల్లపు రెడ్డి, అనంతుల యాదయ్య, శశికాంత్, కార్యదర్శులుగా సిహెచ్ కుమార్, లూనావత్ రవి, పి యాదగిరి, ఎస్ కే దస్తగిరి, లీగల్ సెల్ అధ్యక్షులుగా ఏవిఎలు నారాయణ, కార్యవర్గ సభ్యులుగా పి. ఈదయ్య, ఎం. సంజీవరెడ్డి, సత్యనారాయణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల గౌరవం కోసం బీఆర్ఎస్ పోరాటం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హయత్‌నగర్

బీసీ వర్గాల ఆత్మ గౌరవం కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం చింతలకుంటలోని ఓ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు ఆత్మగౌరవ భవనానికి ఉప్పల్ భగాయత్‌లో 5 ఎకరాల భూమి కేటాయించినట్టు తెలిపారు. సమైక్యపాలనలో అప్పటి ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు .స్వరాష్ట్రం వచ్చాకే వారికి సీఎం కేసీఆర్ 5 ఎకరాల స్థలం కేటాయించడమే కాకుండా భవన నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణుల న్యాయబద్ధమైన కోరికలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం రాబోయే రోజుల్లో కేసీఆర్ మంచి పథకాలను తీసుకొస్తారని తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

'ప్రజలు పోలీసులకు సహకరించాలి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సంతోష్ నగర్ సీఐ శివచంద్ర కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్ఐ, ఏఎస్ఐలు, పోలీసుల సిబ్బందిలతో సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ ఆదేశం మేరకు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ అధికారుల, సిబ్బంది తగు జాగ్రత్తల గురించి వివరించారు. డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మన అందరీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మైనారిటీ యువకులు



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ సమక్షంలో నందనవనం కాలనీకి చెందిన మైనారిటీ నాయకులు అజార్ భాయ్, జాకీర్ భాయ్ ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ యువకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఎన్‌రెడ్డి నగర్‌లో జరిగిన కార్యక్రమంలో రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలకు ఆకర్షితులై యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో జావెద్, ఫారూఖ్, షబ్బీర్, మహ్మద్ ఇజామ్, ఫక్రుద్దీన్, మహ్మద్ సాజీద్, వహీద్, యండి ఫయాజ్, ఆసీఫ్, వసీం, సలీం, ఖలీల్, మొయిన్ అత్తార్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వగాని రాజు గౌడ్, శ్రీశైలం కురుమ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల్లో మొదలైన వణుకు'



నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల్లో వణుకు మొదలైందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా ఆర్కేపురం డివిజన్లో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ ప్రధాన రహదారిపై అరవింద శర్మ తో కలిసి ఆదివారం టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో ప్రజల్లో సంతోషాలు వెలివెత్తుతున్నాయని అన్నారు. అందరికీ సన్న బియ్యం, కేసీఆర్ బీమా పథకం, ఆసరా పెన్షన్లు పెంపు, రైతు బంధు సహాయం పెంపు, రూ.400కే గ్యాస్ సిలిండర్, అర్హులైన మహిళలకు రూ.3000 భృతి, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షల వరకు పెంపు, నియోజకవర్గానికి అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూలు లాంటి పథకాలను మేనిఫెస్టోలో చేర్చడం ఎంతో గొప్ప విషయం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేనిఫెస్టోతో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, లింగ స్వామి గౌడ్, కొండ్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, కంచర్ల శేఖర్, జగన్, వాజిద్ పటేల్, అన్నపూర్ణ, వల్లూరు రమేష్, పొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా, అల్లావుద్దీన్ పటేల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్

బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణా సంచా పేల్చి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరు అని ఆశాభావం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి సబితా ఇంద్రా రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కౌన్సిలర్ శంకర్, యంజాల జనార్దన్, బీసీ సెల్ నాయకులు నిరంజన్, అర్జున్, మాజీ ఆర్మీమెన్ వాసుబాబు, నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - నాగోల్



బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేసేలా ఉందని నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సంగీత ప్రశాంత్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం నాగోల్ చౌరస్తాలో బాణా సంచాలు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని అఖండ మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగోలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తుర్పాటి చిరంజీవి, కట్ట ఈశ్వరయ్య, వల్లె సీతారాములు, రంగీశ్వరి, డప్పు వినోదు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ- సంతోష్ నగర్

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడంతో ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్, కర్మన్ ఘాట్ చౌరస్తా పరిధిలోని సీఎం కేసీఆర్ చిత్రపటానికి చైర్మన్ రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవి ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజా రెడ్డి, అంజిరెడ్డి, తిరుమలేష్, సురేందర్ రెడ్డి, సామ సుందర్ రెడ్డి, సత్య ప్రకాష్, ఉమామహేశ్వర్, జంగయ్య, ప్రభాకర్, మల్లేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, రాజు, జగదీష్, శివ, రజిని, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిష్కాంత్ రెడ్డి, గౌతమ్, లక్ష్మీ వసంత తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీతోనే ప్రమోషన్లు కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్



నవతెలంగాణ - చైతన్యపురి

33 జిల్లాలలో షెడ్యూల్ క్యాస్ట్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న దాదాపు 77 మందికి డిగ్రీ అర్హతతోనే ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హాస్టల్స్, నాలుగో తరగతి ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు. ఆర్కేపురంలోని బాబు జగ్జీవన్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004 సంవత్సరంలో జీవో 20 ప్రకారం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులైన కుక్, కామటి, వాచ్‌మెన్‌లకు డిగ్రీ అర్హతతోనే గ్రేడ్ -2 ప్రమోషన్లు కల్పించాలని జీవో తీసుకొచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 2022 సంవత్సరంలో జీవో 13 తీసుకొచ్చి డిగ్రీతోపాటు బీఈడీ అర్హత ఉంటేనే గ్రేడు-2గా ప్రమోషన్ ఇస్తామని జీఓ తీసుకురావడం జరిగిందన్నారు. జీవో 13 వలన తమ సర్వీసులు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల 1న జీతం ఇవ్వాలని, 30 రోజుల ఈయల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి అంజయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి స్వామి, భాస్కర్, ఖమ్మం నుండి కృష్ణ, సిరిసిల్ల నుండి ఇసాక ,పెద్దపల్లి నుండి రవిశంకర్, కరీంనగర్ నుండి ఈశ్వరి, వివిధ జిల్లాల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

8

మేడ్చల్-ఉప్పల్

సోమవారం | అక్టోబర్ 16. 2023 | www.navatelangana.com

మల్లారెడ్డి గెలుపు ఖాయం : నోముల శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి గెలుపు ఖాయమని తూంకుంట మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మల్లారెడ్డికి బీఫాం అందజేయ డంతో తూంకుంట మున్సిపల్ కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమ న్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పన్నాల వీరారెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, కౌన్సిలర్లు కోమటిపల్లి సురేష్, రాజుయదవ్, కో ఆప్షన్ సభ్యులు సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు గుంతల కృష్ణారెడ్డి, నర్సింగ్ రావు, ప్రణయ్, మహేష్, ఆంజనేయులు, సుభాష్ తదితరులున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపాలిటీ దేవరయంజాల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2002-2003లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆది వారం దేవరయాంజాల్ ప్రకృతి వెన్యూలో 20 ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 20 ఏండ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సాంబ శివారెడ్డి, బాపిరెడ్డి, విజయ్ కుమార్, నర్సింగ్ రావు, రాజశేఖర్ రెడ్డి, వెంకట నారాయణ, రాజ్యలక్ష్మి, కృష్ణ, రమేష్ పూర్వవిద్యార్థులు ఉన్నారు.

తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ నూతన అధ్యక్షుడిగా కొండూరు మురళీధర్‌రావు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు గంగు కృష్ణ చైతన్య శర్మ, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రమణారావు ఆధ్వ ర్యంలో సహస్ర లింగేశ్వర స్వామి దేవాల యంలో నిర్వహించిన సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ నూతన అధ్యక్షుడిగా కొండూరు మురళీధర్‌రావు (మురళీ పంతులు), ప్రధాన కార్యదర్శిగా గౌరీభట్ల సురేష్ శర్మలను నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణచైతన్యశర్మ మాట్లాడు తూ.. ఉప్పల్‌లో బ్రాహ్మణుల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు పేద బ్రాహ్మణులకు అందేలా ఐక్యంగా ఉండాలన్నారు. త్వరలో ఉప్పల్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ.. ఎండోమెంట్ దేవాలయంలో అర్చకుల జీతాలు పెంచిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగారావు, సునీల్, శ్రీనివాస్ రావు, సురేందర్, స్థానిక బ్రాహ్మణులు భార్గవ రామారావు, ప్రసాద్‌రావు, శ్రీనివాస్‌శర్మ, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, రవికుమార్, ఉదయ్ శర్మ, వేణుగోపాల శర్మ శ్రీధర్ రావు, కృష్ణమూర్తి, అప్పశర్మ, దిలీప్‌శర్మ లక్ష్మణ్‌రావు, రమణాచారి, జయ కుమార్, రవి కులకర్ణి, నాగేశ్వరశర్మ, సుబ్రహ్మన్యం, వివిధ డివిజన్లకు చెందిన బ్రాహ్మణులు పౌరోహితులు పాల్గొన్నారు.

మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌ను ప్రకటించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 55 మందితో కూడిన తొలి జాబితాలో మేడ్చల్ అభ్యర్థిగా వజ్రేష్ యాదవ్‌ను ప్రకటించారు.

అభ్యర్థి వివరాలు..

పేరు: తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్)

జననం: 19-10-1965

భార్య: తోటకూర లక్ష్మీయాదవ్ (మాజీ సర్పంచ్ బోడుప్పల్)

తల్లిదండ్రులు: ఎల్లయ్య యాదవ్, ఎల్లమ్మ

నివాసం: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రశాంత్ నగర్ కాలనీ.

సంతానం: తోటకూర అజయ్ యాదవ్ (కార్పొరేటర్) శ్రావణ్ యాదవ్, డాక్టర్ సరితా యాదవ్.

నిర్వహించిన పదవులు: బోడుప్పల్ వార్డ్ మెంబర్, ఉప సర్పంచ్, 2009లో పీఆర్పీ మేడ్చల్ అభ్యర్థిగా పోటీ, 2014లో టీడీపీ అభ్యర్థిగా మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ద్వితీయ స్థానంలో నిలిచారు. టీడీపీ మేడ్చల్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు.

బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇట్టి పాదయాత్రలో బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, స్థానిక కాలనీ అభివృద్ధి పనులను ప్రచారం చేశారు.

బండారి లక్ష్మారెడ్డిని మెజార్టీతో గెలిపిస్తాం



కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ అన్నారు. బండారికి మద్దతుగా వీఆర్ కాలనీలో దుర్గా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటిఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలి ప్రచారం చేశారు. ఆమెవెంట కనకరాజ్‌గౌడ్, ప్రభుగౌడ్, బండి నర్సింగ్, ధనుంజయ్‌గౌడ్, లక్ష్మారెడ్డి, రాజుగౌడ్, గణేష్‌గౌడ్, మురళీగౌడ్, కొమ్ము సురేష్, కొమ్ము రమేష్, విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి, భానుచందర్, కోటి రెడ్డి, శ్రీను, నజీర్, శ్యామ్, పెద్దపల్లి రాజు, సాయి కిరణ్, సాగర్, తన్వీర్, పుష్పలత, సత్తెమ్మ, లలిత పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు దేవేందర్ వీడి 40 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దేవేందర్‌తో పాటు రాజేందర్ కుమార్, శ్రీధర్, శ్రీనివాస్, సతీష్, శ్రీకాంత్, నరేష్, అవినాశ్, శశికాంత్, రియాజ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

చామకూర వర్సెస్ తోటకూర

- నాడు మిత్రులు, నేడు ప్రత్యర్థులుగా బరిలో
- మేడ్చల్‌లో గెలుపేవరిదో
- మారిన రాజకీయ పరిస్థితులు ఎవరికి అనుకూలం
- కౌన్ బనేగా మేడ్చల్ ఎమ్మెల్యే



(కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్‌యాదవ్) (బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి)



2014 లో టీడీపీ అభ్యర్థులుగా కలిసి ప్రచారం చేస్తున్న మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి అభ్యర్థులు ఫైనల్ అయ్యారు. దీంతో ఇప్పుడు ఓటర్లు ఎవరికి అనుకూలంగా ఉన్నారో..ఎవరికి ప్రతికూలంగా ఉన్నారో..తెల్సుకునే పనిలో పడ్డారు ప్రధాన పార్టీల అభ్యర్థులు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి బరిలో ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్)ను బరిలోకి దింపింది.

చామకూర వర్సెస్ తోటకూర

2014 ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా చామకూర మల్లారెడ్డి పోటీలో ఉండగా, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య) ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో మల్లారెడ్డి ఎంపీగా విజయం సాధించారు. మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా మల్లారెడ్డి గులాబీ గూటికి చేరారు. 2018 ఎన్నికలలో మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్‌రెడ్డిని కాదని కేసీఆర్ మేడ్చల్ అభ్యర్థిగా మల్లారెడ్డికి అవకాశం ఇవ్వడంతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు. తోటకూర వజ్రేష్ యాదవ్ 2014 ఎన్నికలలో టీడీపీ తరుపున పోటీ చేసి ఓటమి పాల య్యారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018 ఎన్నికలలో మేడ్చల్ కాంగ్రెస్ సీటు ఆశించినా సీటు దక్కలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా విస్తృతంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు. సరిగ్గా పదేండ్ల క్రితం జరిగిన ఎన్నికలలో మిత్రులుగా ఒకే పార్టీ నుంచి పోటీ చేసిన మల్లారెడ్డి, వజ్రేష్‌యాదవ్‌లు ప్రస్తుత ఎన్నికల్లో ప్రత్యర్థులుగా బరిలో నిలిచారు. దీంతో ఇద్దరి మధ్య పోటీ చాలా ఆసక్తికరంగా ఉంటుందని నియోజకవర్గ ఓటర్లు చర్చించుకుంటున్నారు.

మారిన పరిస్థితులు ఎవరికి అనుకూలం..

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రస్తుతం మారిన రాజకీయ సమీకరణాలు ఏ పార్టీకి అనుకూలంగా ఉంటాయోననే సందిగ్ధం ఓటర్లలో నెలకొని ఉంది. రాష్ట్ర మంత్రిగా ఉన్న మల్లారెడ్డి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ధనవంతుడిగా పేరుంది. అది కొంత వరకు కలిసి వచ్చే అంశమే అయినా బీఆర్ఎస్‌లో ఉన్న అసంతృప్తుల కారణంగా పార్టీ తీవ్రంగా నష్టపోయిందనే భవన అనేకమంది నాయకులలో ఉంది.

మల్లారెడ్డి అనుకూలతలు..

విద్యా సంస్థల నిర్వాహకుడిగా, వ్యాపార వేత్తగా మల్లారెడ్డికి కలిసి వచ్చే అంశాలు. అదే విధంగా గత పదేండ్లుగా అధికారంలో ఉండడం, స్థానిక సంస్థల పాలక వర్గాలు బీఆర్ఎస్ పార్టీయే అధికారంలో ఉండడం కలిసి వచ్చే అంశాలు.

ప్రతికూలతలు..

ప్రభుత్వ వ్యతిరేకత, పార్టీకి చెందిన కొందరు కీలక నేతలు పార్టీని వీడడం, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌తో గొడవలు, గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం, స్థానిక పాలక వర్గాల మధ్య సయోధ్య లేకపోవడం మల్లారెడ్డికి ప్రతికూలతలుగా ఉన్నాయి.

వజ్రేష్ యాదవ్‌కు కలిసి వచ్చే అంశాలు..

గతంలో రెండు సార్లు ఓటమి పాలుకావడంతో ప్రజల్లో సానుభూతి ఉంది. స్థానికుడు, సౌమ్యుడిగా పేరుంది. అందులోనూ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడం, ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటాలు కొనసాగించడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకూల పవనాలు ఉండడం వజ్రేష్‌కు కలిసి వచ్చే అంశాలు.

ప్రతికూలతలు..

బీఆర్ఎస్ పార్టీ నుండి బలమైన ప్రత్యర్థి ఉండడం, నియోజకవర్గంలో టికెట్ ఆశించిన నేతల సహకారం ఎలా ఉంటుందో తెలియకపోవడం లాంటి అంశాలు ప్రతికూల అంశాలుగా చెప్పవచ్చు.

ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యేలా.. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో



నవతెలంగాణ-కాప్రా

పేద ప్రజలకు, రైతు సోదరులకు, వికలాంగులతో పాటు అన్ని కులాల, వర్గాలకు సమిచిత న్యాయం జరిగేలా కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేయడంతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయిందని మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని రాధికా చౌరస్తాలో ఆదివారం మధ్యాహ్నం సంబురాలు నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి బాణా సంచాలు కాల్చి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు షేర్ మణెమ్మ, రజితారెడ్డి, రాజేశ్వరి, సత్తెమ్మ, బాల నరసింహ వంశరాజ్, పెంచాల సురేందర్‌రావు, రాజు, రాజిరెడ్డి, చెప్యాల నాగేశ్వర్ రెడ్డి, కుందన్పల్లి నరసింహ, భాస్కర్, మొగులయ్య, గుమ్మడి యాకయ్య, సురేంద్రచారి, విల్సన్, గోవర్ధన్, లితిన్, హరినాథ్‌రెడ్డి, రహీమ్, మల్లేశ్ యాదవ్, నందు, రాజేశ్వర్ రావు, ఉమేష్, కార్తీక్, మహేష్, అజిత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ



- నమ్ముకుంటే నట్టేట ముంచారు రాగిడి
- పార్టీ ధిక్కరించిన వారికి టికెట్లు కేటాయిస్తారా?
- రేవంత్ రెడ్డికి నా ఉసురు తగులుతుంది
- కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా
- 48 గంటల్లో కార్యచరణ ప్రకటిస్తాం

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఆశించి టికెట్ రాకపోవడంతో నిరాశ నిస్పృహకు లోనైన కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆదివారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆదివారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కోసం 20 ఏండ్లుగా కృషి చేసిన వారికి టికెట్ ఇవ్వకుండా పార్టీని ధిక్కరించిన వారికి టికెట్ కేటాయించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. పార్టీని నమ్ముకుంటే నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టికెట్లను అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి రేవంత్‌రెడ్డి నియంతల వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కొడంగల్‌లో ఓడిపోయిన రేవంత్‌రెడ్డిని కష్టపడి మల్కాజిగిరిలో ముందు వుండి గెలిపించుకున్నామన్నారు. నియోజకవర్గంలో గుర్తు పట్టని నాయకులకు టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. భూకబ్జాదారులను ప్రోత్సహిస్తూ నిజమైన నాయకులకు టికెట్లు కేటాయించరా అని ఆయన మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి తన ఉసురు తగులుతుందన్నారు.

48 గంటల్లో కార్యచరణ ప్రకటిస్తా : రాగిడి

రాగిడి లక్ష్మారెడ్డి 48 గంటల్లో కార్యకర్తలు నాయకులతో మాట్లాడి తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుండి తాను బరిలో ఉంటానని ఆయన ప్రకటించారు. ప్రజల గుండెల్లో ప్రజల మనసుల్లో నిలిచిన వారిని ప్రజలు ఎన్నుకుంటారని ఆయన తెలిపారు.

వజ్రేష్ యాదవ్‌ను గెలిపిస్తాం : కౌన్సిలర్ చాపరాజు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ కౌన్సిలర్ చాపరాజు అన్నారు. ఆదివారం పార్టీ అధిష్టానం ప్రకటించిన 55మంది ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్‌లో తోటకూర వజ్రేశ్ యాదవ్ పేరును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చాపరాజు మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తోటకూర వజ్రష్ యాదవ్ కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకుంటున్నారని తెలిపారు. తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపునకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాఘవేందర్ గౌడ్, ఏ బ్లాక్ ఎస్సీసెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్, మండల మాజీ యూత్ అధ్యక్షుడు రేగు రాజు, రంజిత్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్ సీడ్ ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని వివేకానందానగర్‌లో కాప్రా నాగార్జున నగర్ పరిధిలోని సన్‌సీడ్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ అన్వేష్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 250 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. కార్పొరేట్ వ్యవస్థలో వైద్యం ప్రజలకు అందని ద్రాక్షగా ఉందన్నారు. ఇలాంటి నేపథ్యంలో పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన సన్‌సీడ్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ అన్వేష్‌కు అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవలు నిరంతరం కొనసాగించి పేద ప్రజలకు వైద్య సేవలు తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ జైపాల్, వైద్య బృందం, సీపీఐ(ఎం) వివేకానందానగర్ శాఖ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు బి.రాంబాబు రామారావు మన్మధరావు కామేశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-కీసర

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే పండుగలలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఒకటని శక్తి స్వరూపమైన అమ్మవారు తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో దర్శనమిస్తూ భక్తులను అనుగ్రహించే దుర్గామాతను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మెన్ మీసాల మల్లేష్ , కౌన్సిలర్ పంబల్ల సరితా రమేష్, నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యనగర్ కాలనీ అధ్యక్షులుగా శ్రీనివాస్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అయోధ్యనగర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎస్.శ్రీనివా స్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన కాలనీ సర్వసభ్య సమావేశంలో కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాలనీ ఉపాధ్యక్షులుగా వి.పూర్ణ చందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా వి.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా జె. ఆంజనేయులు, కోశాధికారిగా ఎ.సురేష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎం.సతీష్, ఎ.రమేష్, వి.రమేశ్, జె.ప్రేమ్ కుమార్, డి.నర్సింగ్ గౌడ్, సిహెచ్ మురళీధర్, వై.మారుతీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాలనీ వాసులందరి సహకారంతో కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. కాలనీలో రోడ్లు, డ్రయినేజీ, తాగునీటి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

'రెడ్డీ కాలనీ అభివృద్ధికి అందరి సహకారం అవసరం'



నవతెలంగాణ-బోడుప్పల్

రెడ్డి కాలనీ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని కాలనీ అధ్యక్షులు జోలం శశిప్రీతం పేర్కొన్నారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెడ్డి కాలనీ ప్రధాన ముఖద్వారం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తనను కాలనీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బాధ్యతగా తన సొంత డబ్బుతో కమాన్ ఏర్పాటు చేశానన్నారు. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలన్నారు. సమష్టి కృషితోనే అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధ్యం అన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు ఎ.జంగారెడ్డి, కె.రోశిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, ప్రభాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, కోశాధికారి సన్నీ యాదవ్ ఉన్నారు.

ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు



- మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యేని గజ మాలతో సత్కరించిన కార్పొరేటర్



నవతెలంగాణ- కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ జన్మదిన శుభసందర్భంగా,ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్మించిన సాయిబాబా దేవాలయంలో, ఎమ్మెల్యే గాంధీ పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులందరితో కలిసి భారీ సంఖ్యలో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి గజ మాలతో వారిని సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, శ్రేణులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు పోరాటాలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మల్కాజిగిరి జర్నలిస్టుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం గౌతమ్ నగర్ సంక్షేమ భవనంలో నిర్వహించారు. పని చేస్తున్న ప్రాంతంలో ఇంటి స్థలం (ఇండ్లు) ఇవ్వాలి, కుటుంబానికి ఆరోగ్య భద్రత, పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో విద్య, గుర్తింపు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గౌరవ వేతనం ఇవ్వాలని ప్రెస్ క్లబ్ సభ్యులు పబ్బు మల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవి కొత్త కోరికలు కావు ప్రభుత్వ పాలకులు ఇచ్చిన హామీలే.. ఎందుకు అమలు చేయటం లేదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దశాబ్దాలుగా మాయ మాటలతో పాలకులు జర్నలిస్టులను దగా చేస్తున్నారని పలువురు సీనియర్ విలేకర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘ కాలంగా ఆచరణకు నోచుకోని ఆకాంక్షల పై అన్ని రాజకీయ పార్టీలు స్పందించాలని కోరారు. తాము అనుకుంటే ప్రజలను ఆలోచింప చేయగలమని రాజకీయ నాయకుల జీవితాలను తారుమారు చేసే శక్తి జర్నలిస్టులకు ఉంటుందని మాకు ఇచ్చిన హామీల విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రంలో మల్కాజిగిరి నియోజక వర్గ పరిధిలో పనిచేస్తున్న ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

నా ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్న

- వివాహ సేకరణకు అనూషా రెడ్డి కోచర్ ఇప్పుడు బ్రాండ్
- 5వ వార్షికోత్సవం వేడుకలకు హాజరై కొత్త కలెక్షన్‌ను ప్రారంభించిన నటి పాయల్ రాజ్‌పుత్

నవతెలంగాన-సిటీబ్యూరో

పండగ, వివాహ సేకరణకు ప్రసిద్ధి చెందిన ప్రసిద్ధ ఫ్యాషన్ లేబుల్ అనుషారెడ్డి కోచర్ తన 5వ వార్షికోత్సవం వేడుకలను నిర్వహించింది. ఈ సందర్భంగా తన స్టోర్‌ను విస్తరించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ టెంపుల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నటి పాయల్ రాజ్‌పుత్ ముఖ్య అతిథిగా హాజరై అనుషారెడ్డి కోచర్ వస్త్రాల కొత్త కలెక్షన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ నటి తేజస్వి మదివాడ, అనూషా రెడ్డి కోచర్ వ్యవస్థాపకరాలు, క్రియేటివ్ డైరెక్టర్ అనూషా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన స్ఫూర్తిదాయకమైన విజయగాథను అనుషారెడ్డి పంచుకున్నారు. ఐదు సంవత్సరాల క్రితం దసరా రోజున కేవలం రెండు కుట్టు యంత్రాలు, ఇద్దరు ఉద్యోగులతో ప్రారంభమైన ప్రయాణం, ఇప్పుడు 38 మంది ప్రతిభావంతులైన వ్యక్తుల బృందానికి ఉపాధి కలిపిస్తుంది అన్నారు. తమ బ్రాండ్ దాని అసాధారణమైన వివాహ సేకరణలకు బలమైన ఖ్యాతిని ఏర్పరచుకుంది అని, సెంటిమెంట్‌తొ ప్రతి దసరా సీజన్‌లో, కొత్త వెస్టన్, ఎత్నిక్ మరియు పార్టీ ఎలిగాన్స్ కలెక్షన్స్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లుగా తన ఖాతాదారుల నుండి లభించిన మద్దతు, ప్రేమకు నేను చాలా కృతజ్ఞురాలిని అని అనూషా రెడ్డి అన్నారు. "మా కస్టమర్ల కోసం అత్యంత సంతోషకరమైన, అధునాతనమైన వివాహ సేకరణను తీసుకురావడానికి మేము ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాము" అన్నారు.



పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ అనూషా రెడ్డి కోచర్ తీసుకొచ్చిన కొత్త కలెక్షన్‌లకు, అందుబాటులో ఉన్న డిజైన్‌లకు తాను చాలా ఆకర్షితురాలిని అయ్యానని అన్నారు. మోడల్స్, ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సందడితో ఈ వేడుక ఆకట్టుకుంది.

తెలంగాణ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేసింది



- మూసాపేట్ యూపీహెచ్‌సీ సందర్శనలో...
- కూకట్‌పల్లి జోన్ వైద్యాధికారి డాక్టర్ రామ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి జోన్ వైద్య అధికారిగా బాధ్యతలు స్వీకరించిన, డాక్టర్ రామ్ కుమార్ మొదటి సరిగా మూసాపేట్‌లోని నగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ రామ్ కుమార్ డాక్టర్ మౌనిక, ఆశా వర్కర్లతో మాట్లాడి ఆసుపత్రి యొక్క పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ కుమార్ మాట్లాడుతూ మూసాపేట్ ఆరోగ్య కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేసిందనీ, ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య స్థితులను తెలుసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకొని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, వాటికీ కావలసిన వైద్య సేవల కొరకు తన వంతు కృషి చేస్తానని డాక్టర్ రామ్ కుమార్ తెలియపరిచారు. సక్రమంగా విధులు నిర్వహిస్తూ వైద్య సేవల పట్ల సంతృప్తి చెందానని వైద్యులను అభినందించారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

సీఎం కేసీఆర్ ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డి పేరు ప్రకటించిన సందర్భంగా ఆదివారం మల్కాజిగిరిలోని సాయి నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హైటెక్ విజయం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్, కేటీఆర్‌లకు కానుక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ



- సంఘ సేవకులు సిద్ధంరెడ్డి గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేకగా బతుకమ్మ సంబరాలు నిలుస్తాయని ప్రముఖ సంఘ సేవకులు సిద్దంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ మల్లికార్జున నగర్‌లో మహిళలు యువతులు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో హుషారుగా సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికితీయడానికి బతుకమ్మలు దోహదపడతాయన్నారు.

రంగారెడ్డి నగర్ డివిజన్‌లో...

డివిజన్ పరిధి గిరినగర్‌లోని రేషన్ షాప్ చౌరస్తా ప్రాంగణంలో మహిళలు, యువతులు చిన్నారులు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు.



శ్రీ దుర్గాదేవి అమ్మవారికి కిరీటాల సమర్పణ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

శ్రీ దుర్గాదేవి మాత శరన్నవరాత్రులు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో సీసల బస్తిలో గల నవదుర్గ ఆలయంలో అమ్మవారికి వెండి కిరీటాలను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కుటుంబ సభ్యులు ఆదివారం ఆలయ ధర్మకర్త శ్రీకాంత్ చార్యులకు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ నవదుర్గాదేవి మాత ఈ ప్రాంత ప్రజలందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, కుటుంబ సభ్యులు కొలుకుల సత్యనారాయణ, లక్ష్మి, కొలుకుల శశికళ జగన్, కొలుకుల జ్యోతి జైహింద్, సాయినరసింహ కార్తీక్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల 2023 మ్యానిఫెస్టోని విడుదల చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 125 డివిజన్ పరిధిలో గాజులరామారం xరోడ్స్, 126 డివిజన్ పరిధిలో జగద్గిరిగుట్ట బస్సు స్టాప్ దగ్గర,127 డివిజన్ పరిధిలో ఐ.డి.పి.ఎల్ x రోడ్స్, 128 డివిజన్ పరిధిలో రోడ మెస్త్రీ నగర్ చౌరస్తాలో,129 డివిజన్ పరిధి షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, 130 డివిజన్ పరిధిలో సూరారం x రోడ్స్, 131 డివిజన్ పరిధిలో అంబెడ్కర్ నగర్ x రోడ్స్, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర చౌరస్తా కుత్బుల్లాపూర్ గ్రామంలో, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, టపాకులు, మిఠాయిలు పంచి, సంబరాలు చేసుకున్నారు.

బీఆర్ఎస్ నాయకుల సమావేశం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచనల మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని మైత్రేయి నగర్లో, ప్రియాంక నగర్, కూన మహాలక్ష్మి నగర్, సిద్ధార్థ నగర్, మరాఠీ బస్తీలలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, డాక్టర్.హుస్సేన్, మేడ్చల్-మల్కాజిగిరి ఫిషరింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, వార్డు సభ్యుడు వెంకటస్వామి,

మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను గెలిపించండి



- మైనంపల్లి వాణి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును భారీ మెజారిటీతో గెలిపించాలని మైనంపల్లి వాణి హన్మంతరావు కోరారు. ఆదివారం ఆమె 134 డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మీ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీనిచ్చారు. ఏ సమస్య ఉన్న ఇకనుంచి నేను ముందుంటా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలవంత రెడ్డి, రాజా సింహారెడ్డి, నాగేశ్వరరావు, రామకృష్ణ, లక్ష్మీ కాంత్ రెడ్డి, రాజు యాదవ్, బత్తుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సెలెస్టీ స్కిన్ లేజర్, హెయిర్ క్లినిక్ ప్రారంభం



నవతెలంగాన-సిటీబ్యూరో

పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు ఎక్కువగా చర్మ వ్యాధులకు, హెయిర్ ఫాల్స్‌కి గురవుతున్నారని సినీనటి వైష్ణవి చైతన్య అన్నారు. ఆదివారం ఆమె కోకాపేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సెలెస్టీ స్కిన్ లేజర్, హెయిర్ క్లినిక్‌ని సినీనటులు ఆనంద్ దేవరకొండ, విరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చర్మ వ్యాధుల్లో, హెయిర్ ట్రీట్మెంట్ కోసం ప్రస్తుతం అధునాతన శస్త్ర చికిత్సలు నగరంలో కూడా అందుబాటులోకి వచ్చాయని, ఒకప్పుడు ముంబై, చెన్నై, బెంగళూరు, ఇతర దేశాలకు వెళ్ళాల్సి వచ్చేదని అన్నారు. అత్యాధునిక పరికరాలతో, ప్రపంచ స్థాయి వైద్యం అందించేందుకు సెలెస్టీ స్కిన్ లేజర్, హెయిర్ క్లినిక్‌ని కోకాపేట్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె నిర్వాహకులను అభినందించారు. నేటి యువత, మహిళలు స్కిన్‌కేర్, హెయిర్ పై ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నారని, అలాంటి వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నగర వాసుల అవసరాలు తీర్చేందుకు నగరంలో మరిన్ని శాఖలు తెరవనున్నామని నిర్వాహకులు డాక్టర్ రాజ్ కిరీటి ఈ.పి, డాక్టర్ శ్రీదేవి తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ రేణుకానగర్‌లో బీఆర్ఎస్ పార్టీకు చెందిన సుమారు 50 మంది నాయకులు ఆదివారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరించి మల్కాజిగిరిలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన సీనియర్ నాయకుడు మహేష్ గుప్తా (రేణుకా నగర్), రాజు (జెజె నగర్), అటోని, మహిళా నాయకురాలు విజయ లక్ష్మి (రేణుక నగర్) తదితరులు మాట్లాడుతూ...మల్కాజిగిరిలో మళ్లీ మైనంపల్లి హన్మంతరావు గెలుపు ఖాయమని విజయానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, చాకో, కుంతి శ్రీను, వెంకటేష్, చెన్నారెడ్డి, కపిల్, టిక్కం, సాయి తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం..



- వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రంగారెడ్డి నగర్ 127 డివిజన్ వెంకట్రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ ఆసోసియేషన్ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌నీ తన నివాస కార్యాలయం వద్ద కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పి.వివేకానంద్ తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. అడిగిన వెంటనే తమ బస్తీలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి సహకరిస్తూ సంక్షేమ పథకాలను బస్తీ వాసులుకు అందరికి అందించడానికి కృషి చేస్తునందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికలలో బస్తీ వాసులు అందరు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తమ బస్తీ అభివృద్ధిని ఇలాగె కొనసాగించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సతీష్ గట్టోజి, జనరల్ సెక్రటరీ సుదర్శన్ గౌడ్, ఎన్ లక్ష్మణ్ గౌడ్, ఎం డి .రషీద్, శ్రీనివాస్ గౌడ్, రామా కృష్ణ వైస్ ప్రెసిడెంట్స్ సయీద్ సాదక్, సాయి గౌడ్, రవి గౌడ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో సేవలందిస్తూ వినియోగదారుల మన్నలను పొందాలి



నవతెలంగాణ-దుండిగల్

వినియోగదారులకు నాణ్యతతో సేవదిస్తూ వారి మన్నలను పొందినప్పుడు వ్యాపారాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత స్థానిక కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ మల్లంపెట్‌లోని 26వ వార్డులో ఆదివారం మోడరన్ బాస్కెట్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి గెలుపు ఖాయం

- సీనియర్ నేత అనిల్ కిషోర్ గౌడ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని సీనియర్ నేత అనిల్ కిషోర్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గం అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డిని ప్రకటించి ఆయనకు పార్టీ అధిష్టానం బీఫామ్ ఇవ్వడంతో వెంకటాపురం డివిజన్‌లో హర్షం వ్యక్తం చేశారు. ఆయన పార్టీ సీనియర్ నాయకులతో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, టపాసులు కాల్చారు. అనంతరం అనిల్ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో మూడోసారి కూడా బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి ఘన విజయం సాధిస్తారన్నా రు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మర్రిని భారీ మెజార్టీతో విజయం సాధించటం ఖాయమని నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు.

మున్నూరుకాపు మహిళా శక్తి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళా శక్తి అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్రంతో పాటు నగర నలుమూలల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను కొలుస్తూ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగ మహిళా శక్తిని చాటుతుందని, మున్నూరుకాపు మహిళా శక్తి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అనేక మహిళా చైతన్య కార్యక్రమాలను చేపడుతున్నామని, వారి ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్. వేణుగోపాల నాయుడు, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కోఆర్డినేటర్లు పగడాల అరుణ్ కుమార్, తుడి జనార్ధన్, తెలంగాణ మున్నూరుకాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పెరుక రమేశ్, పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ అఖిల్ పటేల్, అభిషేక్ పటేల్, రాజేందర్ పటేల్, నిఖిల్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. దీనిలో ఈఎస్‌సీఐ డైరెక్టర్ ఎస్‌డీజీ 6 అమలును ప్రోత్సహించడానికి స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యంపై ప్రదర్శనను అందించిన సాంకేతిక సెషన్‌ను కలిగి ఉందని ఈ సందర్భంగా అన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

సంపదపెంచు-సంపదపంచు నినాదంతో బీఆర్ఎస్ మేనిఫెస్టో

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగ బాలు

నవతెలంగాణ-ఓయూ



కేసీఆర్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళ్ళలంటే భయపడుతున్నారు. కేసీఆర్ మేనిఫెస్టోతో ఢిల్లీ పెద్దలకు భూకంపం వచ్చిందన్నారు. రైతు బంధు 16వేల ప్రకటనతో రైతుల ఆనందానికి అవధులు లేవన్నారు. సౌభాగ్య గృహలక్ష్మీ పేరుతో ప్రతి మహిళకు నెలకు రూ.3వేలతో ప్రతి ఇల్లు మహిళ సంతోష లక్ష్మీగా మారనుందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం పదిహేను లక్షలతో ఆరోగ్య తెలంగాణకు నాంది పలికారు. 400లకే సిలిండర్ ప్రకటనతో ప్రతి కుటుంబం డిసెంబర్ కేసీఆర్ దే అని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఆసరా పెన్షన్ల పెంపుతో బలహీన వర్గాలు మరింత బలాన్ని చేకూర్చితుందని, ప్రతి రేషన్‌ఇకసన్నబియ్యంతో ప్రతి ఒక్కరు లబ్దిపొందనున్నారు. తెల్ల రేషన్ కార్డు వారికి 5లక్షల భీమతో కేసీఆర్‌పై ప్రజలకున్న ధీమా అని ఆయన అన్నారు. అనాథల పిల్లల కోసం ప్రత్యేక పాలసి.అగ్రవర్ణ పేదలకు గురుకులాలు,ఉద్యోగుల సీపీఎస్ కు అధ్యయన కమిటీతో సబ్బండ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరొక్క మారు కేసీఆరు అని ప్రజలందరూ విజయగానం చేస్తున్నారు. ఇలా కేసీఆర్ నేతృత్వంలో బీ ఆర్ఎస్ కారు గుర్తుతో విజయఢంకా మోగించనుందని బాలు ధీమా వ్యక్తం చేశారు.

సబ్బండ వర్గాల సంక్షేమానికి దిక్సూచి బిఆర్ఎస్ మ్యానిఫెస్టో



- సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ
- కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-ఓయూ

2023 ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అధ్య క్షుడు కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా కార్పొరేటర్ సామల హేమ ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. సమాజంలోని అన్ని వర్గాల కోసం అద్భుతమై మ్యానిపెస్టో ప్రకటించిన కెసిఆర్ కార్పొరేటర్ సామల హేమ దన్యవాలు తెలిపారు. ముఖ్యంగా మహిళా సంక్షేమానికి ఈ మ్యానిపెస్టో మరింత బలాన్ని ఇచ్చిందన్నారు. సకల జనుల సంక్షేమం కోసం 2014 నుంచే ప్రత్యేకంగా పథకాలు కేసిఆర్ ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఇప్పటికే పదేండ్ల పాలనలో అందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాయన్నారు. ఈరోజు ప్రకటించిన మ్యానిపెస్టో సైతం ఈ దిశగానే ఉన్నదని, ముఖ్యంగా మహిళాలోకానికి ఏంతగానో ఉపయోగపడుతుందన్నారు. గురుకుల కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పడం, అగ్రవర్ణ పేదలకు గురుకులా ఎర్పాటు అంటే విద్యకు పట్టం కట్టడమే అన్నారు.అద్భుతమైన మ్యానిపెస్టో ప్రకటించిన కెసిఆర్ చిత్రపటానిక పాలభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాకీర్, శేఖర్, రాజేష్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పక్క హామీతో ఆరు గ్యారంటీలు

- కార్పొరేటర్ విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఆరుగారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కాగా అమలు చేస్తామని ప్రజలకు తాను వాగ్దానం చేస్తున్నానని ఖైరతాబాద్ కార్పొరేటర్ నియోజకవర్గం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో బంజారాహిల్స్ 11,గౌరీ శంకర్ కాలనీ కాంగ్రెస్ తరపున 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ బస్తీల పర్యటిస్తూ ప్రజలను కలిసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు.పార్లమెంటు సభ్యు రాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసిన6 గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇస్తున్నట్లు తెలియజేస్తూ కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ పలు డివిజన్ల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యుఐనాయకులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

నవతెలంగాణ-ఓయూ



రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించి, బీఆర్ఎస్ అవినీతి పాలనకు అంతం పలుకుతానని సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆదం సంతోష్ కుమార్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదివారం తుకారం గేట్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాటాడుతూ తాను స్థానికున్నని, ప్రజాబలం తనకుందని, రాబోయే ఎన్నికల్లో తాను ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటికి పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని చెప్పారు. రెండు దఫాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ వస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, ఎన్నికల్లో ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేత శ్రీనివాస్ గౌడ్,మాజీ కార్పొరేటర్ ఉమాదేవి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్, యూసఫ్ గూడా కార్పొరేటర్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బండారు రాజ్ కుమార్ పటేల్‌తోకలిసి , యూసఫ్‌గూడ డివిజన్‌లో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. యూసఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ ఏబ్లాక్‌లోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లక్ష్మీ నరసింహ నగర్ నాలా రోడ్డు యూసఫ్ గూడా నుండి తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తు -నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలు యూసుఫ్‌గూడ డివిజన్ ప్రజలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు ,కార్యకర్తలు బారీ సంక్యలో పాల్గోని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యార్ధి మాగంటి గోపీనాథ్ కు పూర్తి మద్ధతు తెలుపుతు పాదయాత్ర ను విజయవంతం చేసారు .ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొనారు.

మేనిఫెస్టోపై గ్యారెంటీ ఇవ్వండి

- జస్టిస్ చంద్రకుమార్

నవతెలంగాణ-బంజారాహిల్స్



మేనిఫెస్టోలపై పటిష్టమైన గ్యారెంటీ ప్రజలకు ఇవ్వాలని మోసం చేసే మేనిఫెస్టో ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఓట్ నీడ్ గ్యారెంటీ ఆర్గనైజేషన్ మాజీ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు.ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సాగరా బేగం ప్రధాన కార్యదర్శి దేవరకొండ నాగరాజులతో కలిసి ఆయన మాట్లాడారు. భారత దేశ రాజకీయ చరిత్రలో నూతన అధ్యయనానికి నాంది పలికినట్లు ఆయన తెలిపారు. మేనిఫెస్టోలోని అంశాలకు గ్యారెంటీ ఇవ్వడం ప్రజాస్వామ్యంలో ఓటర్లకు న్యాయపరమైన హక్కులకు గతంలో నిజామాబాద్ ఎంపీ పసుపు బోర్డు గ్యారెంటీ ఇటీవల కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ అలాగే ప్రస్తుతం ఇస్తున్న 6 గ్యారంటీలు పై గ్యారంటీలపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్కలతో సంతకాన్ని స్వీకరించామని వివరించారు. తమ సంస్థ చేస్తున్న ఈ పోరాటానికి వాలంటీర్లతోపాటు ప్రజల మద్దతు ఉందని ప్రజల న్యాయబద్ధమైన హక్కుల కోసం తాము ఎప్పుడూ పోరాడుతూ ఉంటామని ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం గ్యారంటీ ఆర్గనైజేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, సత్యప్రియ, సతీష్, దూదేకుల సంఘం నాయకులు సత్తార్ సాహెబ్, శ్రీహిత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ రిలీజ్

- హైదరాబాద్‌లో పది మంది అభ్యర్థుల ప్రకటన
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నలుగురికి టికెట్లు
- త్వరలోనే మిగతా స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

నవతెలంగాణ-సిటీబ్యూరో








వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. తాము పోటీ చేయాలన కుంటున్న నియోజక వర్గం నుంచి దరఖాస్తు చేసిన దగ్గర నుంచి టికెట్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ.. సర్వే లు, ప్రజల్లో వారిపట్ల సానుకూలత, అదే సమయంలో పార్టీ పట్ల విధేయత ఉన్న వారి వైపే మొగ్గుచూపింది. రాష్ట్ర వ్యాప్తంగా 119 సీట్ల కుగాను తొలిజాబితాలో 55 మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. వీటిలో హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలు కలిపి 20 అసెంబ్లీ సెగ్మెంట్‌లుండగా.. 14 నియోజక వర్గాలకు అభ్య ర్థుల జాబితా ప్రకటించింది. ఇందులో హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ స్థానాల్లో పదింటిలో అభ్య ర్థులను ప్రకటించి.. అయిదు స్థానా లను పెండింగ్‌లో పెట్టింది. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనూ అయి దింటిలో నాలుగు స్థానాలను ప్రకటించగా..మరోక స్థానానికి అభ్యర్థిని ప్రకటించలేదు.ఒకటిరెండురోజుల్లో హైదరాబాద్ జిల్లాకు సంబంధించి మిగతా అయిదు స్థానాలకు,మేడ్చల్‌జిల్లాలోనిఒక స్థానానికి అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సి ఉంది.

అభ్యర్థులు వీరే..!

ముషీరాబాద్ టికెట్ అంజన్‌కుమార్ యాదవ్, నాంపల్లి ఫిరోజ్ ఖాన్‌కు ఒకే అయ్యింది. షేక్ అక్బర్(మలక్‌పేట), కోట నీలిమ (సనత్‌నగర్), ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్‌హజ్రి(కార్వాన్), మొగిలి సునీత(గోషామహల్), బోయ నగేశ్ (నరేశ్) (చాంద్రయ ణగుట్ట), కె.రవి రాజు(యాకత్‌పుర), రాజేశ్ కుమార్ పులిపాటి (బహదూర్‌పుర), ఎ.సంతోష్ కుమార్‌లకు (సికింద్రాబాద్) టికెట్ కేటాయించారు. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు వస్తే.. ఉప్పల్ నుంచి ఎం.పరమేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ నుంచి తోటకూర వజ్రేశ్ యాదవ్, మల్కాజిగిరి నుంచి మైనంపల్లి హన్మం తరావు, కుత్బుల్లాపూర్ నుంచి కొలన్ హన్మంత్ రెడ్డి బరిలో నిలవనున్నారు. కాగా తొలి జాబితాలో నగరం నుంచి ఇద్దరూ మహిళలకు చోటు కల్పించడం విశేషం.

పెండింగ్‌లో కీలక స్థానాలు!

ఈ ఏడాది తెలంగాణ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎంతో మంది ఆశావహులు ఆసక్తి చూపిస్తున్నారు. దరఖాస్తు సైతం పెట్టుకున్నారు. యావరేజ్‌గా చూస్తే.. ఒక్కో నియోజక వర్గం నుంచి అయిదారు దరఖాస్తులు వచ్చిన.. సర్వేలు, ఆర్థిక, అంగబలం ఉన్న వారికే టికెట్ కేటా యించారు. కొన్నిచోట్ల పరిస్థితులు మరోలా ఉన్నాయి. వీటిలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, అంబర్‌పేట్, కంటోన్మెంట్ సెగ్మెంట్‌లుండగా.. ఉదాహరణకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి మాజీ క్రికెటర్ అజహరుద్దీన్, పీజేఆర్ తనయుడు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి పోటీప డుతుంగా.. ఖైరతాబాద్ స్థానంపై కార్పొరేటర్ విజయారెడ్డి, డీసీసీ అధ్యక్షులు రోహిణ్ రెడ్డి, పీసీసీ నేత వినోద్ రెడ్డిలు ఆశిస్తు న్నారు. అంబ ర్‌పేట్ స్థానాన్ని లక్ష్మన్ యాదవ్‌కు కేటాయిం చాలని వీహెచ్ ఇప్పటికే రిపర్ చేయగా.. ఇదే స్థానం నుంచి నూతి శ్రీకాంత్‌గౌడ్, మోతే రోహిత్ కూడా ఆశలు పెట్టుకున్నా రు. ఇక కంటోన్మెంట్ నుంచి సర్వే సత్య నారాయణ దరఖాస్తు చేసుకోగా.. ఇదే స్థానం నుంచి గద్దర్ కూతురి వెన్నెలను బరిలో దింపితే ఎలా ఉంటుందో ఆలోచిస్తున్నా రు. చార్మినార్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్ వంటి స్థానాలను సైతం పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిలా వుండగా.. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి కుమారుడు ఆదిత్య రెడ్డికి చేదు అనుభవమే మిగిలింది. వీరికే కాక ఎన్నో ఏండ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ.. టికెట్‌పై నమ్మ కం పెట్టుకున్న నాగేష్ ముది రాజ్, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, మెట్టు సాయి కుమార్, రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ వంటి అనేక మంది టికెట్ దక్కకపోవడంతో తమ అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. మరోవైపు వారిని టీపీసీసీ నేతలు బుజ్జగించే ప్రయత్నమూ చేస్తున్నారని సమాచారం.

అమ్మవారి సేవాలో కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ



శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త శ్రీ భూనీల సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గోకలే నగర్ వారి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆదివారం ఊం పోచమ్మ దేవాలయంలో అమ్మవారు బాలా త్రిపరి సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆలయ చైర్మన్ కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ అమ్మవారి నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

కట్టాశేఖర్‌కు ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



గ్రామీణ ప్రాంత వాతావర ణంలో పుట్టి మధ్యతరగతి కుటు ంభం నుంచి వచ్చిన కట్టా శేఖర్ ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా యూని వర్సిటీ లో సంస్కృత విభాగంలో ప్రొ. డాక్టర్ .ముక్తావాణి మార్గ దర్శకంలో కాళిదాసు కృతిషు లలిత కళాహ లో అనే అం శంపై పరిశోధన పూర్తి చేసినందుకుగాను డాక్టరేట్ పట్టాను అందజేశారు. 2001 నుండి ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకునిగా విద్యార్థి సమస్యలపై పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ నాయకునిగా కీలకపాత్ర పోషించారు. డిగ్రీ ప్రయివేట్ లెక్చరర్ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ప్రవేట్ లెక్చరర్స్ సమస్యలను తీర్చినట్లు తెలిపారు. పలువురు కట్ట శేఖర్ ప్రశంసించారు.శేఖర్ కుటుంభం లో ఇది రెండవ డాక్టరేట్ కావడం విశేషం. గతంలో ఇదే ఓయూ నుండి వారి సోదరుడు డా.నాగయ్య కూడా డాక్టరేట్ పొందారు.

అగ్రసేన్ మహారాజ్ అందరికీ ఆదర్శం

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఐక్యతకు అందరి అభివృద్ధికి కృషిచేసిన అగ్రసేన్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా వైస్య ఫెడరేషన్ అగర్వాల్ సమాజ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్ లోని 147వ మహారాజా అగ్రసేన్ జీ జయంతి వేడుకలలో కేంద్ర పర్యటక శాఖ మంత్రి ఎంపీ కిషన్ రెడ్డి,ఉత్తర ప్రదేశ్ ఇండస్ట్రియల్ మినిస్టర్ నందగోపాల్,మాజీఎంపీ, వార్త పత్రిక సీఎండీ, ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు గిరీష్ కుమార్ సంఘితో కలిసి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విగ్రహ వేదిక వద్ద విగ్రహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి పటిష్టంగా ఉంటే అందరిని ఐక్యం చేసి అందరూ ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయవచ్చన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల అమలు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక మంలో మున్నాలా, గోపాల్, శారద, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



మనిషి ఆరోగ్యవంతంగా ఉంటే ఏదైనా సాధించగలమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సనత్‌నగర్‌లోని కేఎల్ఎన్ పార్క్‌లో యోగా సాధన కేంద్రం 19వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రతి ఒక్కరిలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెరిగిందని, యోగా చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని తెలిపారు. యోగా మన నిత్య జీవితంలో ఒక భాగంగా మారిపోయిందని, యోగాతో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. యోగా కేంద్రం నిర్వహకులకు మంత్రి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. యోగా సాధన కోసం వచ్చే వారికి కావాల్సిన షెడ్డు నిర్మాణం, ఇతర సౌకర్యాలు కల్పించడం పట్ల నిర్వహకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ అనేక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించిందని, సంక్షేమ కార్యక్రమాల అమలులో కూడా దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రధాన రోడ్లతో పాటు కాలనీలు, బస్తీల రోడ్లను ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సనత్ నగర్ లో మంచినీటి రిజర్వాయర్ ను నిర్మించి త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, యోగ గురు కృష్ణ, నరేంద్ర బంధు, కిరణ్, నిరంజన్, రవి కుమార్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారికతకు శ్రావణీ సంస్థ చేయూత



- చీదర ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళా సాధికారికతకు శ్రావణి సంస్థ చేయూత ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని వ్యవస్థాపకులు సంస్థ చైర్మెన్ చీదర ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 17నుంచి19 వరకు జరిగే బతుకమ్మ సంబురాల బ్రోచర్‌ను లావణ్య,అలేఖ్య, రాధిక,శ్రావణి,లక్ష్మీలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి నిరుద్యోగం పెరి గిపోయి చదువుకున్న మహిళలు వంటింటికే పరిమితమ వుతున్నారని, వారి చదువుకోవటానికి తాను వినూత్నమైన ఆలోచన చేసి తన సంస్థ ద్వారా తాత్కాలికంగా ఆదాయం ఎక్కువగా లేకపోయినా వారికి నిర్దిష్ట ఆదాయ మార్గాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెల ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ వారు చేసే నూతన ఆలోచనలు ఆవిష్కరణలను ఆ అవగాహన సదస్సులో వ్యక్తపరుస్తూ వారి ఆదాయాన్ని వారే సమకూర్చుకునే విధంగా ప్రోత్సహిస్తున్నానని తెలిపారు.

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్నా..

- మంత్రి తలసాని

నవతెలంగాణ-బేగంపేట్



అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్నానని, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాం గోపాల్ పేట డివిజన్ పీజీ రోడ్డులోని అపార్ట్‌మెంట్ వాసుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన సమావే శానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తలసాని శ్రీనివాస్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమావేశంలో ఏకగ్రీవంగా ప్రకటించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ప్రజలు కూడా ఎంతో సం తోషంగా ఉన్నారని చెప్పారు. గతంలో రోడ్డు, డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదని, తాను వచ్చిన తర్వాత రూ.20 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం, డ్రయినేజీ సమస్యను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. పని చేసే వారిని ఆదరిం చాలని, అప్పుడే మరిన్ని అభివృద్ధి పనులు జరిగేందుకు అవకాశం ఉం టుందని చెప్పారు. విధిగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో అపార్ట్‌మెంట్ సెక్రెటరీ ఉమేష్ అగర్వాల్, శరత్ మంజని, వినయ్, ప్రవీణ్, గోపాల్, ధరమ్ పాల్ అగర్వాల్, రోచా, మీనా చౌదరి, పుష్ప బాప్నా తదితరులు పాల్గొన్నారు.

72వ వారం అంబేద్కర్ జ్ఞానమాల

నవతెలంగాణ-కాప్రా

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు 72వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిం చారు. ఆర్టికల్ 325 ప్రకారం ఓటర్ల జాబితా అందరికీ ఒక్కటే. పార్లమెంట్ ఉభయసభల ఎన్నికలకు రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు సంబంధించిన ప్రాదేశిక నియోజకవర్గాలన్నిటికీ ఒకే ఓటర్ల జాబితా ఉంటుంది. కేవలం మతం, కులం, జాతి, లింగం అనే కారణాలపై తమ పేర్లను ప్రత్యేక ఓటర్ల జాబితాలో చేర్చాలని కోరుకునే హక్కు ఎవరికీ ఉండదని జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో జమ్మిగడ్డ జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, బీజేఆర్ కాలనీ అధ్యక్షులు ఎస్.ఏ రహీం, జ్ఞానమాల టీం సభ్యులు నరసింహ చారి, రవి నాయక్, దయానంద్ నరేంద్రరావు, నాగేష్, రాములు, మల్లేష్, రాము, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నవ దుర్గాయాగంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ తమిళ సై

నవతెలంగాణ-శామీర్‌పేట



మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని అలియబాద్ చౌరస్తాలో ఉన్న రత్నాలయం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నవ దుర్గా యాగం వైభవంగా జరిగింది. ఆదివారం కాళరాత్రి యాగం, మహాగౌరీ యాగం, మహా సిద్ధిత యాగం, కడపపుష్పగిరి పీఠానికి చెందిన శ్రీశ్రీశ్రీ విద్యాశంకరజీ భారతీ స్వామీజీ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. పూర్ణాహుతిలో 1008 మంది మహిళలు పాల్గొనగా 'ఏకాత్మ సహస్ర సహస్రార్చన జరిగింది. కుంకుమార్చన, పూర్ణాహుతిలో రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సై సౌందరరాజన్ పాల్గొన్నారు. ఆమెకు ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు.

పూడూరులో ఘనంగా శ్రీ దుర్గామాత
శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి పురోహితుడు కలగా వెంకట్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ పరిసరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. కాగా మొదటి రోజు శ్రీబాలాత్రిపుర సుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. నిర్వాహకులు కంభం సుమన్ మాట్లాడుతూ అమ్మవారికి ప్రతి రోజు ఉదయం 7.30 గంటలకు తిరిగి సాయంత్రం 7.30గంటలకు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌ది ప్రజల మేనిఫెస్టో

మల్లారెడ్డిదే గెలుపు : డాక్టర్ ప్రీతిరెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్



బీఆర్ఎస్‌ది ప్రజల మేనిఫెస్టో అని డాక్టర్ ప్రీతిరెడ్డి అన్నారు.చామకూర మల్లారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకుని బీఫారం స్వీకరించిన సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం డాక్టర్ ప్రీతిరెడ్డి మాట్లాడుతూ.. మేడ్చల్ ఎమ్మెల్యేగా, మంత్రిగా చామకూర మల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా బీఆర్ఎస్ పార్టీదే హవా నడుస్తోందన్నారు. దేశంలో నంబర్‌వన్ ముఖ్యమంత్రిగా పేరొందిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ల తోపాటు మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న కాలంలో తన మామ మేడ్చల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి ఎందుకు కృషి చేస్తారన్నారు. అనంతరం పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. 2019 ఎన్నికల్లో బోడుప్పల్ కార్పొరేషన్ నుంచి 14 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించామని. ఈ సారి 20 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు చీరాల నర్సింహ, బింగి జంగయ్యయాదవ్, భూక్య సుమన్ నాయక్. మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు బొమ్మకు బాలయ్య, పులకండ్ల జంగారెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్, దాసగల్ల యాదగిరి, జక్కుల రాములు. గుర్రాల వెంకటేశ్ యాదవ్, మోదుగ శేఖర్ రెడ్డి, బొమ్మకు విశ్వనా థ్.కృపాసాగర్. మీసాల యాదగిరి, అలీం, శత్రుఘ్న చంటి శ్రీనివాస్. సిగురు రవికుమార్, పులకండ్ల కీర్తన్ రెడ్డి ఇల్లూరి శ్రీనివాస్ గుప్తా, మోతె రాజు, ఉప్పరి వి. జయ్, మైసగల్ల శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మూడోసారి అధికారం చేపట్టడం ఖాయం

- మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాలు జంకుతున్నాయి
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు ఛీదరించుకుంటున్నారు
- సీఎం కేసీఆర్ పాలనే..తెలంగాణకు శ్రీరామ రక్ష
- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- బీజేపీ, కాంగ్రెసు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో విడుదల చేయడంతో ప్రతిపక్షాలు జంకుతున్నాయని, ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ సారథ్యంలో అధికారం చేపట్టబోతున్నామని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ సుభిక్షంగా ఉందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేషన్‌లోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100 మంది కార్యకర్తలు మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలోనే జవహర్ నగర్ రూపురేఖలు పూర్తిగా మారిపోయానని. 150కోట్లతో కార్పొరేషన్ కొత్తరూపు అవతరించిందన్నారు. జవహర్‌నగర్‌ను బంజారాహిల్స్‌లాగా మారుతుందని అన్నారు. ప్రతిపక్షా పార్టీలు మాట్లాడానికి ఏమీ తోస్తాలేదని, చేసిన అభివృద్ధి కండ్లకు కట్టినట్టు కనిపిస్తుందన్నారు. కార్పొరేషన్‌లో జరిగిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ గడ్డమీద ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్ దక్కడం కష్టమేనని తెలిపారు. పార్టీలో చేరిన బీజేపీ సీనియర్ నాయకుడు మేకల రాజు, కాంగ్రెస్ నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిల్లా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, వల్లపురవి, శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, ఆలూరి రాజశేఖర్, రమేషాచారి, బూడిద వెంకటేష్, కానుగంటి మహేందర్ యాదవ్, బండకింది ప్రసాద్ గౌడ్, రంగుల శంకర్, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వజ్రేష్ యాదవ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం పట్ల హర్షం

నవతెలంగాణ-శామీర్‌పేట



మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆదివారం తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్)ను అధిష్ఠానం ప్రకటించడంతో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్ చిర్రబోయిన రాంచందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు కంకణ బద్ధులై వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కమిటీ పెద్దలకు రాహుల్ గాంధీకి, ఏఐసీసీ అధ్యక్షుడు మాణిక్యం థాక్రేకు, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల దృష్ట్యా పోలీసుల సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న ఎన్నికల దృష్ట్యా హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా అన్ని DCPT, Addl.Dcps, ACPT, సౌత్ జోన్, సౌత్ ఈస్ట్ జోన్, ఈస్ట్ జోన్, సౌత్ వెస్ట్ జోన్, సెంట్రల్ జోన్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లతో ఆదివారం సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్లను A,B,C కేటగిరీలుగా వర్గీకరించడం, ప్రతి PS యొక్క మంజూరైన బలంపై చర్చించారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ (నగదు, మద్యం, ఉచితాలు, డ్రగ్స్, గంజాయి, విలువైన లోహాలు), MCC ఉల్లంఘనలు, బుకింగ్ కేసులు, NBW అమలు, బౌండ్ ఓవర్‌లు, ఆయుధాల డిపాజిట్, రౌడీ షీటర్‌లపై చర్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను ఎలాంటి పక్షపాతం లేకుండా నిర్వహించాలని, లా అండ్ ఆర్డర్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైతే పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులందరినీ ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం అధికారులందరికీ ఆదేశాలు ఇవ్వబడ్డాయి మరియు కొన్ని అంశాలపై వారి సందేహాలను నివృత్తి చేశారు. గత 15 రోజులుగా టాస్క్ ఫోర్స్ పనితీరుపై సమీక్ష జరిగింది. హైదరాబాద్‌లోని 15 ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో ఉన్న 90 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా ఎన్నికలను నిర్వహించేందుకు సీపీ హైదరాబాద్ అధికారులందరూ 'ఫ్రీ, ఫెయిర్ అండ్ ఫర్మ్'గా వ్యవహరించాలని ఆదేశించారు. వారి విధులను నిర్వర్తించడంలో ఏదైనా నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారు. శ్రీ.విక్రమ్ సింగ్ మాన్ IPS Addl.CP LO, Sri.P,IPS Addl.CP స్పెషల్ బ్రాంచ్ పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం స్మారక పురస్కారం ప్రదానం



కల్చరల్:

శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ త్యాగరాయ గాన సభ సంయుక్త నిర్వహణ లో శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా లలిత వేదిక పై భారత పూర్వ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ ఎ.పీ.జే. కలాం 92 వ జయంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా నేటి నిజం దిన పత్రిక సంపాదకుడు బైస దేవదాసు పాల్గొని కలాం స్మారక పురస్కారాలు సామాజిక సేవకులు కడారు సత్య మూర్తికి ప్రపంచ పర్యాటక చరిత్రల రచయిత్రి క్రీడాకారిణి గాయని నర్మదారెడ్డి కి బహూకరించి మాట్లాడారు. భారత జాతి కీర్తిని అంతరిక్ష పరిశోధన రంగం లో ప్రపంచ పటం లో నిలిపేందుకు కృషి చేసిన కలాం దేశ రాష్ట్రపతిగా ఆదర్శనీయంగా నిలిచారని పేర్కొన్నారు పురస్కార గ్రహీతలు సత్య మూర్తి కరుణ సేవా సమితి అధ్యక్షుడు గా చేస్తున్న సేవలు ప్రశంస నీయం అన్నారు.నర్మదా రెడ్డి మహిళలు దీక్ష వుంటే ఏ రంగంలో నైన విజయం సాధించ గలరు అనేందుకు ఉదాహ రణ అని కొని యాడారు. ప్రముఖ రచయిత అంబల్ల జనార్దన్ అధ్యక్షత వహించిన సభలో సంఖ్యాశాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. రఘు శ్రీ స్వాగతం పలికారు. కార్యక్రమానికి తొలుత కవి సమ్మేళనం, వాణీ రమాసుందరి శిష్య బృందం నృత్య ప్రదర్శనలు జరిగాయి సంస్థ అధ్యక్షుడు రామ చంద్ర రావు పర్యవేక్షణ చేశారు.


ప్రగతిభవన్‌లో ఆదివారం సీఎం కేసీఆర్‌ను గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.
- నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆరోగ్య సమస్యలతో బాధ పడుతు సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మ హత్య చేసుకున్న ఘటన దోమ లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇనెస్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివ రాల ప్రకారం హిమాయత్ నగర్ లోని వెలమ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్న జగిత్యాల మహాలక్ష్మి నగర్ కు చెందిన దొనకంటి సాయిరాం (32) మాదాపూర్‌లో సాఫ్టువేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సాయిరాం ఎలుకల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. హైదర్గూడా అపోలో ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న దోమలగూడ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించి పూర్తి వివరాల కొరకు దర్యాప్తు చేపట్టారు

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరు

- బీఆర్ఎస్ పార్టీ అంబర్ పేట అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్

నవతెలంగాణ-అంబర్‌పేట



కెసిఆర్ నాయకత్వంలో రూపొందిన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తెలంగాణ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకి మరి ముఖ్యంగా మహిళలకు ఈ మేనిఫెస్టో ఎం తో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే రాష్ట్రం లో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నప్పటికీ, తెలంగాణలో ఉన్న ఆసరా పింఛన్‌దారుకు రూజ2016 రూపాయల నుండి 5016 రూపాయలు పెంచుతారన్నారు. అలాగే అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3వేలు అందించే కార్యక్రమం చేస్తామని, అర్హులైన లబ్ధిదారులకు అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తానని తెలియ జేశారు. దేశానికి వెన్నెముక అయినటువంటి రైతు, రైతే రాజు అని ప్రతి పార్టీ అనడం తప్ప ఏ పార్టీ కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిజంగా రైతుని రాజు చేస్తున్న పార్టీ బిఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ అని అన్నారు. రైతు బంధు పథకం ఎకరానికి పదివేల నుండి 16 వేలకు పెంచారని, అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేసే కార్య క్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

పథకాలతో ముందుకు వెళుతున్న కేసీఆర్ ప్రభుత్వం

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలతో ముందుకు వెళుతున్న కెసిఆర్ ప్రభుత్వం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ముషీరాబాద్ గాంధీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రజల మనిషి కెసిఆర్ అని అన్నారు. మేనిఫెస్టో లో లేని అంశాలను కూడా కేసీఆర్ అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పథకాలతో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు, అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసిని తీసుకు వచ్చారని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం, ప్రస్తుతం ఉన్న పథకాన్ని కొనసాగించడం అగ్రవర్ణాల పేదలను ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్యాస్ సిలిండర్ ధరను బిజెపి ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచితే కేసీఆర్ తగ్గించారన్నారు.సౌత్ ఇండియాలో ఏ సీఎం ఇప్పటి వరకు హ్యాట్రిక్ సాధించ లేదని, కానీ ఈ సారి కెసిఆర్ హ్యాట్రిక్ కొడతారని ధీమా వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కోసం కెసిఆర్ ఆరోగ్య రక్ష, అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం, ఆసరా పెన్షన్ మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేస్తాం అని అవ్వ తాతలకు భరోసాని ఇచ్చారన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 లకు పెంచుతున్నార న్నారు.రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 పెంచడం రైతు రాజ్యానికి నిదర్శనం అన్నారు.అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3000 అందిస్తామని తోబుట్టువుగా నిలుస్తున్నారని కొనియాడారు. అర్హులైన లబ్దిదారులకు, అక్రిడేశన్ కలిగిన జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తూ పేదల ప్రభుత్వంగా చెరగని ముద్ర వేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో యువనాయకులు ముఠా జైసింహ, ముచ్చ కుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు



వ్యవసాయ అధికారులను బదిలీ చేయడం బాధాకరం



- వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా సస్పెన్షన్ వేటు వేయడం దారుణం
- అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేసి పోస్టింగ్ ఇవ్వాలి
- తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మండల వ్యవసాయ అధికారులు సీజన్ కు ముందే ఎరువుల ప్రణాళికను జిల్లా అధికారులకు సమర్పించినప్పటికి సరఫరా జాప్యానికి బాధ్యులను చేసి వారు ప్రభుత్వానికి ఏలాంటి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా సెస్పెన్షన్ వేటు వేయడం, ఇతర జిల్లాలకు బదిలీ చేయడం బాధాకరమని తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఛైర్మన్ బి.కృపాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం నారాయణగూడలోని తాజ్ మహల్ హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సస్పెండ్ అయిన అధికారులపై వెంటనే సస్పెన్షన్ ను ఎత్తివేసి, అదే జిల్లాలో పోస్టింగ్ ఇవ్వాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న మండల వ్యవసాయ అధికారులకు కార్యాలయాల నిర్వహణ కోసం వాహన సౌకర్యం, కంప్యూటర్ ప్రింటర్స్, ఇంటర్ నెట్, అటెండర్, నిర్వహణ ఖర్చులు మంజూరు చేయాలని కోరారు.అదే విధంగా అన్ని శాఖల మాదిరిగానే వ్యవసాయ శాఖలో కూడా మండలాలు, జిల్లాలకు పోస్టులు మంజూరు చేసి ప్రమోషన్లు, బదిలీలు చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా స్థాయి అధికారులు రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శికి సరైన వివరాలు సమర్పించకుండా కొందరు అధికారులపై మాత్రమే ఉద్దేశపూర్వకంగా నివేదించినందుకు బాధ్యులపై చర్యలు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించిన క్షేత్రస్థాయి సిబ్బందిపై చర్యలు చేపట్టడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు రైతు బంధు, రైతు బీమా, వరి దాన్యం కొనుగోలు, రైతు రుణమాఫీ, పిఎం కిసాన్ వంటి కార్యక్రమాలలో ఎలాంటి అవినీతికి తావులేకుండా పూర్తి నిబద్ధతతో రైతులకు సేవలు అందిస్తున్న వ్యవసాయ శాఖకు కొత్తగా ఏర్పడిన 23 జిల్లాలు, 114 మండలాలకు కొత్త పోస్టులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు ఉన్నప్పటికి సరైన ప్రాతిపాదనలు చేయకపోవడం శోచనీయమన్నారు. అసోసియేషన్ మహిళా విభాగం నాయకులు విజయ నిర్మల, విజయలక్ష్మి, పలు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.


త్యాగరాయగానసభలో దేవి శరన్న రాత్రులు ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన నాట్య కార్యక్రమంలో చిన్నారి కృతిక పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట

సంబరాలు నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-అంబర్‌పేట

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలందరికీ ప్రయోజనం కలిగే విధంగా అద్భుతమైన మ్యాని ఫెస్టోను విడుదల చేశారని, రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని బీఆర్ఎస్ శ్రేణు లు చేసుకున్నారు. రెండవ సారి అంబర్ పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విజయం ఖాయమని పేర్కొంటూ, గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, పద్మా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు మేడి ప్రసాద్, ఎర్ర భీష్మ దేవ్, చంద్రమోహన్, సిద్ధార్థ ముదిరాజ్, కొమ్ము శ్రీనివాస్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో జ్ఞానం నింపిన అబ్దుల్ కలాం

- తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పిఎస్.నంద



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అత్యున్నత రాష్ట్రపతి పదవిలో ఉన్నప్పుడు అబ్దుల్ కలాం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని నింపడానికి ప్రయత్నం చేశారని తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి పిఎస్.నంద అన్నారు.ప్రపంచ విద్యార్థుల దినోత్సవం, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త జక్కుల విజ్ఞతకు డాక్టర్ అబ్దుల్ కలాం స్మారక అవార్డు-2023ను అందజేశారు.ఈ సందర్భంగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మాధవ్ మాట్లాడుతూ 1998లో భారతదేశ పొక్రాన్-యి అణు పరీక్షలకు కీలకమైన సంస్థతో సాంకేతిక రాజకీయ పాత్రను పోషించారని భారత రాష్ట్రపతికి ముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పని చేసి దేశాభివృద్ధికి అబ్దుల్ కలాం ఏనలేని కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం చూపిన బాటను నేటి విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకుని ఇంజనీరింగ్ టెక్నాలజీలో పరిశోధనలు చేసి దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పాతబస్తీ గౌలిపురా ప్రాంతానికి చెందిన ప్రముఖ విద్యావేత్త జక్కుల విజ్ఞత, ఐఐటి పుస్తకాలకు విద్యావేత్త, కంటెంట్ రైటర్ గా ప్రస్తుతం ఆమె షంషేర్ గంజ్ లోని శారదా విద్యాలయంలో గణిత ఫిజిక్స్ శాస్త్రంలో కో-ఆర్డినేటర్, ఫ్యాకల్టీ మెంబర్ గా సేవలందించడం, ఒలంపియాడ్ పరీక్షల కోసం ప్రశ్న పత్రం సెట్ చేయడం వివిధ ఐఐటి ఫౌండేషన్ పుస్తకాలకు కంటెంట్ రాయడం బోధనా పద్ధతుల్లో ఆమె నైపుణ్యం, చేసిన విశిష్ట సేవలను గుర్తించి కౌన్సిల్ ఆధ్వర్యంలో 'డాక్టర్ అబ్దుల్ కలాం స్మారక అవార్డు-2023'ను అందజేసి, ఆమెను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిపి.మురళీ మోహన్, ఉపాధ్యక్షులు ఉజ్వల్ చందర్, సంఘ సేవకులు కాశమోని శ్యామ్ రావు, న్యాయవాదులు శ్రావణి, కావలి భార్గవి, పోలిశెట్టి అఖిల్ తదితరులు పాల్గొని జక్కుల విజ్ఞతకు శుభాకాంక్షలు తెలిపారు.

'రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం వల్లే

దళితులు అభివృద్ధికి నోచుకోలేదు

- ప్రొఫెసర్ కాశీం

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాజ్యాంగాన్ని పాలకులు సక్రమంగా అమలు చేయకపోవడం వల్లనే దళితులు నేటికీ అభివృద్ధికి నోచుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ కాశీం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సైఫాబాద్ లోని సామ్రాట్ కాంప్లెక్స్ లో 'ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర మహా సభ' నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించి ఇచ్చిన రాజ్యా ంగాన్ని దళితులు కాపాడుకో వాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోలేకపోతే మనల్ని కాపాడే వారు ఎవరూ ఉండారని హెచ్చరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు గడిచినా దళితుల స్థితిగ తుల్లో మార్పు రాలేదని, ఆర్థిక, రాజకీయ, అంటరాని తనం, సామాజిక అసమానతలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సమతా సైనిక్ దళ్ జాతీయ ఛైర్మన్ డాక్టర్ హెచ్.ఆర్.గోయల్, రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య మాట్లాడుతూ యువతీ, యువకులకు అంబేద్కర్ సిద్ధాంతాలు బోధించి, వారిని మానసికంగా, నైతికంగా తీర్చిదిద్దడం తమ సంస్థ లక్ష్యమన్నారు. యువతలో చట్టం, న్యాయం పట్ల అవగాహన పెంపొందించి క్రమ శిక్షణ కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తమ సంస్థ ఎంతో కృషి చేస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో సమతా దళ్ జాతీయ నాయకులు ఎన్.చంద్రయ్య, అశోక్ షిండే, డి.యాదయ్య, వైద్యనాథ్, వై.శ్రీనివాస్, డి.లక్ష్మయ్య, ఎం.విజయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి

నవతెలంగాణ- ముషీరాబాద్

గుర్తుతెలియని యాచకుడు మృతి చెందిన గడ ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన విరాల ప్రకారం ముషీరాబాద్ ఎస్బీఐ బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఫుట్ పాత్ పైన బిక్షటన చేస్తూ జీవితం సాగిస్తున్న గుర్తుతెలియని వృద్ధుడు (60) మృతి చెందిపడి ఉన్నాడు. అటువైపుగా వెళ్తున్న స్థానికులు ఇది గమనించి పోలీసులకు సమా చారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ హాస్పటల్ మార్చరీలో భద్రపరిచారు. కేసు నమోదు చేసి మృతుడి వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు



- సాధ్వి నిరంజన్ జ్యోతి

నవతెలంగాణ-ముషీరాబాద్

పేదల సంక్షేమం, బీసీలకు న్యాయం జరగాలంటే బీజేపీ ద్వారానే సాధ్యమని కేంద్ర గ్రామీ ణాభివృద్ధి. శాఖ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి విమర్శించారు. బిజేపి ఓబిసి మోర్చా జాతీయ నాయకులు పూన రాజు ఆధ్వర్యంలో ముషీరాబాద్ మహమ్మ దియ ఫంక్షన్ హాల్లో ఆదివారం గంగ పుత్రుల ఆత్మయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మెళ నానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు సాధ్వి నిరంజన్ జ్యోతి, జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాధ్వి నిరంజన్ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పేదల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కుటుంబ సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఇచ్చారని, రాష్ట్రంలో నిరుపేదలకు సొంతింటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సీఎం కేసీఆర్ తప్పుదారి పట్టించారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ రాం, సీకే శంకర్, బిజ్జి కనకేష్, పూస రాజు, గంగ పుత్ర సంఘాల నాయకులు గడవ శ్రీహరి, మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తోటి జర్నలిస్టులు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దత్తాత్రేయ కుటుంబానికి పలు వురు ఆర్థిక సహాయం అందజేశారు.హిమాయత్ నగర్ డివిజన్ లోని తోటి జర్నలిస్టులు వాజేందర్, ఆకుల శ్యామ్ సుందర్, జెట్టి రాజులు కలిసి ఆదివారం హిమాయత్ నగర్ లోని దత్తాత్రేయ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన సతీమణి నిర్మలకు రూ.56 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.మానవతా దృక్పథంతో స్పందించి దత్తాత్రేయ కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి, ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ ఛైర్మన్ మణికొండ వేదకుమార్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి, హిమాయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుతారి యాదగిరి, ఆర్.అశోక్ కుమార్, డి.రాజేందర్ కుమార్, ఎన్.రాజేంద్ర ప్రసాద్ ముదిరాజ్, కృష్ణయాదవ్, పి.ప్రభాకర్ గౌడ్, సర్వరాజ్, మాధవి, రాఘవేంద్ర తదితరులు ఆర్థికంగా చేయూతనందించినందుకు వారికి జర్నలిస్టులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీబాలాత్రిపుర సుందరిగా మహంకాళి అమ్మవారు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో మొదటిరోజు శ్రీ బాలాత్రిపుర సుందరిగా మహం కాళి అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం 4:15గ లకు అబిషేకం, అలంకరణ , కుంకుమార్చన, ఆకాండ దీపారాధన, దుర్గా హెూమాలు నిర్వహిం చినట్లు భక్తులు తెలిపారు. కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. వారిని సేవా సమితి అధ్యక్షులు వై శంకర్ గౌడ్ సన్మానించరు. కార్యక్రమంలో చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణగౌడ్, వైస్ ప్రెశిడెంట్ రంగంపల్లిరాజు, జనరల్ సెక్రెటరీ బిండి మల్లి కార్జున్ గౌడ్ , కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ ,సెక్రటరి చంగళి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కవి దినకరాచారి కవిత్వం ప్రశ్నలను సంధించే విధంగా ఉంటుంది

- కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత కే శివారెడ్డి

నవతెలంగాణ - ముషీరాబాద్



కవి దినకరాచారి కవిత్వం ప్రశ్నలను సంధించే విధంగా ఉంటుంది అని కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత కే శివా రెడ్డి తెలిపారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం తెలం గాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన సభలో కె.దివాకరాచారి కవితా సంపుటి 'మనుషులమై బ్రతుకాలి' ని శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్ర ముఖ రచయిత పాలపిట్ట సంపాదకులు గుడిపాటి,ప్రముఖ విమ ర్శకురాలు పి.జ్యోతి,తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తంగి రాల చక్రవర్తి, హాజరై మాట్లాడుతూ. మనుషులమై మన బతకాలి అని కవులు స్పష్టం చేస్తున్నారు. దివాకరాచారి ఆ బాధ్యత భుజాన వేసుకుని నడుస్తున్నారని అభినందించారు. మానవ సంబంధాలు ఎంత రంధి పడుతున్నాయో తెలియజేసే పుస్తకమే మనుషులమే బ్రతకాలి అని అన్నారు. వృత్తిరీత్యా జంతుశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసిన ఈ కవిలో నిత్య చైతన్యశైలి అయిన సామాజిక విశ్లేషకుడు దివాకరాచారి అని అన్నారు. కవిత్వంలో వస్తువైవిధ్యం అపారం, ముఖ్యంగా మహిళల మీద గౌరవంతో, ప్రేమతో రాసిన కవితలు దీనిలోచాలా ఉన్నాయి.అమ్మ-భార్య-కూతురు- మనవరాలు మీద సృజించిన కవితలలో సున్నితత్వం ఉంది. నా లుగు తరాల మహిళల పట్ల కరుణ రసాత్మక హృదయంతో స్పం దించారని తెలిపారు. దివాకరాచారి కవిత్వంలో సమాజంపై, రైతులపై ఉన్న ప్రేమతోపాటు , ప్రశ్నించే తత్వం కనబడుతుందని అన్నారు. ప్రముఖ కవులు డివి సుబ్బారావు, అబ్దుల్ రాజా హుసేన్, దాసరి మోహన్, కె.వంశీధర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా అందన్ కుమార్‌యాదవ్



- రాంనగర్ చౌరస్తాలో సంబరాలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అంజన్ కుమార్ యాదవ్ పేరు ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు రాంనగర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పన యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచి పెట్టుకున్నారు. బ్యాండ్ బాజాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కల్పన యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని భీమా వ్యక్తం చేశారు. అంజన్ కుమార్ యాదవ్ తప్పకుండా గెలుస్తారని ఆయన గెలుపు కోసం అందరం కలిసి పనిచేస్తామన్నారు. మాజీ వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం అనిల్ కుమార్ యాదవ్, బ్లాక్ అధ్యక్షుడు అంజి యాదవ్, మేడి సురేష్, డాక్టర్ మినాజ్, లింగం గుప్తా, పెండం శ్రీనివాస్ యాదవ్,అనసూయ, నాగభూషణం గౌడ్, కృష్ణవేణి, భారతి, లక్ష్మి , కవిత, కమరున్నిసా, రాణి, రాజ్ దీప్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న కావ్య కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

నల్లకుంట డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిలకనగర్ పెద్ద గణేష్ వద్ద ఆదివారం రాత్రి బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు కలిసి బతుకమ్మ ఆడారు. నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై. అమృత, బిజెపి మహిళా నాయకులు జ్యోతి, వరలక్ష్మి, శిరీష,సంధ్య, అరుణ, అనురాధ, లతా, నాయకులు శ్యామ్ రాజ్, రమణ నాయు డు,సందాని శ్రీనివాస్, వనం రమేష్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



అన్ని వర్గాలకు సముచితమైన మేనిఫెస్టోను ప్రకటించిన కేసీఆర్



- తెలంగాణ అడ్వకేట్ జేఏస్ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

అన్ని వర్గాలకు సముచితమైన మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ ప్రకటించారని తెలంగాణ అడ్వ కట్ జేఏస్ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ మేని ఫెస్టోను ప్రకటించారన్నారు. అధికారం లోకి వచ్చిన మొదటి సం వత్సరం రూ.30 16 చేసి 5సంవత్సరాల్లో రూ.5016 పెంచడం, తెలంగాణలో 93లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5లక్షల బీమా కల్పిం చడం గొప్పనిర్ణయాలు అన్నారు. ఈ కార్య క్రమంలో అడ్వకేట్లు మాధవి, మంత్రి రవీందరరావు, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.



లేడిస్ నైట్ వాక్

'ఇక్కడ ఎత్తైన ప్రదేశం కుతుబ్ మినార్‌నా బుర్జ్ ఖలీఫానా?' అని అనౌష్క జైన్ ఢిల్లీలోని కుతుబ్ మినార్ కాంప్లెక్స్ వద్ద సాయం సంధ్యా సమయంలో ఉత్సాహంగా నిలబడి ఉన్న ముప్పై మంది మహిళల గుంపును అడిగింది. తమ స్మారక చిహ్నం వద్ద రాత్రి నడక కోసం గుమిగూడిన ఈ మహిళలు ఎత్తైన, గంభీరమైన నిర్మాణానికి దగ్గరగా వెళ్ళారు. వారి నవ్వు, సంతోషకరమైన కబుర్లు అక్కడి వాతావరణాన్ని మార్చివేశాయి. ఆ ఒకటిన్నర గంట నడకలో వీరంతా సరదాగా తమ సైట్ చరిత్ర గురించిన చర్చల్లో మునిగిపోయారు. ఒకరితో ఒకరు అర్థవంతమైన సంబంధాలను ఏర్పరచుకున్నారు. ఈ అవకాశం కల్పించింది 'లేడిస్ నైట్ వాక్'. ఆ వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...

'లేడీస్ నైట్ వాక్'ను హెరిటేజ్ సంస్థను ఎన్‌రూట్ ఇండియన్ హిస్టరీ వ్యవస్థాపకురాలు అనౌష్క జైన్ నిర్వహిస్తున్నారు. ఇది 2019లో ప్రారంభించ బడింది. ఎన్‌రూట్ ఇండియన్ హిస్టరీ అనేది మహిళల నేతృత్వంలో నడుస్తున్న ఓ సంస్థ. ఇది ఢిల్లీలోని లోధీ గార్డెన్, కుతుబ్ మినార్, సఫ్దర్ జంగ్ సమాధితో పాటు మరిన్ని ప్రదేశాలకు హెరిటేజ్ వాక్‌లను నిర్వహిస్తుంది. లేడీస్ నైట్ వాక్ మాత్రమే కాకుండా 'రాత్ కె అఫ్సానే' అని పిలిచే నైట్ వాక్‌లు, డిజిటల్ టూర్లు, మార్నింగ్ వాక్‌లు, కస్టమ్-డిజైన్డ్ వాకింగ్ టూర్‌లను కూడా నిర్వహిస్తుంది.

వారసత్వం పట్ల ప్రేమతో

'మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ హెరిటేజ్ వాక్‌లను ప్రారంభించడంలో ప్రధాన లక్ష్యం ఏమిటంటే వారికి సురక్షితమైన స్థలాన్ని సృష్టించడం. దాంతో వారు రాత్రిపూట ఈ బహిరంగ ప్రదేశాలను ఆస్వాదించగలరు. అలాగే కమ్యూనిటీ భావాన్ని పెంపొందిస్తుంది. చారిత్రాత్మక స్మారక చిహ్నాలను స్వేచ్ఛగా అన్వేషించడానికి వారికి అధికారం ఇస్తుంది" అని అనౌష్క చెప్పారు. చారిత్రక వారసత్వం పట్ల ఉన్న ప్రేమతో ఆమె ఢిల్లీలోని హిందూ కళాశాల నుండి చరిత్రలో బ్యాచిలర్ అండ్స్ మాస్టర్స్ చేసింది. అంతేకాదు ఆర్ట్ హిస్టరీలో డిప్లొమా కూడా చేసింది. తర్వాత ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్‌లో ఇంటర్న్ చేసింది. అక్కడ ఆమె యునెస్కోతో కలిసి జానపద సంపద విభాగంలో పనిచేసింది. వారసత్వం పట్ల ఉన్న ప్రేమ, విజ్ఞానం, అకడమిక్ చరిత్ర మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాలనే కోరికే ఆమె 2019లో భారతీయ చరిత్రలో ప్రవేశించడానికి దారితీసింది. దాదాపు 30 మంది మహిళలతో ఇంటర్న్‌లు, పరిశోధనలు, సోషల్ మీడియా, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ మొదలైనవి నిర్వహిస్తున్నారు.

అసలు వస్తారా అనే సందేహంతో

'ఈ హెరిటేజ్ వాక్‌లను ప్రారంభించమని నా స్నేహితులు, కుటుంబ సభ్యులు అడిగితే నేను కాస్త ఆలోచించాను. అయితే దాని నుండి ఆదాయం రాదనే ఉద్దేశంతో వెనకడుగు వేస్తున్నాని చాలా మంది అనుకున్నారు. అయితే నా ఆందోళన డబ్బు గురించి కాదని వారికి చెప్పాను. ప్రజలు ఈ హెరిటేజ్ వాక్‌లకు అసలు వస్తారా అనే సందేహం ఉండేది. స్మారక ప్రదేశాల గురించి అవగాహన, చుట్టుపక్కల ప్రాంతంతో పరిచయం, పర్యటనను సమన్వయం చేయడం, నిర్వహించడంలో నైపుణ్యం అవసరం కాబట్టి ఈ నడకలను ఏర్పాటు చేయడం చాలా సవాలుగా ఉంటుందని భావించాను. అంతేకాకుండా అకడమిక్ టూరిజం చాలా కొత్తది, సంక్లిష్టమైనది' అంటున్నారు ఆమె.

మహిళలకు సేఫ్ స్పేస్

తాము నైట్ వాక్ ప్రారంభించినప్పుడు అక్కడ ఎంత మంది మహిళలు ఉంటారు, వెలుతురు బాగా ఉంటుందా, గ్రూప్ ఎంత పెద్దది అని అడిగే మహిళల నుండి చాలా ప్రశ్నలు, కాల్స్ వచ్చేవని ఆమె గుర్తుచేసుకుంది.

'స్మారక ప్రదేశాలు రాత్రి సమయంలో అంత సురక్షితం కాదు, ముఖ్యంగా మహిళలకు. నేను నాలుగేండ్లు వ్యాపారంలో ఉన్నాను. కానీ అర్ధరాత్రి తెలియని ప్రదేశానికి వెళ్లే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాను. మహిళలు స్వేచ్ఛగా నగర వారసత్వాన్ని ఆస్వాదించగలిగే స్థలాన్ని సృష్టించే లక్ష్యంతో మహిళల నడకను ప్రారంభించాలనే ఆలోచనను నాలో ఇది రేకెత్తించింది. యువతుల నుండి అరవై ఏండ్ల మహిళల వరకు వీటికి హాజరవుతారు. ఈ నడకలు నెలకు రెండుసార్లు ఉంటాయి. టిక్కెట్‌తో పాటు ఫ్లస్ కూడా వస్తుంది ఒకటి. కాబట్టి మహిళలు తమ స్నేహితులను లేదా వారు కోరుకున్న వారిని (మహిళలు మాత్రమే) వెంట తీసుకురావచ్చు. ఒక్కో టికెట్ ధర రూ. 600 ఉంటుంది. నడకలు సాధారణంగా సాయంత్రం 6 నుండి 7.30 గంటల వరకు ఏర్పాటు చేయబడతాయి' అని జైన్ తెలియజేశారు.

నడిపించే తీరు నచ్చింది

గురుగ్రామ్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న 27 ఏండ్ల చరిత్ర, కళా ప్రేమికురాలు రుచితా చవాన్ లేడీస్ నైట్ వాక్ గురించి తెలుసుకుంది. 'మొదటిసారి నడకకు వెళ్ళినప్పుడు నేను నగరానికి కొత్త. వారసత్వం పట్ల తమకున్న అభిరుచిని పంచుకోవడానికి వివిధ రంగాలకు చెందిన యువతులు తమ కుమార్తెలు, వృద్ధులతో కలిసి రావడం నాకు గుర్తుంది' అని ఆమె చెప్పింది. రుచిత అనేక హెరిటేజ్ వాక్‌లలో పాల్గొంది. కానీ అన్నింటికంటే పర్యటనకు సంబంధించిన ప్రదేశాలు చూడడం ఆమెకు నచ్చింది.

సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణంగా ఆమెకు అనిపించింది. 'అనౌష్క ఈ హెరిటేజ్ సైట్‌లను నడిపించే తీరు నాకు బాగా నచ్చింది. మహిళలు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉండేలా నడకలను నిర్వహించడంలో ఆమె చేస్తున్న కృషి అభినందనీయం' అని ఆమె జతచేస్తుంది.

యువతకు పరిచయం చేయాలి

ఇటీవలె సంస్థ 'బాదాస్ బేగం' పాద యాత్రలను కూడా ప్రారంభించింది. ఇందులో అందరూ పాల్గొనవచ్చు. ఈ యాత్రలో ఎవరైనా హుమాయున్ సమాధి, చాందినీ చౌక్‌తో పాటు మహిళలచే నిర్మించబడిన లేదా రూపొందించబడిన వారసత్వ ప్రదేశాలకు తీసుకువెళతారు. ఇది మహిళా వాస్తుశిల్పుల గురించి తెలుసుకునే ప్రయత్నం అని ఆమె అంటుంది. ఈ సంస్థ ప్రతి శనివారం, ఆదివారం ప్రజలందరికీ ఉదయం, సాయంత్రం ప్రత్యేక నడకలను కూడా నిర్వహిస్తుంది. మొత్తంగా ప్రతి నెల 15 హెరిటేజ్ వాక్‌లను నిర్వహిస్తుంది. ఇన్‌సైడర్, బుక్‌మైషో, టౌన్ స్క్రిప్ట్ వంటి వెబ్‌సైట్ నుండి టిక్కెట్‌లను బుక్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు ఈ సంస్థ ఢిల్లీలో మాత్రమే పనిచేస్తోంది. అయితే కోల్‌కతా, మీరట్, కాశ్మీర్‌కు కూడా విస్తరించాలని యోచిస్తోంది. ఈ సంస్థ ఇప్పటి వరకు 75కి పైగా లేడీస్ నైట్ వాక్‌లను నిర్వహించింది. యువతులకు వారసత్వ సంపదని పరిచయం చేయాలని ఆమె నిర్ణయించుకుంది. ఎందుకంటే వయసు పెరిగితే దాని ప్రాముఖ్యతను గుర్తించడం కష్టం. అందుకే సంస్థ పాఠశాల విద్యార్థుల కోసం రియల్-టైమ్ లెర్నింగ్, స్కిల్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ వంటి అభ్యాస విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఎదురుదెబ్బ మహమ్మారి

ఆమె ఇప్పటివరకు చేసిన ప్రయాణం అంత సులభం కాదు. కరోనా ఆ సమయంలో ఆఫ్‌లైన్ వాక్‌లను నిర్వహించలేకపోయినప్పటికీ డిజిటల్ వాక్స్ అనే మరో విభాగాన్ని ప్రారంభించారు. ఇప్పటికీ ప్రతి శుక్రవారం ఈ పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. ఈ డిజిటల్ నడకల సమయంలో ఒక నిర్దిష్ట సైట్, ఆర్కైవల్ చిత్రాలు చూపిస్తారు. ఈ చిత్రాలను ఉపయోగించి ఆమె చర్చలు నిర్వహిస్తారు. ఇందులో పాల్గొనే వారిని ఉత్సాహపరచడానికి క్విజ్‌లను కూడా నిర్వహిస్తుంది. 'ఆ సమయం నా వ్యాపారం గురించి మరింత లోతుగా ఆలోచించే అవకాశాన్ని ఇచ్చింది. నేను దాన్ని మరింతగా విస్తరింపజేశాను' అని ఆమె జతచేస్తుంది.





చర్మ సంరక్షణకు...

చాలామంది మహిళలు తమ చర్మ రక్షణ గురించి పట్టించుకోరు. దీనితో ముడతలు, మచ్చలు ఏర్పడి చిన్న వయసులోనే వృద్ధుల్లా కనబడతారు. లుక్ మారిపోయిన తర్వాత కసరత్తు చేసి ఆరోగ్యంగా కనబడాలని ప్రయత్నిస్తారు. అలా కాకుండా ముందు నుంచే జాగ్రత్తలు తీసుకుంటే చర్మం పట్టులా మెరిసి పోతుంది. మరీ ముఖ్యంగా ఈ కింది నూనెలను ఉప యోగిస్తుంటే చర్మం నిగారింపు సంతరించుకుంటుంది.

బాదం నూనె : విటమిన్ ఇ, కె అధికంగా ఉండే బాదం నూనె చర్మాన్ని మెరుగుపరుస్తుంది. మెరుగైన రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది. చర్మాన్ని చైతన్యం చేయడమే కాకుండా మృదువుగా చేయడానికి సహాయపడుతుంది. తద్వారా రంగు, స్కిన్ టోన్ మెరుగుపడుతుంది. బాదం నూనె రాసుకోవడం వల్ల సూర్యరశ్మి చర్మాన్ని దెబ్బ తీయ కుండా నిరోధించగలదని అధ్యయనాలు చెబుతున్నాయి. స్నానం చేసిన తర్వాత బాదం నూనెతో చర్మాన్ని మసాజ్ చేయండి. వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా వుండా లంటే ప్రతిరోజూ ఇలా చేయండి.

వేప ఎసెన్షియల్ ఆయిల్ : ఈ నూనెలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలున్నాయి. ఇవి చర్మ వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయడంతో పాటు చర్మ వ్యాధులను నివారించగలవు. వేప నూనెలో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ ఉన్నాయి. కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని అతినీల లోహిత వికిరణం నుండి రక్షిస్తాయి. విటమిన్ ఇ చర్మంపై మచ్చలు, ముడతలు కనిపించడాన్ని తగ్గిస్తుంది. పావు కప్పు గోరు వెచ్చని ఆలివ్ లేదా కొబ్బరి నూనెలో టేబుల్ స్పూన్ వేప ఎసెన్షియల్ ఆయిల్ కలపాలి. పడుకునే ముందు వృత్తాకార కదలికలలో ఐదు నిమిషాలు ఈ మిశ్రమంతో మీ చర్మాన్ని మసాజ్ చేసి రాత్రిపూట వదిలివేయండి. మీరు దీన్ని రోజూ చేయవచ్చు.

ఆలివ్ నూనె : ఈ నూనెలో విటమిన్ ఎ, ఇతో పాటు అనేక ఇతర ఖనిజాలు, కొవ్వు ఆమ్లాలు ఉన్నాయి. ఇవి మన చర్మంలోని ప్రధాన బిల్డింగ్ బ్లాకులలో ఒకటైన కొల్లాజెన్ అనే ప్రోటీన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. స్నానం చేసే ముందు రోజూ ఐదు నుండి పది నిమిషాలు మీ శరీరాన్ని గోరు వెచ్చని ఆలివ్ నూనెతో మసాజ్ చేయండి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, మీ చర్మాన్ని తేమగా ఉంచుతుంది. వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది.

కొబ్బరి నూనె : కొబ్బరి నూనె కొల్లాజెన్ ఉత్పత్తికి దోహదం చేయడం వల్ల ముడతలు, మచ్చలు వంటి వృద్ధాప్య సంకేతాలకు వ్యతిరేకంగా పని చేస్తుంది. ఇది యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. కొబ్బరి నూనెలోని లారిక్ ఆమ్లం యాంటీ బాక్టీరియల్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది మొటిమల బ్రేక్ అవుట్స్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. కొబ్బరి నూనెను పొడి చర్మం, తామర, సోరియాసిస్ చికిత్సకు ఒక ప్రసిద్ధ సహజ ఔషధంగా ఉపయోగిస్తారు.

మూడు విడతలుగా బస్సు యాత్ర

(మొదటిపేజి తరువాయి)

పాదయాత్ర, సభ, కరీంనగర్‌లో పాదయాత్ర, సభ 20న జగిత్యాల, బోధన్, నిజామా బాద్‌లో పాదయాత్ర, సభలు ఉంటాయని రేవంత్ రెడ్డి తెలిపారు.

రేపటి లోగా నిల్వల వివరాలు ఇవ్వండి

- చక్కెర వ్యాపార సంస్థలకు కేంద్రం ఆదేశం



న్యూఢిల్లీ: చక్కెర వ్యాపారంలో ఉన్న చట్టబద్ధ సంస్థలన్నీ అక్టోబర్ 17లోగా తమ వద్ద ఉన్న నిల్వల వివరాలను అందజేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. టోకు, రిటైల్ వ్యాపారులతో పాటు ప్రాసెసర్లు సైతం తమ వద్ద ఉన్న చక్కెర నిల్వల వివరాలను ప్రతివారం వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయాలని గత నెల 23నే కేంద్ర ఆహార శాఖ ఆదేశించింది. కానీ, అనేక సంస్థలు ఇప్పటి వరకు నిల్వ వివరాలను సమర్పించలేదు. దీంతో తాజాగా కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది. కొన్ని సంస్థల వద్ద పెద్ద మొత్తంలో నివేదించని చక్కెర నిల్వలు ఉన్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ షుగర్ అండ్ వెజిటెబుల్ ఆయిల్ ఇటీవల గుర్తించినట్లు ఆహార శాఖ తెలిపింది. ఆయా సంస్థలు తమ వద్ద ఉన్న చక్కెర నిల్వ వివరాలను అప్‌డేట్ చేయడం లేదని, ఈ నేపథ్యంలోనే నిల్వ వివరాలన్నింటినీ వెంటనే వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని ఆదేశించినట్లు తెలిపింది. ప్రతివారం వివరాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపింది. అక్టోబర్ 17 నాటికి నిల్వ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో ఉండాలని.. ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది. లేదంటే జరిమానాలు, కఠిన ఆంక్షలు విధించాల్సి వస్తుందని పేర్కొంది. ఈ ఏడాది చెరకు సాగు విస్తీర్ణం తగ్గడంతో రానున్న రోజుల్లో చక్కెర ధరలు భారీ పెరిగే అవకాశం ఉందనే వార్తలు వస్తున్నాయి.

ఖమ్మంలో కారు డ్యామేజ్..!

(మొదటిపేజి తరువాయి)

'చే'జారకుండా ఆకస్మిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈలోగానే మాజీ ఎమ్మెల్సీ, డీసీసీబీ మాజీ చైర్మెన్ బాలసాని లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళి, కార్పొరేటర్లు చావా మాధురి, రావూరి కరుణ, పోట్ల శశికళ భర్తలు చావా నారాయణరావు, రావూరి సైదుబాబు, పోట్ల వీరేందర్, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నేతలు సంక్రాంతి నాగేశ్వరరావు, ఏలూరి శ్రీనివాస్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు కాంగ్రెస్‌లో చేరేందుకు సముఖత వ్యక్తం చేశారు. పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరందరూ కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ప్రకటించారు. అనంతరం వీరందరినీ తోడ్కొని తుమ్మల, పొంగులేటి హైదరాబాద్ పయనమయ్యారు. గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ మొదటి జాబితా ప్రకటించిన రోజే ఖమ్మం 'కారు'లో ప్రకంపనలు చోటుచేసుకోవడం కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపగా.. బీఆర్ఎస్‌కు మాత్రం ఇది మింగుడు పడని అంశమేనని విమర్శకుల మాట.

నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంను.. అత్యధిక మెజార్టీతో గెలిపించండి:మాజీ మంత్రి తుమ్మల,మాజీ ఎంపీ పొంగులేటి

నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కాంగ్రెస్ అధిష్టానం నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంను ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో వారు వీరేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంతృత్వ పాలనకు చెక్ పెట్టాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆటమొదలైందన్న పొంగులేటి, తుమ్మల...అప్రమత్తమైన మంత్రి!

వన్ బై వన్ నేతలు పార్టీ వీడుతున్నారని తెలిసిన వెంటనే మంత్రి పువ్వాడ అప్రమత్తమయ్యారు. ఆగమేఘాల మీద హైదరాబాద్ నుంచి వచ్చి ఆకస్మిక సమావేశం ఏర్పాటు చేశారు. అసంతృప్త నేతలు, కార్పొరేటర్లను బుజ్జగించే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. కాంగ్రెస్ ఆపరేషన్ కొనసాగుతున్న సమయంలో మంత్రి స్థానికంగా లేకపోవడంతో ఆయన పీఏ రవికిరణ్‌ను ఓ కార్పొరేటర్ ఇంటికి పంపించి నచ్చజెప్పారని, మరో ముఖ్య నాయకున్ని మమత ఆస్పత్రిలోని మంత్రి ఇంటికి పిలిపించి బుజ్జగించారని సమాచారం. ఇంకా సుమారు ఏడెనిమిది కార్పొరేటర్లు తమతో టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఇంకా పలువురు 'హస్తం' గూటికి చేరతారని, ఆట ఇప్పుడే మొదలైందని పొంగులేటి, తుమ్మల ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది.

కేటీఆర్ ఫోన్.. పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఇద్దరికి ఆఫర్..

మొదటి నుంచి మాజీ మంత్రి అనుచరునిగా ఉన్న బాలసాని లక్ష్మీనారాయణ తుమ్మల మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. పువ్వాడ అజయ్‌కుమార్ మంత్రయ్యాక జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాలసానికి కాకుండా తాతా మధుసూదన్‌కు బీఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చింది. అప్పటి నుంచి పార్టీలో కాస్తంత అసౌకర్యంగానే బాలసాని ఉంటున్నారు. ఈ క్రమంలో బాలసానిని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా పార్టీ నియమించింది. ఆ తర్వాత పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన తెల్లం వెంకట్రావును తిరిగి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న తనకు తెలియకుండా వెంకట్రావును తిరిగి పార్టీలో చేర్చుకోవడమే కాకుండా భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగానూ ప్రకటించారు. ఇటీవల ప్రకటించిన నియోజకవర్గ ఇన్‌చార్జుల జాబితాలో భద్రాచలం బాధ్యతల నుంచి బాలసానిని తప్పించిఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు అప్పగించారు. ఈ పరిణామాలన్నీ బాలసానిని కలిచివేశాయి. దీనికితోడు తన రాజకీయ గురువు తుమ్మల సైతం కాంగ్రెస్‌లో చేరడంతో తాను కూడా ఆయన చెంతకు చేరాలని నిర్ణయించుకున్నారు. ఈలోగా మంత్రి పువ్వాడ రెండు పర్యాయాలు, మంత్రితో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం ఖమ్మంలోని బాలసాని ఇంటికి వెళ్లి నచ్చజెప్పారు. కేటీఆర్ ఫోన్ చేసి జిల్లా పార్టీ అధ్యక్ష పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. మరోవైపు నగర పార్టీ మాజీ అధ్యక్షులు కమర్తపు మురళికి కూడా ఆదివారం ఫోన్ చేసి కేటీఆర్ ఇదే రకమైన హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఆ సమయంలో బాలసాని, మురళి ఒకేచోట తుమ్మల, పొంగులేటితో పాటు ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఇక ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి సైతం కమర్తపు మురళికి ఫోన్ చేసి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ వీరు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసే అవకాశం కాంగ్రెస్‌లో ఉండటంతోనే ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు విలేకరుల సమావేశంలో తెలిపారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

విదేశీ విద్యపై భారతీయుల ఆసక్తి

- నాలుగు రెట్లు పెరిగిన సంఖ్య
- యూఎస్‌కు ఎక్కువ మంది.. తర్వాత కెనడాకు
- అదే దారిలో అంతర్జాతీయ పాఠశాలల సంఖ్య కూడా

న్యూఢిల్లీ : విదేశీ విద్యపై భారతీయులు శ్రద్ధ కనబరుస్తున్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తున్నవారి సంఖ్య ఏటికేడు పెరిగిపోతున్నది. 2020తో పోలిస్తే 2022లో విదేశాలకు వెళ్లిన విద్యార్థుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఇందుకు సంబంధించి విదేశీ విద్యా రుణాల దరఖాస్తుల సంఖ్య, భారత్‌లో అంతర్జాతీయ పాఠశాలల సంఖ్య సైతం పెరగటం గమనార్హం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం.. 2022 నాటికి విదేశాల్లో వివిధ కోర్సులు చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య సుమారుగా 13 లక్షలుగా ఉన్నది.

భారతీయ విద్యార్థులు ఇష్టపడే దేశంగా యూఎస్ ఉన్నది. ఇక్కడ మొత్తం 1,90,512 మమంది విద్యార్థులు ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో కెనడా (1,85,955 మంది), యూకే (1,32,709 మంది), ఆస్ట్రేలియా (59,044 మంది), జర్మనీ (20,684 మంది) ఉన్నాయి. ఇక ఆయాదేశాల్లో సంవత్సరానికి ట్యూషన్ ఫీజు సుమారుగా.. యూఎస్‌లో రూ. 40 లక్షలు, కెనడాలో రూ.19 లక్షలు, యూకేలో రూ. 10 లక్షలు, ఆస్ట్రేలియాలో రూ.10 లక్షలు, జర్మనీలో రూ. 2.5 లక్షలుగా ఉన్నాయి.

2017లో 4.54 లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాలకు వెళ్లారు. 2020 నాటికి అది 2,59,655కు పడిపోయింది. ఆ తర్వాత రెండేండ్లలోనే 2022 నాటికి అది 7,50,365కు చేరుకోవటం గమనార్హం. ఎక్కువగా తమ పిల్లలను విదేశాలకు పంపాలని చూస్తున్న తల్లిదండ్రులు వారి పిల్లలను భారత్‌లోని ఇంటర్నేషనల్ బాకలారియాట్(ఐబీ), కేంబ్రిడ్జ్ (ఐజీసీఎస్ఈ) పాఠ్యాంశాలను అందించే ప్రధాన సంస్థలు ఉన్న అంతర్జాతీయ పాఠశాలల్లో నమోదు చేయడం గమనార్హం. ఐబీ పాఠశాలల సంఖ్య 2000ల ప్రారంభంలో దాదాపు 30 నుంచి 2023లో 223కి పెరిగాయి. అదే సమయంలో, ఐబీ డిప్లొమాతో గ్రాడ్యుయేట్ చేసే విద్యార్థుల సంఖ్య 2006లో 723 నుంచి 2022లో 5,370కి పెరగటం గమనార్హం.

విదేశాల్లో విద్యనభ్యసించటం కోసం భారతీయ విద్యార్థులు వెనక్కి తగ్గటం లేదని పలు కన్సల్టెన్సీ సంస్థలు తెలుపుతున్నాయి. ఇందుకు తమ ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రుణాల మీద ఆధారపడి విదేశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని అంటున్నారు. అయితే, ఈ ట్రెండ్ భారత్‌లోని నాసిరకమైన విద్యావిధానానికి అద్దం పడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్యపై దృష్టిని సారించాలని వారు సూచిస్తున్నారు. ప్రపంచంలోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని నిలబెట్టామని చెప్పుకుంటున్న మోడీ సర్కారు.. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలతో విద్యా సంస్థలను ఎందుకు స్థాపించలేకపోతున్నదని ప్రశ్నిస్తున్నారు.

వచ్చే ఎన్నికల తర్వాత మోడీ ఔట్

(మొదటిపేజి తరువాయి)

తెలిపారు. వెనకబడిన తరగతుల మహిళలపై కేంద్ర ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తోందని స్టాలిన్ విమర్శించారు. అలాగే, మహిళా రిజర్వేషన్ బిల్లును 'ఒక రహస్య ఉద్దేశ్యంతో' మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆరోపించారు. అన్ని మతాలు సమాన హక్కులు పొందాలని స్టాలిన్ స్పష్టం చేశారు.

ఢిల్లీలో భూప్రకంపనలు

న్యూఢిల్లీ: దేశరాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్), ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. ఈ ప్రాంతంలో ఈ నెల 3న తీవ్ర భూప్రకంపనలు రాగా.. తాజాగా ఆదివారం మళ్లీ భూప్రకంపనలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. మధ్యాహ్నం సమయంలో ఢిల్లీ-ఎన్‌సిఆర్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు భూమి బలంగా కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. సాయంత్రం 4.08గంటల సమయంలో హర్యానాలోని ఫరీదాబాద్‌లో భూకంప తీవ్రత రిక్టర్‌స్కేలుపై 3.1గా నమోదైనట్టు జాతీయ భూకంప కేంద్రం పేర్కొంది.

మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదం

- 12 మంది మృతి

ముంబయి: మహారాష్ట్రలో ఆదివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఛత్రపతి శంబాజీ నగర్ జిల్లాలోని సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ఆగి ఉన్న ఒక కంటైనర్ ట్రక్కును మినీ బస్సు వెనుక నుంచి ఢీ కొన్న ప్రమాదంలో 12 మంది మృతి చెందారు. మరో 23 మంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారి, ఆరుగురు మహిళలు ఉన్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ముంబయికి 350 కి.మీ దూరంలో వైజాపూర్ ప్రాంతంలో ఆదివారం అర్ధ రాత్రి 12:30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బుల్దానలోని ఒక దర్గాను సందర్శించుకుని నాసిక్‌కు తిరిగి పయనమవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. అతి వేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. మినీ బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ట్రక్కును ఢీ కొట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అలాగే ఈ బస్సులో పరిమితికి మించి 35 మంది ప్రయాణీకులు ఉన్నారని గుర్తించారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు పరిహారం ప్రకటించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల పరిహారం ప్రకటించారు.

గతేడాది డిసెంబరులో ప్రధాని మోడీ ఈ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. దీనిపై ఇప్పటివరకు సుమారు 900కిపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

దళిత ఉద్యమాన్ని విస్తృతం చేయాలి

(మొదటిపేజి తరువాయి)

ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర మహిళా కన్వీనర్ బొప్పని పద్మ, బీకేఎమ్‌యూ రాష్ట్ర మహిళా కూలీల కన్వీనర్ మహాలక్ష్మి, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్య, రాష్ట్ర నాయకులు ఏసురత్నం తదితరులు మాట్లాడారు. దళిత ఉద్యమాన్ని ఇతర సామాజిక ప్రజాస్వామిక ఉద్యమాలతో కలిసి ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. బీఆర్ఎస్ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితులకు భూ పంపిణీ, కౌలు రైతుల హక్కులు, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అంశాలే లేవన్నారు. భూమి ఉంటే ఆత్మగౌరవం పెరుగుతుందనీ, కానీ దళితులు రోజువారీగా పెత్తందారులపైనే ఆధారపడాలని పాలకవర్గాలు భావిస్తున్నాయని విమర్శించారు. ఐటీరంగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని సీఎం కేసీఆర్ ప్రకటించారనీ, దానివల్ల దళితులకు ఒరిగే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. ఆ రంగంలో రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయట్లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం స్థానంలో



మనుధర్మాన్ని అమల్లోకి తేవాలని ప్రయత్నిస్తున్నదనీ, దీనివల్ల కులవ్యవస్థ మరింత పెరిగి, వివక్ష పెచ్చరిల్లుతుందని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయనీ, వాటిని నియంత్రించే చర్యలు శూన్యమని విమర్శించారు. దళితుల గౌరవప్రదమైన జీవనానికి కేరళ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వారి స్వాభిమానం కోసం అక్కడి ప్రభుత్వం దేవాలయాల్లో అర్చకులుగా కూడా నియమిస్తున్నదని చెప్పారు. దళిత, గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యకు నోచుకోలేకపోతున్నారనీ, ప్రయివేటు విద్యాసంస్థల్లో దోపిడీ పెచ్చరిల్లుతున్నదని ఆందోళన వ్యక్తం చేవారు. రాష్ట్రంలో భూముల రేట్లను భారీగా పెంచేసి, సామాన్యులకు అందుబాటులో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ, అటవీ హక్కులు, విద్యాహక్కు చట్టాలు అమలు కావట్లేదన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసే కుట్రలు చేస్తున్నదని చెప్పారు. అనంతరం 12 డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని స్కైలాబ్‌బాబు సదస్సులో ప్రవేశపెట్టారు. దీన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమానికి డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ అధ్యక్షత వహించారు.

ఐసీసీ 2023 ప్రపంచకప్‌లో అతిపెద్ద సంచలనం నమోదైంది. డిఫెండింగ్ చాంపియన్, టైటిల్ ఫేవరేట్లలో ఒకరైన ఇంగ్లాండ్ స్పిన్ వలలో చిక్కుకుంది. 285 పరుగుల ఛేదనలో అఫ్గాన్ స్పిన్నర్ల మాయలో పడి 215 పరుగులకే కుప్పకూలింది. వరల్డ్ చాంపియన్స్ ఇంగ్లాండ్‌ను మట్టికరిపించిన అఫ్గనిస్థాన్ 69 పరుగులతో ఘన విజయం సాధించింది. అఫ్గనిస్థాన్ క్రికెట్ చరిత్రలో ఇదే అతి పెద్ద విజయం.

ఇంగ్లాండ్‌కు షాక్

అఫ్గాన్ చేతిలో అనూహ్య ఓటమి

- అఫ్గనిస్థాన్ 284/10, ఇంగ్లాండ్ 215/10
- ఐసీసీ 2023 ప్రపంచకప్



నవతెలంగాణ-న్యూఢిల్లీ

షాక్..షాక్. ఇంగ్లాండ్‌కు ఊహించని షాక్ తగిలింది. ఫిరోజ్ షా కోట్లలో అఫ్గాన్‌పై అలవోక నెగ్గుతామనే విశ్వాసంతో మైదానంలో అడుగుపెట్టిన బట్లర్‌సేనకు అఫ్గనిస్థాన్ స్పిన్నర్లు పీడకల మిగిల్చారు. అఫ్గాన్ స్పిన్నర్లు ముజీబ్ రెహమాన్ (3/51), రషీద్ ఖాన్ (3/37) మూడు వికెట్ల ప్రదర్శనతో మాయజాలం చేశారు. 285 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్ 40.3 ఓవర్లలో 215 పరుగులకే కుప్పకూలింది. యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (66, 61 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), డెవిడ్ మలాన్ (32, 39 బంతుల్లో 4 ఫోర్లు) మినహా ఇంగ్లాండ్ బ్యాటింగ్ విభాగంలో ఎవరూ రాణించలేదు. 68 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకున్న ఇంగ్లాండ్ మళ్లీ కోలుకోలేదు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ 49.5 ఓవర్లలో 284 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ (80, 57 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సులు), ఇక్రమ్ అలిఖిల్(58, 66 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీలతో మెరిశారు. మూడు వికెట్లతో పాటు 16 బంతుల్లో 28 పరుగులు చేసిన ముజీబ్ రెహమాన్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ప్రపంచకప్ గ్రూప్ దశలో ఇంగ్లాండ్‌కు ఇది రెండో ఓటమి కాగా.. అఫ్గనిస్థాన్‌కు ఇది తొలి విజయం.



మాయలో చిక్కి.. : 285 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పిన్నర్ ముజీబ్ రెహమాన్ బౌలింగ్ దాడిని మొదలుపెట్టగా.. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే పేసర్ ఫరూకీ బ్రేక్ సాధించాడు. జానీ బెయిర్‌స్టో (2)ను వెనక్కి పంపించాడు. జో రూట్ (11)ను ముజీబ్ అవుట్ చేయగా.. డెవిడ్ మలాన్ (32)ను మహ్మద్ నబి సాగనంపాడు. దీంతో 12.4 ఓవర్లలో 68 పరుగులకే ఇంగ్లాండ్ మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో హ్యారీ బ్రూక్ (66) ఓ వైపు నిలిచినా.. మరో ఎండ్‌లో సహకారం దక్కలేదు. జోశ్ బట్లర్ (9), లివింగ్‌స్టోన్ (10), శామ్ కరణ్ (10), క్రిస్ వోక్స్ (9)లు దారుణంగా విఫలమయ్యారు. ఆదిల్ రషీద్ (20), మార్క్‌వుడ్ (18), టాప్లీ (15 నాటౌట్) చివర్లో ఓటమి అంతరాన్ని కుదించారు. 40.3 ఓవర్లలోనే పది వికెట్లు పడగొట్టిన అఫ్గనిస్థాన్ 69 పరుగులతో ఘన విజయం సాధించింది.

ధనాధన్ : టాస్ నెగ్గి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్‌కు అఫ్గాన్ ఓపెనర్లు గట్టి పంచ్ ఇచ్చారు. రెహ్మానుల్లా గుర్బాజ్ (8), ఇబ్రహీం జద్రాన్ (30) తొలి వికెట్‌కు 114 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. దూకుడగా ఆడిన రెహ్మానుల్లా ఏడు ఫోర్లు, 2 సిక్సర్లతో 33 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. ఓపెనర్ల నిష్క్రమణ అనంతరం వరుస వికెట్లతో ఇంగ్లాండ్ రేసులోకి వచ్చింది. రహమత్ షా (3), హస్మతుల్లా (14), ఓమర్‌జాయ్ (19) నిరాశపరిచినా.. ఇక్రమ్ ఇలిఖిల్ (58), రషీద్ ఖాన్ (23), ముజీబ్ రెహమాన్ (28) మెరుపులతో అఫ్గనిస్థాన్ 284 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ (3/50), మార్క్‌వుడ్ (2/50) రాణించారు.

షహీన్‌కు అంత లేదు!

పాక్ పేసర్‌పై రవిశాస్త్రి వ్యాఖ్యలు

ముంబయి : బౌలింగ్ కార్ఖానా పాకిస్థాన్ క్రికెట్!. ఇమ్రాన్ ఖాన్, వసీం అక్రమ్ నుంచీ ఇప్పటివరకు పాక్ క్రికెట్‌లో ఆ సంస్కృతి కొనసాగుతుంది. ప్రస్తుత పాక్ జట్టులో ఆ జట్టు పేస్ సారథి షహీన్ షా అఫ్రిది. భారత్ సహా ఏ అగ్ర జట్టుతో తలపడినా.. షహీన్ షా అఫ్రిది ప్రస్తావన ఉంటుంది. భారత బ్యాటర్లకు లెఫ్ట్‌ఆర్మ్ పేసర్లను ఎదుర్కొనే బలహీనత ఉంది. లెఫ్ట్‌ఆర్మ్ పేసర్ షహీన్ అఫ్రిది ఈ బలహీనతను కొన్ని సందర్భాల్లో సొమ్ముచేసుకున్నాడు. అయితే, షహీన్ అఫ్రిది మంచి పేసరే కానీ దిగ్గజాలతో పోల్చదగిన స్థాయి అతడికి కాదని భారత మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. నెదర్లాండ్స్, శ్రీలంకపై 103 పరుగులకు 2 వికెట్లే కూల్చిన షహీన్‌పై భారత కెప్టెన్ రోహిత్ శర్మ, గిల్ విరుచుకుపడ్డారు. 'షహీన్ అఫ్రిది మంచి బౌలర్. మంచి నైపుణ్యం ఉంది. కానీ వసీం అక్రమ్‌తో పోల్చదగిన స్థాయి అతడికి లేదు. షహీన్‌ను ప్రశంసించేవారు అది తెలుసుకోవాలి. షహీన్ పేస్ దిగ్గజం స్థాయికి చేరుకోలేదు' అని భారత్, పాకిస్థాన్ మ్యాచ్ వ్యాఖ్యాతగా రవిశాస్త్రి అభిప్రాయం వ్యక్తం చేశాడు. షహీన్ అఫ్రిది కొత్త బంతితో వికెట్ల వేటలో మెప్పిస్తున్నా.. మిడిల్ ఓవర్లలో అతడి ప్రభావం ఏమాత్రం ఉండటం లేదు. దీంతో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌కు మిడిల్ ఓవర్ల వికెట్ల వేటగాడి అన్వేషణ తిప్పలు కొనసాగుతునే ఉన్నాయి.





ఐసీసీ ఈవెంటా అది?

- బీసీసీఐ ఈవెంట్‌లా దాయాదుల పోరు
- భారత్, పాక్ మ్యాచ్‌పై మికీ ఆర్థర్

అహ్మదాబాద్ (గుజరాత్) : ఐసీసీ ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ ముఖాముఖి పోరు ముగిసింది. సరిహద్దుకు ఇరువైపుల అభిమానులు, ప్రజలతో పాటు క్రికెట్ ప్రపంచం చూపును తనవైపుకు తిప్పుకున్న దాయాదుల పోరులో ఆతిథ్య టీమ్ ఇండియా అలవోకగా గెలుపొందింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఐసీసీ వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్‌పై అజేయ రికార్డును 8-0కు మెరుగుపర్చుకుంది. ఐసీసీ 2022 టీ20 ప్రపంచకప్‌లో దాయాదుల పోరు క్రికెట్ ప్రపంచానికి సరికొత్త అనుభూతిని మిగిల్చింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లి అసమాన ఇన్నింగ్స్‌తో నరాలు తేగే ఉత్కంఠకు దారితీసిన మ్యాచ్‌లో భారత్ గెలుపొందింది. అటువంటి అనుభవం, అనుభూతినే అహ్మదాబాద్‌లో ఆశించిన అభిమానులు.. టీమ్ ఇండియా మూడు రంగాల్లోనూ ఎదురులేని ప్రదర్శన చేయటంతో ఆ మజాకు దూరమయ్యారు!. శనివారం జరిగిన భారత్, పాక్ మ్యాచ్‌కు లక్షకు పైగా అభిమానులు స్టేడియానికి వచ్చారు. అందులో 'ముగ్గురు' మాత్రమే పాకిస్థాన్ అభిమానులు కాగా అందరూ ఆతిథ్య భారత్ వీరాభిమానులే కావటం విశేషం. స్టేడియంలో ఇరు జట్ల అభిమానుల హాజరులో లోపించిన భిన్నత్వంపై పాకిస్థాన్ టీమ్ డైరెక్టర్ మికీ ఆర్థర్ స్పందించారు. 'లక్ష మందికి పైగా అభిమానులు ఉన్న మొతెరా స్టేడియంలో పాకిస్థాన్ అభిమానులు లేకపోవటంతోనే ఓటమి చెందామంటే అది అబద్ధం అవుతుంది. అభిమానులు లేకపోవటం ఆటపై ప్రభావం చూపిందని అనబోను. కానీ నాకు ఇది ఐసీసీ ఈవెంట్, మ్యాచ్ లాగా ఏమాత్రం అనిపించలేదు. ద్వైపాక్షిక సిరీస్, బీసీసీఐ సొంత ఈవెంట్ మాదిరిగా అనిపించింది. స్టేడియంలో వినిపించిన సంగీతం సైతం పాకిస్థాన్ ఆటగాళ్లకు పూర్తిగా కొత్త. అభిమానులు ఉండటం అదనపు బలం అనగలను కానీ.. అభిమానులు లేకపోవటం ఓటమికి కారణమని చెప్పలేను' మికీ ఆర్థర్ అన్నాడు.

ఇదిలా ఉండగా, భారత్ చివరగా 2011, 2016లో ఐసీసీ ఈవెంట్లకు ఆతిథ్యం అందించింది. 2016 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ మీడియా, అభిమానులకు వీసాలు లభించాయి. 2011 ఐసీసీ ప్రపంచకప్ భారత్, పాకిస్థాన్ సెమీఫైనల్‌కు 6500 మంది పాకిస్థాన్ అభిమానులకు వీసా లభించింది. ఈసారి పాకిస్థాన్ నుంచి 355 మంది స్పోర్ట్స్ జర్నలిస్టులు వీసాకు దరఖాస్తు చేసుకోగా కేవలం ముగ్గురికి మాత్రమే వీసా మంజూరు చేశారు. అమెరికన్ పాకిస్థాన్‌కు చెందిన అభిమానులు బషీర్ చాచా సహా ముగ్గురికి సైతం వీసా లభించింది.

పవర్‌లిఫ్టింగ్‌లో మెరిసిన శిల్ప



హైదరాబాద్ : బెంగళూర్‌లో జరిగిన వరల్డ్ పవర్‌లిఫ్టింగ్ కాంగ్రెస్ నేషనల్ చాంపియన్‌షిప్స్ (డబ్ల్యూపీసీ)లో తెలంగాణ పవర్‌లిఫ్టర్లు సత్తా చాటారు. అండర్-90 డెడ్‌లిఫ్ట్‌లో 105 కేజీలు ఎత్తిన డి. శిల్ప గోల్డ్ మెడల్ సాధించింది. ఇదే విభాగంలో 100 కేజీలు ఎత్తిన ఇందూ సిల్వర్ మెడల్ గెల్చుకుంది. ఇతర విభాగాల్లో తర్నియ, శృతి గోల్డ్ మెడల్స్ కొట్టగా.. సౌమ్య రజత పతకం గెల్చుకుంది. డబ్ల్యూపీసీ కర్ణాటక అధ్యక్షుడు మహ్మద్ అజమత్ విజేతలకు బహుమతులు అందజేశారు.

ఐసీసీ ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా అనూహ్య పరిస్థితి చవిచూస్తోంది. మెగా టోర్నీలో తిరుగులేని రికార్డున్న కంగారూ జట్టు ఈసారి గ్రూప్ దశలో వరుసగా రెండు పరాజయాలు చవిచూసింది. మరోవైపు శ్రీలంక సైతం తొలి రెండు మ్యాచుల్లో మట్టికరిచింది. సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారనున్న తరుణంలో ఇటు ఆసీస్, అటు శ్రీలంకకు చావోరేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. విజయమే లక్ష్యంగా నేడు ఆస్ట్రేలియా, శ్రీలంక ఢీకొట్టనున్నాయి.



నీది నాదీ ఒకే కథ!



- ఆసీస్, శ్రీలంకకు చావోరేవో
- తొలి విజయం కోసం తహతహ
- మ॥ 2 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

లక్నో (ఉత్తరప్రదేశ్) :

2023 వరల్డ్‌కప్ ఫార్మాట్ బలమైన జట్లు పుంజుకునేందుకు ఊతం ఇస్తాయి. గ్రూప్ దశ తొమ్మిది మ్యాచుల్లో ఒకట్రెండు పరాజయాలు చవిచూసినా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదు. కానీ ఆరంభంలోనే వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమి.. కచ్చితంగా కంగారు పెట్టించేదే. ఇదే పరిస్థితి ఇప్పుడు ఆస్ట్రేలియా, శ్రీలంక ఎదుర్కొంటున్నాయి. ఆస్ట్రేలియా వరుసగా భారత్, దక్షిణాఫ్రికా చేతిలో పరాజయం పాలవగా.. దక్షిణాఫ్రికా, పాకిస్థాన్ చేతిలో శ్రీలంక కంగుతింది. నేడు లక్నోలో ఆస్ట్రేలియా, శ్రీలంక తలపడనుండగా.. ఓ జట్టు హ్యాట్రిక్ ఓటములు అందుకోవటం ఖాయమైంది. మూడు పరాజయాలతో ప్రపంచకప్ వేట షురూ చేయటం అంత సులువు కాదు. అందుకే, ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా ఆస్ట్రేలియా, శ్రీలంక బరిలోకి దిగుతున్నాయి.



కంగారు పడకుండా..!

ప్రపంచకప్‌లో ఆసీస్‌కు ఆరంభంలోనే కఠిన ప్రత్యర్థులు ఎదురయ్యారు. ఆతిథ్య భారత్, జోరుమీదున్న సఫారీలు ఆసీస్‌పై గెలుపొందాయి. ప్రపంచకప్ ముంగిట జరిగిన ద్వైపాక్షిక సిరీస్‌ల్లో సైతం ఆస్ట్రేలియా ఈ రెండు జట్లకు సిరీస్‌లు కోల్పోయింది. ఐసీసీ ఈవెంట్‌లో ఆసీస్ ఈ స్థాయిలో ఒత్తిడిలో పడటం అరుదు. స్పిన్ అనుకూలత కనిపించే లక్నో పిచ్‌పై ఆసీస్‌కు ఆడం జంపా కీలకం కానున్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ అంచనాలను అందుకోవటం లేదు. బ్యాట్‌తో, బంతితో మాక్స్‌వెల్ మ్యాజిక్ ఆసీస్‌కు అత్యవసరం. స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్ సైతం మిడిల్ ఆర్డర్‌లో ఆసీస్‌కు పెద్దగా ఉపయుక్తంగా ఉండటం లేదు. డెవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్ మెరిస్తే ఆసీస్‌కు మంచి అవకాశాలు ఉంటాయి. కెప్టెన్ పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, జోశ్ హాజిల్‌వుడ్ బంతితో మరింత మెరుగైన ప్రదర్శన చేయాల్సిన అవసరం ఉంది. స్వల్ప స్కోర్లు నమోదయ్యే పిచ్‌పై మార్కస్ స్టోయినిస్, జోశ్ ఇంగ్లిశ్‌లు తమదైన పాత్ర పోషించేందుకు ఎదురు చూస్తున్నారు.

బంతితో తడబాటు

తొలి రెండు మ్యాచుల్లో శ్రీలంక 300 పైచిలుకు స్కోర్లు నమోదు చేసింది. కానీ బ్యాటర్ల పరుగుల వేటకు మించి బౌలర్లు పరుగులను సమర్పించుకున్నారు. సఫారీలు లంక బౌలర్లపై రికార్డుల మోత మోగించగా.. ఉప్పల్ స్టేడియంలో శ్రీలంకపై అత్యధిక ప్రపంచకప్ లక్ష్యాన్ని ఛేదించిన రికార్డు పాకిస్థాన్ కైవసం చేసుకుంది. కుశాల్ మెండిస్, సదీర సమరవిక్రమ, నిశాంక, కుశాల్ పెరీరాలు మంచి ఫామ్‌లో ఉన్నారు. నాణ్యమైన బౌలర్లపై దూకుడుగా ఆడుతున్నారు. కానీ బౌలింగ్ విభాగంలో నిలకడగా నిరాశపరుస్తోంది. కసున్ రజిత, దిల్షాన్ మధుశంక సహా స్పిన్నర్లు మహీశ్ తీక్షణ, దునిత్ వెల్లలాగేలు రాణించటం లేదు. స్పిన్ పిచ్‌పై వెల్లలాగే, తీక్షణలపై శ్రీలంక భారీగా ఆశలు పెట్టుకుంది. డెత్ ఓవర్ స్పెషలిస్ట్ మతీశ పతిరణ 'కుడి భుజం' గాయంతో ఆసీస్‌తో మ్యాచ్‌కు అందుబాటులో లేదు.

తుది జట్లు (అంచనా)

ఆస్ట్రేలియా : డెవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్, జోశ్ ఇంగ్లిశ్ (వికెట్ కీపర్), గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ (కెప్టెన్), ఆడం జంపా, జోశ్ హాజిల్‌వుడ్.

శ్రీలంక : పథుం నిశాంక, కుశాల్ పెరీరా, కుశాల్ మెండిస్ (కెప్టెన్, వికెట్ కీపర్), సదీర సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వ, దునిత్ వెల్లలాగే, చామిక కరుణరత్నె, మహీశ్ తీక్షణ, కసున్ రజిత, దిల్షాన్ మధుశంక.



ప్రేక్షకుల మదిలో చిర స్థాయిగా నిలిచే చిత్రం

బాలకృష్ణ హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం 'భగవంత్ కేసరి'. దసరా కానుకగా ఈనెల 19న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్ ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, 'దుర్గమ్మ నవ రాత్రులు జరుపుకుంటున్న ఈ తరుణంలో నా 108 చిత్రంగా 'భగవంత్ కేసరి' ప్రేక్షకుల ముందుకు రావడం ఆనందంగా ఉంది. దుర్గ అంటే స్త్రీ శక్తి. ఈ సినిమా కథ కూడా స్త్రీ శక్తికి సంబంధించినదే. దుర్గమ్మ వాహనం పులి. ఈ సినిమాలో కూడా అమ్మాయిని పులిలా పెంచాలనే మాట ఉంది. అలాగే సినిమా పేరు కూడా భగవంతుడితో మొదలైంది. నేలకొండ భగవంత్ కేసరి హై ఎనర్జీతో ఉంటుంది. అనిల్ రావిపూడి భిన్నమైన సినిమాలు చేశారు. మేమిద్దరం ఈ సినిమాని ఒక సవాల్‌గా తీసుకున్నాం. తమన్ అద్భుతమైన పాటలు, నేపథ్య సంగీతం అందించాడు. కాజల్ అద్భుతమైన నటి. చాలా మంచి పాత్ర చేశారు. శ్రీలీల బోర్న్ ఆర్టిస్ట్. మా ఇద్దరి మధ్య చాలా బరువైన సీన్స్ ఉంటాయి. ఆడా మగా అనే తేడా లేకుండా అందరూ చప్పట్లు కొట్టి కన్నీళ్లతో థియేటర్ నుంచి బయటికి వస్తారు. ప్రతి సన్నివేశానికి లేచి చప్పట్లు కొడతారు. అంత అద్భుతంగా వచ్చింది మా మధ్య కెమిస్ట్రీ. సినిమా చాలా కూల్‌గా మొదలౌతుంది. తర్వాత దబ్బిడి దిబ్బిడే. సినిమాతో పాటు ఇందులో పాత్రలు కూడా చిర స్థాయిగా నిలిచిపోతాయి' అని తెలిపారు.

'బాలకృష్ణ తన పాత్రని ఎంత అద్భుతంగా పోషించారో ఈనెల 19న ప్రేక్షకులు చూస్తారు' అని అనిల్ రావిపూడి అన్నారు.

శ్రీలీల మాట్లాడుతూ,'విజ్జి పాప, భగవంత్ కేసరిది చాలా స్వచ్ఛమైన అనుబంధం. ఈ సినిమాతో నాకు చాలా ఎమోషనల్ కనెక్షన్ ఉంది' అని చెప్పారు.

దసరాకి బాలయ్య దుమ్ము దులుపుతారు. ఈ సినిమా బాలయ్య అభిమానులతో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ అందరినీ అలరిస్తుంది. బాలకృష్ణ, శ్రీలీల ఎమోషన్ సీన్స్ చాలా బాగా వర్క్ అవుట్ అయ్యాయి. బాలకృష్ణ కెరీర్‌లో ఇది బ్రహ్మాండమైన సినిమా అవుతుంది. మా బ్యానర్‌లో బిగ్ సినిమా అవుతుంది.

- నిర్మాతలు
సాహు గారపాటి, హరీష్ పెద్ది

హాయిగా నవ్వుకుంటారు..




కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అధీరా ప్రొడక్షన్స్ సంయుక్తంగా శ్రీనాథ్ బాదినేని దర్శకత్వంలో నిర్మిస్తున్న బడ్డీ కామెడీ ఎంటర్ టైనర్ 'కిస్మత్'. నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వ దేవ్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలో కనిపించనున్నారు. రాజు నిర్మిస్తున్న ఈ చిత్రంలో రియా సుమన్ కథా నాయికగా నటిస్తుండగా, సిహెచ్ భానుప్రసాద్ రెడ్డి సహ నిర్మాత. ఆదివారం ఈ చిత్ర టీజర్‌ను హీరో శ్రీవిష్ణు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నరేష్ అగస్త్య మాట్లాడుతూ,'ఇలాంటి సినిమాలన్నీ మౌత్ టాక్ వల్లే హిట్ అవుతాయి. ఈ సినిమా నవంబర్‌లో విడుదలౌతుంది' అని తెలిపారు. 'ఓ మంచి హిలేరియస్ కామెడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం' అని దర్శకుడు శ్రీనాథ్ బాదినేని చెప్పారు. అభినవ్ గోమఠం మాట్లాడుతూ, 'ఈ సినిమాకి కిస్మత్ అనే పేరు పెట్టడానికి కారణం ఆ పాత్రల్లో మస్త్ కిస్మత్ ఉంది. ఇది చాలా మంచి క్రైమ్ కామెడీ. రెండు గంటల పాటు హాయిగా నవ్వుకుంటారు' అని అన్నారు.

నవచిత్రం



గాంజా శంకర్‌గా సాయి తేజ్

సాయి తేజ్ త్వరలో 'గాంజా శంకర్'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి సంపత్ నంది రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ప్రపంచాన్ని, గాంజా శంకర్ పాత్ర స్వభావాన్ని పరిచయం చేస్తూ అనౌన్స్‌మెంట్ టీజర్‌ని సాయితేజ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మేకర్స్ రిలీజ్ చేశారు.



'గాంజా శంకర్' ఫస్ట్‌లుక్

నాయకుడి పాత్ర తన శత్రువులపై 'మాస్ దాడి'ని ప్రారంభించ బోతోందని, నిద్రపోయే ముందు సూపర్ హీరోల గురించి వినడానికి ఇష్టపడే చిన్న పిల్లవాడికి చెప్పే కథ లాగా దర్శకుడు ఈ కథను వెల్లడించడం విశేషం. తన సృజనాత్మకతో సంపత్ నంది ఈ సినిమాపై అంచనాలు, ఆసక్తి ఏర్పడేలా చేశారు. సాయి ధరమ్ తేజ్ ఇప్పటిదాకా పూర్తి మాస్ పాత్రతో రాలేదు. మొదటిసారి ఆయన ఈ తరహా పాత్ర పోషిస్తున్నారు. 'గాంజా శంకర్'తో ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా మాస్ నిర్వచనం ఇవ్వబోతున్నారని మేకర్స్ తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. 'మ్యాడ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఏ.ఎస్.ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. రిషి పంజాబీ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

సైనికులకు, పోలీసులకు రూ. 20 లక్షలు విరాళం

1986 అక్టోబర్ 15న జన్మించిన సాయిధరమ్ తేజ్‌కి ఆదివారంతో 36 ఏళ్ళు నిండాయి. ఈ నేపథ్యంలో సమాజం, అలాగే మన భద్రత కోసం పోరాడే పౌరుల క్షేమం కోసం విరాళాలు ఇవ్వడం విశేషం. భారత సైన్యం కోసం 10 లక్షలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీలకు చెరొక 5 లక్షలు విరాళంగా ఇచ్చి తన పెద్ద మనసుని చాటుకున్నారు సాయితేజ్.

సరిహద్దులు దాటి అలరించే సినిమా



కియారా ఖన్నా, నాని

నాని తాజాగా నటిస్తున్న చిత్రం 'హాయ్ నాన్న'. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 7న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ పాన్ ఇండియా సినిమా టీజర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు హీరో నాని ఇచ్చిన సమాధానాల సమాహారం..

తండ్రీకూతుళ్ళ నేపథ్యంలో చాలా సినిమాలొచ్చాయి కదా.. వాటితో పోలిస్తే ఇదెలా ఉంటుంది?

- అవును. అయితే ఇది చాలా యూనిక్ సబ్జెక్ట్. ఒకొక్క ప్రమోషన్ కంటెంట్ వచ్చే కొద్ది కథ, కాన్సెప్ట్ ప్రత్యేకత గురించి తెలుస్తూనే ఉంటుంది. ఒక మంచి సినిమా తీయాలి. ప్రేక్షకులకు ఎఫెక్టివ్ ప్రోడక్ట్ ఇవ్వాలనే ఉద్దేశంతో తీసిన అచ్చమైన తెలుగు సినిమా ఇది. మన సరిహద్దులు దాటి అలరించే సినిమా ఇది.

మీ అబ్బాయి 'హాయ్ నాన్న' అని పిలిచినప్పుడు మీ ఫీలింగ్?

- చాలా గ్రేట్ ఫీలింగ్ అండీ. 'ఈ పేరు నేనే పెట్టాను కదా' అని అంటుంటాడు. నువ్వే పెట్టావ్ నీ సినిమానే అని చెబుతుంటాను. జెర్సీ, హాయ్ నాన్న లాంటి సినిమాలు అర్థం చేసుకునే వయసు వాడికి ఉందో లేదో తెలీదు. కానీ ఏదో ఒక రోజు ఈ సినిమాలు చూసి గర్వపడతాడని నా నమ్మకం.

సలార్ సినిమాకి ముందుగానే మీ సినిమా రిలీజ్ కావడం ఎలా అనిపిస్తోంది?

- ఒక ఇంట్లో పెద్ద అబ్బాయి కి సంబధించిన ఏదైనా వేడుక వుంటే.. చిన్నోడి వేడుకని ముందుకు వెనక్కి జరపడం సహజం. దీని వలన ఎలాంటి సమస్య లేదు. డిసెంబర్ అంతా ఒక లవ్ స్టొరీ, యాక్షన్ సినిమాలతో కళకళలాడిపోతుంది. ఇంతకంటే మనకేం కావాలి. (నవ్వుతూ)

కియారా, మృణాల్ పాత్రల గురించి ఏం చెబుతారు?

- నా కూతురిగా కియారా ఖన్నా అద్భుతంగా చేసింది. టీజర్‌లో చూసింది నథింగ్. సినిమాలో తన పాత్ర మీ అందరి మనసులకు హత్తుకుంటుంది. ఇక మృణాల్ పాత్ర ఎలా ఉంటుందో మీరే సినిమా చూసి తెలుసుకోవాలి.

శక్తివంతమైన నాయకురాలు..



మాళవికా నాయర్

కళ్యాణ్ రామ్ కథానాయకుడిగా నటిస్తున్న నూతన చిత్రం 'డెవిల్'. 'బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' అనేది ట్యాగ్ లైన్. అభిషేక్ నామా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆదివారం ఈ మూవీలో పవర్‌ఫుల్ పొలిటీషియన్ పాత్రలో నటిస్తున్న హీరోయిన్ మాళవికా నాయర్ పాత్రకు సంబంధించిన లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. మణిమేకల పాత్రలో మాళవికా నాయర్ కనిపించనున్నారు. ఆమె లుక్ పోస్టర్‌ను గమనిస్తే.. డిఫరెంట్ హెయిర్ స్టైల్లో కనిపిస్తున్నారు. మైకు ముందు నిలబడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్నట్లు ఉంది. అయితే ఆమె పాత్రకు ఈ సినిమాకు కథకు ఉన్న లింకేంటనేది తెలుసుకోవాలంటే మాత్రం నవంబర్ 24న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానున్న సినిమాను చూడాల్సిందే నంటున్నారు నిర్మాతలు. పాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను నవంబర్ 24న రిలీజ్ చేస్తున్నారు. 'డెవిల్' చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా కళ్యాణ్ రామ్ ఆకట్టుకోబోతున్నారు. గత ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచిన 'బింబిసార'తో మెప్పించిన కళ్యాణ్ రామ్ ఈ ఏడాది 'డెవిల్'తో అలరించడానికి రెడీ అవుతున్నారు. దేవాన్ష్ నామా సమర్పకుడిగా అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈ చిత్రానికి మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'న్యాయానికి సంకెళ్లు'

- చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి నేతల నిరసనలు



అమరావతి : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వినూత్న రీతిలో నిరసనలు చేపట్టారు. 'న్యాయానికి సంకెళ్లు' పేరుతో చేతులకు రిబ్బన్లు, తాళ్లు, గొలుసులతో సంకెళ్లు వేసుకుని నిరసనలు తెలిపారు. ఆదివారం సాయంత్రం 7 నుంచి 7.05 గంటల వరకు ఈ కార్యక్రమం చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని క్యాంప్ సైట్ వద్ద నారా భువనేశ్వరి, మాజీ మంత్రులు చినరాజప్ప, బుచ్చయ్య చౌదరి చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసనలో పాల్గొన్నారు. 'అధర్మం నశించాలి', 'అన్యాయం నశించాలి' అని నినదించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హైదరాబాద్‌లోని తన నివాసంలో చేతులకు తాళ్లు కట్టుకుని తన భార్య బ్రాహ్మణితో కలిసి నిరసన తెలిపారు. ఏ ఆధారాలు లేకపోయినా రాజకీయ కక్షతో ప్రజల నుంచి చంద్రబాబును దూరం చేసేందుకు అక్రమంగా అరెస్టు చేశారని లోకేష్ ఈ సందర్భంగా మండిపడ్డారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో జరిగిన నిరసనలో ఆ పార్టీ నేతలు కళ్లం రాజశేఖర్ రెడ్డి, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. విశాఖలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నిరసనలో పాల్గొని మాట్లాడారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. నెల్లూరులో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన నియోజకవర్గ ప్రజలతో కలిసి చేతులకు ఇనుప గొలుసులు కట్టుకొని నిరసన తెలిపారు. శ్రీకాకుళంలోని ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిరసన తెలిపారు. ఆమదాలవలసలో కూన రవికుమార్ ర్యాలీ నిర్వహించారు. కవిటి మండలం రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, టిడిపి నాయకులు చేతులకు సంకెళ్లతో ఆందోళన చేశారు. గుంటూరు, కృష్ణా, ఒంగోలు, విజయనగరం, కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతి, చిత్తూరు జిల్లాలతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ టిడిపి నాయకులు నిరసనలో పాల్గొన్నారు.

నాలుగు రోజుల పర్యటన కోసం వియత్నాంకు జైశంకర్

హనోయి : వియత్నాంలో నాలుగు రోజుల పర్యటన కోసం భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆదివారం హనోయికి చేరుకున్నారు. జైశంకర్‌కు వియత్నాం విదేశాంగ మంత్రి బుయిథన్సాన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ విషయాన్ని జైశంకర్ ట్వీట్ చేశారు. సోమవారం జరిగే 18వ జాయింట్ కమీషన్ సమావేశానికి సహ-అధ్యక్షునిగా ఉండేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

హనోయికి జైశంకర్ చేరుకున్న వెంటనే అక్కడి చారిత్రక ట్రాన్ క్వోక్ పగోడాను సందర్శించారు. 'ట్రాన్ క్వోక్ పగోడాను సందర్శించాం. ఇక్కడ ఉన్న ఒక బోధి వృక్షం భారత్-వియత్నాం మధ్య ఏళ్ల తరబడి కొనసాగుతున్న సంబంధాలకు నిదర్శనంగా ఉంది. ఈ బోధి వృక్షాన్ని 1959లో అప్పటి భారత రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ అప్పటి వియత్నాం అధ్యక్షులు హోచిమిన్‌కు బహుకరించారు' అని జైశంకర్ ట్వీట్ చేశారు. మరోవైపు విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా జైశంకర్ వియత్నాం పర్యటన గురించి ఒక ప్రకటనలో తెలిపింది.

బాలాత్రిపుర సుందరిదేవిగా 'దుర్గమ్మ'

- అమ్మవారిని దర్శించుకున్న ఏపీ గవర్నర్ నజీర్, మంత్రి రోజా



విజయవాడ : విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి దసరా మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్నపనాభిషేకం అనంతరం ఉదయం తొమ్మిది గంటల నుండి దర్శనం కల్పించారు. శ్రీ బాలాత్రిపుర సుందరీదేవిగా శ్రీ దుర్గమ్మ సందర్శకులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు దర్శించుకున్నారు. వారికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కెఎస్.రామరావు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు తదితరులు గవర్నర్‌ను అంతరాలయంలోకి తోడ్కొని వెళ్లారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రం, చిత్రపటాన్ని గవర్నర్ దంపతులకు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా ఉన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో యాత్రికులు పోటెత్తారు. మొదటి రోజు సుమారు 80 వేల మంది వరకూ దుర్గమ్మను దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు.

పెద్దశేష వాహనంపై పరమపద వైకుంఠనాథుడు

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు పరమపద వైకుంఠనాథుని అలంకారంలో ఏడు తలల పెద్ద శేషవాహనం తిరుమాడ వీధులలో విహరించారు.

శ్రీశైలంలోనూ ప్రారంభమైన దసరా మహోత్సవాలు

శ్రీశైల క్షేత్రంలో దసరా మహోత్సవాలు సంప్రదాయ పద్ధతిలో ప్రారంభమయ్యాయి. నవదుర్గ అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు.

ఓటర్లు తక్కువ...అభ్యర్థులు ఎక్కువ

- రాజస్థాన్‌లోని కిషన్‌పోల్ ముఖచిత్రం

జైపూర్ : రాజస్థాన్ రాజధానిలోని జైపూర్‌లో ఉన్న కిషన్‌పోల్ శాసనసభ స్థానంలోని ఓటర్ల సంఖ్య చాలా తక్కువ. ఈ స్థానంలో ఓటర్ల సంఖ్య కేవలం 1,91,564 మాత్రమే. అక్కడ గత ఎన్నికల్లో 30 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే రాష్ట్రంలోని ఇతర నియోజవర్గాల్లో ప్రతిసారీ ఓటర్ల సంఖ్య పెరుగుతుండగా కిషన్‌పోల్‌లో ఈసారి తగ్గింది. గత శాసనసభ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు ఓటర్ల సంఖ్య ఆరువేలు తగ్గింది. జైపూర్ నడిబొడ్డున ఉన్న కిషన్‌పోల్ నుండి మాజీ రాష్ట్రపతి భైరాన్‌సింగ్ షెకావత్ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మొదటిసారి 1962లో, రెండోసారి 1967లో ఆయన శాసనసభ్యుడిగా గెలుపొందారు. 1985 తర్వాత కిషన్‌పోల్‌లో ఎనిమిది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా బీజేపీ ఆరుసార్లు, కాంగ్రెస్ రెండుసార్లు విజయం సాధించాయి.

హిందువుల వలసలతో కిషన్‌పోల్ నియోజకవర్గం గత కొన్ని సంవత్సరాలుగా వార్తల్లోకి ఎక్కుతోంది. అనేక హిందూ కుటుంబాలు తమ ఆస్తులను తెగనమ్ముకొని శివారు ప్రాంతాలకు తరలిపోయాయని కొన్ని నెలల క్రితం మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పేరుకు కిషన్‌పోల్ నియోజకవర్గం చిన్నదే అయినప్పటికీ అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడం విశేషం.

రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాపాడుకోవాలి

మహిళలకు ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె పిలుపు



తిరుపతి : రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఈ దేశానికి రక్షణ అని ప్రత్యేకించి మహిళా రక్షణ కోసం రాజ్యాంగం రూపొందించిన హక్కుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ మహిళ మీద ఉందని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలె పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా అశోక్ కన్వెన్షన్ హాల్‌లో యుటిఎఫ్ ఏపీ రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్ కుసుమ కుమారి అధ్యక్షతన యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా కన్వెన్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మరియం దావలె హాజరై మాట్లాడారు. మనుస్మృతి పేరుతో మహిళలను కించపరుస్తూ పాలకులు మాట్లాడుతున్నారని, కులం, మతం, ప్రాంతం, ధనిక, పేద సంబంధం లేకుండా వారిని వివక్షకు గురిచేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 12 నుంచి 35 వరకు ప్రాథమిక హక్కులు ఉన్నాయని, దీనిలో ప్రధానంగా చట్టం ముందు అందరూ సమానమని తెలిపారు. కానీ నేడు చట్టం ముందు కాదు కదా సమాజంలో మహిళలు సమానంగా చూడడానికి కూడా పాలకులు అంగీకరించడంలేదని అన్నారు. మహిళలను రెండవ తరగతి పౌరులుగా చూసేటువంటి మనుస్మృతిని తిరస్కరించాలని కోరారు. ప్రతి వెయ్యి మంది పురుషులకు 906 మంది మహిళలు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఇవాళ గర్భంలోనే బాలికలను చంపేసే భ్రూణహత్యలు జరగడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ మహిళా గర్భస్రావం చేయించుకోవడానికి ఇష్టపడదని, మగపిల్లలు కావాలని కుటుంబం ప్రత్యేకించి పురుషాధిక్యత సమాజం ఆ స్థితికి దిగజారుస్తుందని తెలిపారు. మహిళలకు ఆస్తి హక్కు ఉండడం ద్వారా మనోధైర్యాన్ని, ఆర్థిక స్వతంత్రాన్ని కలిగి ఉంటుందని, అలాంటి ఆస్తి హక్కు మహిళలకు లేకుండా చేస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని, మహిళ ఆస్తిహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. నేటి పాలకులు హిందుత్వాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, ఆ పేరుతో విభజన చేస్తున్నారని, తాము మతాలకు వ్యతిరేకం కాదని, కానీ ఉన్మాదతత్వాలకు కచ్చితంగా వ్యతిరేకమని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అరాచకాలు జరిగినా అక్కడ మహిళలపై దారుణాలు జరగడం నిత్యకృతమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలందరూ సమానం అనే భావన పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన లౌకిక విధానం, సమానత్వం, స్వేచ్ఛ భావనని విద్యార్థి దశలోనే విద్యార్థులకు చెప్పాలన్నారు. మనుస్మృతి హటావో మహిళలు, రాజ్యాంగం బచావో నినాదాన్ని అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, శ్రీపద్మావతి మహిళా యూనివర్శిటీ ప్రొఫెసర్ మధుజ్యోతి ప్రసంగించారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ నిర్మాణ కర్తవ్యాలను, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్ అరుణ కుమారి నివేదికను ప్రవేశపెట్టారు. అంతకు ముందు జాతీయ జెండాను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, ఎస్‌టిఎఫ్ఐ జెండాను సంయుక్త, యుటిఎఫ్ జెండాను రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఎగురవేశారు.

ఎర్రజెండాతోనే ఏజెన్సీ అభివృద్ధి

- ఆదివాసీ అరణ్య ఘోష బహిరంగ సభలో బివి రాఘవులు



రంపచోడవరం : ఎర్రజెండాతోనే ఏజెన్సీ అభివృద్ధి సాధ్యమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు ఉద్ఘాటించారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తోన్న ప్రజా, కార్మిక, గిరిజన వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతో తిప్పికొడతామని పిలుపునిచ్చారు. అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో సిపిఎం ఆధ్వర్యాన ఆదివాసీ అరణ్యఘోష బహిరంగ సభ ఆదివారం జరిగింది. రంపచోడవరం కేంద్రంగా మరో ఏజెన్సీ జిల్లా ఏర్పాటు చేయాలని, ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ సభకు వేలాది మంది గిరిజనులు ఎర్రజెండాలు చేబూని తరలివచ్చారు. దీంతో, రంపచోడవరం ఎరుపెక్కింది. సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బివి.రాఘవులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కారు గిరిజనులను తీవ్రంగా నష్టపర్చే విధానాలను అవలంబిస్తోందన్నారు. అటవీ హక్కుల చట్టానికి సవరణ చేసి ఆదివాసీలకు తీరని ద్రోహం చేసిందని తెలిపారు. మైనింగ్ చట్టానికీ సవరణలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో వామపక్షాలు అనేక పోరాటాలు చేసి యుపిఎ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి చేసిన చట్టాలను నేడు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ గిరిజన హక్కులను కాలరాస్తోందన్నారు.

శాంతి స్థాపనకు సహకరించండి

ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించండి : గవర్నర్‌ను కోరిన మణిపూర్ పార్టీలు



ఇంఫాల్ : మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండను నివారించేందుకు అర్థవంతమైన శాంతి చర్చలు జరగడం లేదని ఆ రాష్ట్రానికి చెందిన పది ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో శాంతి స్థాపనలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో, బాధితులకు అవసరమైన సహాయ పునరావాస చర్యలు చేపట్టడంలో సాయపడాలని గవర్నర్ అనుసూయా ఊకేకు విజ్ఞప్తి చేశాయి. ప్రతిపక్ష పార్టీలు గవర్నర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందించాయి. రాష్ట్రంలో ఐదు నెలలకు పైగా సంక్షోభం కొనసాగుతోందని, అయినప్పటికీ నేటి వరకూ కుకీలు, మైతీలతో అర్థవంతమైన శాంతి చర్చలు ప్రారంభం కాలేదని ఆ వినతిపత్రంలో తెలియజేశాయి. జాతుల మధ్య తలెత్తిన ఘర్షణల్లో జోక్యం చేసుకోరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయని, పైగా సంక్షోభానికి దారితీసిన ప్రధాన కారణాలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. వినతిపత్రాన్ని అందజేసిన పార్టీల్లో కాంగ్రెస్, ఐక్య జనతాదళ్, సీపీఐ, సీపీఐ (ఎం), తృణమూల్ కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్, ఎన్సీపీ, శివసేన (ఠాక్రే), ఆర్ఎస్‌పీ ఉన్నాయి.

మణిపూర్‌లో శాంతి భద్రతల పరిరక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలు విఫలమయ్యాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. రాష్ట్రంలో పరిపాలన లేకపోవడంతో స్థానిక పౌర సమాజాలు వివిధ రకాల ఆందోళనలు సాగిస్తూ ప్రకటనలు చేస్తున్నాయని అభిప్రాయపడ్డాయి. ప్రాథమిక హక్కులను వినియోగించుకోకుండా ప్రజలను అడ్డుకునేందుకు ప్రభుత్వం నిషేధ చర్యలకు పూనుకుంటోందని మండిపడ్డాయి. ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి లాంటిదంటూ ప్రధాని మోడీ గొప్పగా చెబుతున్నప్పటికీ ఇలా జరుగుతోందని విమర్శించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన ఆంక్షలను వెంటనే తొలగించి పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని గవర్నర్‌కు సమర్పించిన వినతిపత్రంలో ప్రతిపక్షాలు కోరాయి. బాధితులకు అందజేస్తున్న సహాయ ప్యాకేజీ ఏ మాత్రం సరిపోదని తెలిపాయి. హింసాకాండలో చనిపోయిన వారి మృతదేహాలను ఆయా కుటుంబాలకు అందజేయాలని కోరాయి.



హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగిన క్యాట్ ఫెస్టివల్‌లో తమ పిల్లులను ప్రదర్శిస్తూ....



క్రైస్తవ ఎన్‌జీఓలవే అధికం

- ఎఫ్‌సిఆర్ఎ మత కేటగిరీ రిజిస్ట్రేషన్లపై హోం శాఖ
- తిరస్కరణలూ ఎక్కువేనని నివేదన

న్యూఢిల్లీ : గత తొమ్మిదేళ్లలో 407 ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జీఓలు) మత ప్రయోజనాల కోసం విదేశీ నిధులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందాయి. వీటిలో 194 సంస్థలు తాము క్రైస్తవ కార్యక్రమాలు నడుపుతున్నామని తెలిపాయి. హోం మంత్రిత్వ శాఖ వద్ద అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం కొన్ని సంస్థలు మత ప్రయోజనాల కోసమని ప్రత్యేకించి చెప్పనప్పటికీ వాటి కోసం పనిచేస్తున్నాయి. ఉదాహరణకు ఇస్కాన్ సంస్థ మహారాష్ట్రలో సామాజిక సంస్థగా, రాజధాని ఢిల్లీలో మత సంస్థగా నమోదైంది. దాని అనుబంధ సంస్థ అక్షయపాత్ర ఫౌండేషన్ విద్య, సామాజిక సంస్థ. ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా ఉన్న సేవాభారతి వివిధ రాష్ట్రాల్లో సామాజిక, సాంస్కృతిక, విద్యా సంస్థగా కొనసాగుతోంది. బీహార్‌లో మదర్సా ఇజాజుల్ ఒలుం దుహో, సుహో విద్యా ధార్మిక ట్రస్ట్ విద్య, సామాజిక సంస్థగా నడుస్తోంది. విదేశాల నుండి విరాళాలు పొందాలంటే విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) కింద విధిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఎన్‌జీఓకు కానీ, ఆ సంస్థకు కానీ విధిగా సామాజిక, ఆర్థిక, విద్య, మత లేదా సామాజిక కార్యక్రమం ఉండాలి. వివిధ కేటగిరీల కింద నమోదు కావాలి. ఈ సంవత్సరంలో నిబంధనల ఉల్లంఘనల పేరుతో రిజిస్ట్రేషన్లు రద్దయిన నాలుగూ క్రైస్తవ సంఘాలే. రెండు సంస్థలపై మత మార్పిడులు, విదేశీ నిధులతో జమ్మూకాశ్మీర్‌లో చర్చిల నిర్మాణం ఆరోపణలు మోపారు. హోం శాఖ వివరాల ప్రకారం 2014 నుండి ఈ సంవత్సరం అక్టోబర్ వరకూ ఎఫ్‌సీఆర్ఏ కింద 3,217 సంఘాలకు కొత్తగా రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ ఏడాది మత కేటగిరీ కింద 69 రిజిస్ట్రేషన్లు జరగగా వాటిలో 26 క్రైస్తవ కార్యక్రమాలకు, 27 హిందూ అజెండాకు చెందినవి. 2020-21లో వచ్చిన దరఖాస్తుల్లో యాభై శాతం వరకూ తిరస్కరణకు గురయ్యాయి. 2020 ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో 127 సంస్థలు రిజిస్టర్ కాగా 607 ఎన్జీఓల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. అదే విధంగా గత సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో 51 ఎన్జీఓలకు రిజిస్ట్రేషన్ మంజూరు చేయగా 153 సంస్థలవి తిరస్కరించారు. గత ఐదు సంవత్సరాలలో 1,827 ఎన్జీఓల రిజిస్ట్రేషన్లను రద్దు చేశామని హోం శాఖ మార్చిలో లోక్‌సభకు తెలియజేసింది. లాభాపేక్ష లేని ప్రభుత్వేతర సంస్థలను దెబ్బతీయడానికి ఎఫ్‌సీఆర్ఏ నిబంధనలను ప్రభుత్వం అడ్డుపెట్టుకుంటోందని పౌర సమాజ బృందాలు విమర్శించాయి. ప్రైవేటు రంగానికి, డిజిటల్-ప్రింట్ మీడియాకు, రాజకీయ పార్టీలకు చట్టబద్ధమైన మార్గాల ద్వారా విదేశీ నిధులు వస్తున్నాయని వాపోయాయి. ప్రభుత్వ మద్దతు లేనిదే దాతల నుండి విరాళాలు సేకరించడం కష్టమవుతోందని, ఎన్‌జీఓల మనుగడే ప్రమాదంలో పడిందని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సంస్థ ప్రతినిధి తెలిపారు. కాగా విదేశీ విరాళాలతో కొనుగోలు చేసిన స్థిరచరాస్తుల వివరాలను ఎన్‌జీఓలు విధిగా ప్రకటించాలంటూ ఈ నెల ప్రారంభంలో హోం శాఖ కొత్తగా నిబంధన జారీ చేసింది.

మాజీ ఎన్నికల కమిషనర్ ఎంఎస్ గిల్ కన్నుమూత



న్యూఢిల్లీ : మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) మనోహర్ సింగ్ (ఎంఎస్) గిల్ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 86 ఏళ్లు. వయస్సు సంబంధిత అనారోగ్యంతో దక్షిణ ఢిల్లీలోని ఒక ఆసుపత్రిలో గిల్ కన్నుమూశారు. సోమవారం గిల్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో గిల్ క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిగానూ, అలాగే స్టాటిస్టిక్స్- ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిగానూ పనిచేశారు. గిల్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పంజాబ్ కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి గిల్ 1996 నుంచి 2001 వరకూ సిఇసిగా పని చేశారు. పద్మవిభూషణ్ అవార్డు కూడా గిల్ అందుకున్నారు.

సరిహద్దు చెక్‌పోస్ట్‌ల్లో రేడియేషన్ డిటెక్షన్ పరికరాలు

న్యూఢిల్లీ : విదేశాల నుంచి రేడియోధార్మిక పదార్థాల అక్రమరవాణా అడ్డుకట్టకు చర్యలు తీసుకోవాలని కేంద్రం భావిస్తుంది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌తో సహా బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్‌లతో ఉన్న ఎనిమిది సరిహద్దు చెక్‌పోస్టుల్లో రేడియేషన్ డిటెక్షన్ పరికరాలను (ఆర్‌డిఇ) ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. పాకిస్థాన్ సరిహద్దులోని సమీకృత చెక్‌పోస్టు (ఐసిపి)లు, ల్యాండ్ పోర్టులు, బంగ్లాదేశ్ సరిహద్దులోని పెట్రాపోల్, అగర్తలా, డాకీ, సుతార్‌కండీ, నేపాల్ సరిహద్దులోని రాక్సువల్ జోగ్‌బానీ, మయన్మార్‌లోని మోరే పోర్టుల్లో ఈ ఆర్‌డిఇలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పరికరాల సరఫరా, ఏర్పాటు, నిర్వహణ కోసం ప్రభుత్వ ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ ఆర్‌డిఇలకు ప్రత్యేక అలారం వ్యవస్థతోపాటు అనుమానిత వస్తువుల వీడియో ఫ్రేములను రూపొందించే సామర్థ్యం కూడా ఉంటుందని అధికారులు తెలిపారు.

27 మంది భారత జాలర్ల అరెస్టు

చెన్నై : తమిళనాడుకు చెందిన 27 మంది భారత జాలర్లను శ్రీలంక నేవీ సిబ్బంది అరెస్టు చేశారు. అరెస్టయిన వారంతా రామేశ్వరం, తంగచ్చిమడం ప్రాంతాలకు చెందినవారు. వీరికి చెందిన ఐదు మెకనైజ్డ్ బోట్లను కూడా శ్రీలంక నేవీ స్వాధీనం చేసుకుంది. ఈ నెల 14న పాల్క్ బే వెంబడి చేపల వేటలో నిమగ్నమై ఉండగా వీరిని శ్రీలంక అరెస్టు చేసింది. అరెస్టు చేసిన వారిని శ్రీలంకలోని మన్నార్, కంకేసంతురై ఓడరేవులకు తరలించారు. ఈ అరెస్టు వార్త తెలిసిన తమిళనాడులోని తీర ప్రాంత జాలర్లు, ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు.

వసుంధర శిబిరంలో గుస్సా

రాజస్థాన్ బీజేపీ తొలి జాబితాపై భగ్గుమంటున్న నిరసనలు



- స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి...
- కమలం పార్టీకి రెబల్ భయం...

జైపూర్: రాజస్థాన్‌లో మాజీ సీఎం వసుంధరా రాజే శిబిరం రగిలిపోతోంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ తొలి జాబితా వెలువడిన తర్వాత, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజేకు సన్నిహితులుగా భావిస్తున్న పలువురు బీజేపీ నేతల స్వరం మారిపోయింది. భరత్‌పూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఇవ్వకపోవడంతో కలత చెందిన బీజేపీ నాయకురాలు అనితా సింగ్ గుర్జార్ వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. రాజెకు సన్నిహితుడిగా భావిస్తున్న భవానీ సింగ్ రజావత్ కూడా వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. అయితే తనకు సీటు ఇచ్చే ఏ పార్టీలోనైనా చేరటానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ప్రకటించారు.

బీజేపీ మోసం చేసింది...రెబల్ అభ్యర్థి అనితా

తిరుగుబాటు నాయకురాలు అనితా సింగ్ గుర్జార్ మాట్లాడుతూ, నా జీవితమంతా ఈ పార్టీకి ఇచ్చాను. నేను మోసపోయాను. నేను ఎన్నికల్లో పోటీ చేయాలని నా ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తాను.అని స్పష్టం చేశారు.

సీట్లు దక్కని నేతల అసంతృప్తి

బీజేపీ ఎమ్మెల్యే నర్పత్ సింగ్ రాజ్వీ, రాజ్‌పాల్ సింగ్ షెకావత్‌తో పాటు పలువురు పార్టీ నేతలు వరుసగా విద్యాధర్ నగర్, ఝోత్వారా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పార్టీ టిక్కెట్లు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి స్థానంలో ఈ ప్రాంతాల నుంచి దియా కుమారి, రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్‌లకు పార్టీ టిక్కెట్లు ఇచ్చింది.

బీజేపీ ఎంపీ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోడీ నుంచి చాలా నేర్చుకున్నాను. నేను నా పార్టీని నా తల్లిగా భావిస్తాను. నా రెండవ తల్లి. మహాదేవుని ఆశీస్సులు తీసుకున్నాను. అంతా బాగానే ఉంటుంది అంతా మంచి జరుగుతుంది. అని చెప్పారు.

తాడో పేడో తేల్చుకుందాం

బీజేపీ తొలి జాబితా విడుదల తర్వాత రాజే శిబిరం రాజకీయంగా తన సత్తా చాటాలనుకుంటున్నట్లు కనిపిస్తోంది. వందలాది మంది రాజే మద్దతుదారులు వసుంధరా అధికారిక నివాసం 13, సివిల్ లైన్స్ వద్ద గుమిగూడారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ రెండో జాబితా వెలువడకముందే పార్టీ హైకమాండ్‌కు సందేశం పంపే ప్రయత్నంగా ఈ చర్యను భావిస్తున్నారు.

బీజేపీ ప్రకటించిన 41 మంది అభ్యర్థుల జాబితాలో 7 మంది ఎంపీలు ఉన్నారు. పార్టీలోని పలు వర్గాల నుంచి నిరసనలు మొదలవడంతో వీరిలో కనీసం ఆరుగురి అభ్యర్థులు ఇబ్బంది పడే పరిస్థితి కనిపిస్తోంది. తొలి జాబితా ప్రకటన తర్వాత బీజేపీలో నెలకొన్న అంతర్గత అసంతృప్తికి అనేక అంశాలు కారణం కావచ్చు. అయితే, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే విధేయులను పక్కన పెట్టడంతోఆమె వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు.మోడీ,అమిత్ షా,నడ్డాకు తెలిసొచ్చేలా..రెబల్‌గా దిగుదామన్న చర్చ కమలం పార్టీని కలవరపెడుతోంది. ఎక్కడ కొంపముంచుతుందోనన్న భయం పార్టీ హైకమాండ్‌లో వ్యక్తమవుతోంది.